'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376

● ● ● Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 158] విజయవాడ • 19-8-1964 బుధవారం [6 పేజీలు 7 పై

7-1767

File Co
Dept of Info



మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా?

అధిక ధరలకు నిరసనగా ఉత్తర ప్రదేశ్ బంద్

అలహాబాద్‌లో సార్వత్రికసమ్మె; హర్తాళ్: వ్యాపారకార్యకలాపాలస్తంభన

సంయుక్తసోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన

అలహాబాద్ ఆగస్టు 18

అధిక ధరలకు, ఆహార కొరతకు నిరసనగా నేడు "ఉత్తర ప్రదేశ్ బంద్" అయింది ఇంత వరకు అందిన వార్తలను బట్టి అలహాబాద్, తదితర నగరాలలో పూర్తిహర్తాళ్ జరిగింది దుకాణాలు, హోటళ్లు, అన్నీ మూసివేశారు విద్యాలయాలకు విద్యార్థులు వెళ్ళలేదు రిక్షాలు, టాంగాలు అన్నీ నిలిచి పోయాయి

సార్వత్రిక సమ్మెతో అలహాబాద్ నగర జీవిత కార్యకలాపాలన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి నగరంలోను సివిల్ లైన్స్‌లోను షాపులన్నీ మూసివేయబడినాయి ముఠిగంజ్ ఖాలిఫా కుండిఖాత్రా మొదలైన ధాన్యం మార్కెట్లు పూర్తిగా బంద్ అయిపోయాయి కూరగాయల దుకాణాలు మాంసం దుకాణాలు కూడా మూతపడ్డాయి

అలహాబాద్‌లో ప్రధాన రవాణా సాధనంఅయిన సైకిల్‌రిక్షాలు టాంగాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి ఇందువలన కార్యాలయాలకు వెళ్ళేవారు కాలినడకను ఎంతెంతో దూరాలు నడిచి వెళ్ళారు

అన్ని కాలేజీల స్కూళ్ల విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నందున విద్యాలయాలన్నీ నిశ్శబ్దంగా ఉన్నాయి

సంయుక్త సోషలిస్టుపార్టీ తలపెట్టిన ఈ "ఉత్తర ప్రదేశ్ బంద్ ను కమ్యూనిస్టుపార్టీ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ యు. పి. శాఖ తదితర ప్రజాసంస్థలన్నీ బలపరుస్తున్నాయి

సమ్మె ప్రశాంతంగా జరుగుతూంది ముందు జాగ్రత్త కోసం నగరంలోని అన్ని కూడలి ప్రాంతాలలోను ఉక్కు టోపీలను ధరించిన పోలీసులను అధికారులు కాపలా ఉంచారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తలు, కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజలను సార్వత్రిక సమ్మెలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ నగరంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించారు

అరెస్టులు

ఒక సినిమా హాలువద్ద గుమిగూడిన ప్రజానీకంపై పోలీసులు లాఠీచార్జి చేసారు.

అలహాబాద్ బంద్ సందర్భంలో 12 మందిని పోలీసులు అరెస్టు చేసారు

కృశ్చేవ్ ప్రకటనపై అమెరికా వ్యాఖ్యానం

వాషింగ్టన్ ఆగస్టు 17

సైప్రస్ పరిస్థితి విషమింపచేసే ప్రకటనలు ఎవరూ చేయరాదని, భద్రతా సంఘం చేసిన విజ్ఞప్తిని అన్ని దేశాలు గౌరవించాలని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు విజ్ఞప్తి చేశారు

బ్రిటన్, అమెరికాల ప్రేరేపణతో సైప్రస్‌పై టర్కీదాడిచేసిందని ఇదిసామ్రాజ్యవాద కుట్రలో భాగమని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న చేసిన ప్రకటనపై ఈ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు

సైప్రస్‌లో శాంతి పునరుద్ధరణకు తోడ్పడే న్యాయమైన పరిష్కారానికి ఐరాసచేసే ప్రయత్నాలను అమెరికా ఇక ముందుకూడ బలపరుస్తుందని ఆయన అన్నారు

సైప్రస్ లో ప్రశాంతత

నికోసియా ఆగస్టు 17

మొత్తంమీద సైప్రస్‌లో కాల్పుల విరమణను అన్ని పక్షాలు పాటించు తున్నాయని ఐరాస ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియ చేశారు

వివిధజిల్లాలలో 10 సార్లు కాల్పులు జరిగినట్టు మాత్రమే వార్తలు అందాయని ఆయన అన్నారు

ఐరాసకు టర్కీ అభ్యంతరం

అంకారా, ఆగస్టు 17

సైప్రస్‌లోని టర్కీ జాతీయులపై గ్రీకుజాతీయులు ఆర్థిక దిగ్బంధనాన్ని అమలు పరుస్తున్నారని అందుచేత దీనికి అసమ్మతిగా ఐరాసకు టర్కీ తీవ్ర అభ్యంతరం తెలిపిందని నేడిక్కడ విదేశాంగశాఖ ప్రకటించింది

ఆర్థిక దిగ్బంధనాన్ని తొలగించవలసిందిగా ఐరాసకు టర్కీ విజ్ఞప్తి చేసినట్టు టర్కీ విదేశాంగ ప్రతినిధి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

సిగరెట్లపై కూడ దిగ్బంధనం విధించారని నికోసియాలోని టర్కీ జాతీయులు నివసించే ప్రాంతంలో మంచినీటి బావులను విధువ యోగం చేశారని ఆయన ఆరోపించారు

టర్కీకి రష్యా హెచ్చరిక శాంతికి దోహదం

గ్రీసు విదేశాంగ ప్రతినిధి ప్రకటన; సోవియట్ అండ తమకు కలదని సైప్రస్ ప్రతినిధి స్పష్టీకరణ

ఏథెన్సు ఆగస్టు 17

సైప్రస్‌పై దాడికి పూనుకుంటే వాటి దుష్పరిణామాలను టర్కీ అనుభవించి తీరుతుందని హెచ్చరించటం ద్వారా ప్రపంచ శాంతికి సోవియట్ ప్రధాని కృశ్చేవ్ మహోన్నత సేవ చేశారని గ్రీకు ప్రభుత్వం భావిస్తున్నట్టు విదేశాంగ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియ చేశారు

గ్రీకు విదేశాంగమంత్రి కోస్టోపౌలస్‌తో సైప్రస్‌విదేశాంగమంత్రి కిప్రియానో నేడుకూడా సైప్రస్ సమస్యపై చర్చలు కొనసాగించారు

ఆ తరువాత గ్రీక్ ప్రధానమంత్రి పపండ్రియో తదితర సీనియర్ మంత్రులతో కూడ ఆయన సంభాషించారు.

సైప్రస్ ఆంతరంగిక వ్యవహారాలలో ఇక ముందు ఎవరు జోక్యం చేసుకున్నప్పటికి దానికి వ్యతిరేకంగా సైప్రస్‌కు సోవియట్‌చేసే సహాయం నిర్ణయాత్మకమైనది శక్తివంతమైనది అని అధ్యక్షుడు మకారియోస్ వైద్యుడు పార్లమెంటు సభ్యుడు అయిన డాక్టర్ విస్సారిడెస్ నిన్న పత్రికా గోష్ఠిలో స్పష్టీకరించారు

సైప్రస్‌పై ఎవరు దురాక్రమణ చేసినప్పటికి సోవియట్ ప్రభుత్వం సహించబోదని నిస్సందేహంగా నేనుచెప్పగలను అని ఆయన అన్నారు

సోవియట్ యూనియన్‌లో 10 రోజులు పర్యటించి విస్సారిడెస్ నిన్ననే నికోసియా వచ్చారు ఆసియా ఆఫ్రికా ప్రజల సంఘీభావ మహాసభసోవియట్‌కమిటీ ఆహ్వానంపై ఆయన సోవియట్ వెళ్లారు

సైప్రస్‌కు సోవియట్ సైనిక సహాయం చేసే విషయమై మాస్కోలో ఆయన ప్రాథమిక సంప్రదింపులు జరిపారు

సైప్రస్‌పై ఎవరు సాయుధదండయాత్రకు పూనుకున్నప్పటికి సైప్రస్‌కు అండగా శక్తివంతమైన సైనిక సహాయం చేయటానికి సోవియట్ వాగ్దానం చేసిందని ఆయన తెలియ చేశారు.

సోవియట్ సైనిక సహాయం విషయమై మాస్కోలో చర్చలు జరపవలసిందిగా మకారియోస్ తనకు ఆదేశమిచ్చారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు సైప్రస్‌పై టర్కీ విమానదాడి ప్రారంభమవటానికి ఒక రోజు ముందుగా ఆయన మాస్కో వెళ్ళారు

ఆ తరువాత సోవియట్‌తో సంప్రదింపులు జరిపేందుకు సైప్రస్ ప్రత్యేక రాయబారిగా ఆయనను నియమిస్తూ మకారియోస్ ఒక టెలిగ్రాం పంపారు

మాకు మిత్రదేశాల అండ పెరిగిన కొద్దీ మాపై దురాక్రమణ క్లిష్ట తరమవుతుంది తత్ఫలితంగా మధ్య ఆసియాలో శాంతికై సోవియట్‌చేసినప్రకటన ఎంతో దోహదంచేస్తుంది

సైప్రస్‌కు సోవియట్‌చేసే సైనికసహాయం విషయంలో ఎట్టి షరతులు లేవని ఆయన తెలిపారు

తాను మాస్కోలో జరిపిన ప్రాథమిక సంప్రదింపులపై వివరమైన నివేదికను సైప్రస్ ప్రభుత్వానికి సమర్పిస్తానని ఆయన అన్నారు

భారత నూనె పరిశ్రమలశాఖ మంత్రి హుమాయూన్ కబీర్ చెకొస్లోవేకియా నుండి పారిస్ వెళ్ళారు

* * *

గుజరాత్‌నుండి వేరుసెనగ నూనె ఎగుమతులను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు చెల్లనేరదన్న పిటిషన్‌ను హైకోర్టు దాఖలు చేసుకొంది.

గిద్దెడు బియ్యంకూడ దొరకక ప్రజల కటకట

మహబూబ్ నగర్ జిల్లా పంషాబాద్ కాంగ్రెసు నాయకుల ప్రకటన

మహబూబ్‌నగర్ ఆగస్టు 17

మహబూబ్‌నగర్ జిల్లా షంషాబాద్ గ్రామంలో ఒకరోజు గిద్దెడు బియ్యంకూడ దొరకక ప్రజలు ఎలా నానా ఇక్కట్లకు గురయ్యారో వివరిస్తూ ఆ గ్రామ కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యాదిరెడ్డి స్థానిక కాంగ్రెసునాయకుడు శ్రీ టి గంగయ్య నేడొక ప్రకటన చేశారు

6 వేల మంది జనాభాగల షంషాబాద్‌లో ఒకే ఒక్క చౌకడిపో ఉందనీ ఈ ఉన్న డిపోలోనైనా ఆ గ్రామ ప్రజలందరికి సప్లయి చేయదగ్గ బియ్యం ఉండటంలేదనీ వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు

ఈచౌకడిపో ఆదివారంనాడు మూసివేయటం జరుగుతూందని కనీసం మిగతా రోజులలో కూడ బియ్యం సప్లయి సరిగా లేనందున ప్రజలు అర్ధాకలితో జీవించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆ ప్రకటనలో ఉంది.

ఈనెల 16 వ తేదీన ఆ గ్రామంలో ఒక గిద్దెడు బియ్యం కూడా దొరకక ప్రజలు కటకటలాడిపోయారని పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం కూడ ఏర్పడిందని వీరు హెచ్చరించారు.

అదే విధంగా ఆ గ్రామానికి 6 ఫర్లాంగుల దూరంలో నున్న సిద్ధార్థి గ్రామంలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉందని వీరు తెలిపారు.

పాకిస్తాన్ పోలీసులచే భారతవిద్యార్థుల అరెస్టు

కలకత్తా ఆగస్టు 17

పశ్చిమ బెంగాల్‌లోని కుచ్‌బీహార్ జిల్లాలో భారత - పాకిస్తాన్ సరిహద్దు మీద గీతాల్దా రైల్వే స్టేషన్‌కు సమీపంలోగల రోడ్డుమీద ఆగస్టు 15 వ భారత విద్యార్థులు పోతూండగా హఠాత్తుగా పాకిస్తాన్ పోలీసులుమీదపడి 4 గురు విద్యార్థులను అరెస్టుచేసి తీసకొని పోయారు.

టోంకిన్ ఘటనలపై అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అభిప్రాయాలు

భారతప్రభుత్వానికిఅందజేత

న్యూఢిల్లీ ఆగస్టు 17

టోంకిన్ ఘటనలపై వియత్నాం సమస్యపై ఏర్పాటయిన అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అభిప్రాయాలను కంట్రోలు కమిషన్ చైర్మన్ భారత ప్రభుత్వానికి అందజేసినట్టు తెలుస్తున్నది

టోంకిన్ సింధుశాఖలో అమెరికన్ యుద్ధ నౌక మెడాక్స్ ఘటనలపైనా తదనంతరం అమెరికాచేసిన దురాక్రమణ దాడి గురించీ దర్యాప్తు చేయవలసినదిగా ఉత్తర వియత్నాం చేసిన విజ్ఞప్తులపై కమిషన్ ఏమినిర్ణయించిందీ తెలియడంలేదు

గుంటూరుజిల్లాలో 600 సత్యాగ్రహులు

ఆగస్టు 24 నుంచి 3 రోజులు సత్యాగ్రహం జరపడానికి సన్నాహాలు

గుంటూరు ఆగస్టు 17

అధిక ధరలకు ఆహార కొరతకు నిరసనగా గుంటూరు జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాలలో 600 మంది వాలంటీర్లు ఈ నెల 24 25 26 తేదీలలో సత్యాగ్రహం జరపాలని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నేడిక్కడ నిర్ణయించింది

ఆగస్టు 20 న 'గోవా బంద్'

గోవా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పిలుపు

వాస్కోడిగామా ఆగస్టు 16

మానవుడు సృష్టించిన నేటి ఆహార సంక్షోభం దృష్ట్యా ప్రజలు తమ తీవ్రనిరసనను తెలియజేయక తప్పని పరిస్థితికి నెట్టబడ్డారనీ అందుచే ఆగస్టు 20వ తేదీన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల దృష్ట్యా గోవాబంద్ జరుగుతుందనీ గోవా ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ జెరాల్డ్ పెరీరా నేడు ఒక ప్రకటన చేశారు

గోవా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యవర్గ సమావేశంఆగస్టు 12 13 తేదీలలో ఇక్కడజరిగింది, ఆగస్టు 20 వ తేదీన అధిక ధరలకు నిరసనగా 24 గంటల సార్వత్రిక సమ్మెచేయాలని నిర్ణయించారు.

గోవా గని కార్మిక సంక్షేమ సంఘ కార్యదర్శి శ్రీ జార్జివాజ్ సమావేశానికి అధ్యక్షత వహించారు గోవా ట్రేడ్‌యూనియన్ కౌన్సిలుకు అనుబంధించబడిన 8 కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు

ఆహారధాన్యాల అత్యవసర సరుకుల టోకు వర్తకాన్ని ప్రభుత్వంస్వాధీన పరచుకోవాలనీ సహకార వినిమయదార్ల సంఘాలకు తగినంత మేరకు సరకు సరఫరా చేయాలనీ అదనంగా చౌకడిపోలను తెరవాలనీ దొంగవర్తకులను బ్లాక్ వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలనీ, అధిక ధరల [illegible] కోరుతూ తీర్మానించారు.

మార్మగోవారేవు గనులు కేంద్ర ప్రభుత్వ అజమాయిషీక్రింద ఉన్నవని అందుచేత గోవా ప్రభుత్వం ఈవ్యవహారాలలో జోక్యం కల్గించుకోరాదనీమరో తీర్మానంలో కోరారు

వియత్నామ్‌పై అమెరికా దురాక్రమణను సైప్రస్‌పై టర్కీ బాంబు దాడిని ఖండించుతూ ఇంకో తీర్మానం చేశారు.

ఆయిల్‌వర్కర్సు యూనియన్ మర్మగోవా డాక్ వర్కర్సు యూనియన్ గోవా బంద్‌ను బలపరుస్తూ తీర్మానించింది

లండన్‌కు చాగ్లా ప్రయాణం

బొంబాయి ఆగస్టు 18

భారత విద్యాశాఖ మంత్రి శ్రీ చాగ్లా నేడు విమానంలో లండన్ బయలు దేరారు ఈ నెల 21 వ తేదీని కెనడా రాజధాని ఆటావాలో జరిగే కామన్వెల్తు విద్యామంత్రుల సమావేశంలో ఆయన పాల్గొంటారు

దేబర్ మాధవన్‌నాయర్‌లతో కామరాజ నాడార్ కేరళ రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారట

పాకిస్తాన్ అధ్యక్ష పదవి పోటీదార్లఖర్చులకు లక్షరూపాయలు

రావల్పిండి ఆగస్టు 18

పాకిస్తాన్ అధ్యక్ష పదవికి పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ సక్రమంగా ఉన్నదని ప్రకటించబడినవారు ఎన్నికల ఖర్చుల నిమిత్తం ఒక లక్షరూపాయలను ఎన్నికల కమిషనర్ వద్దనుండి పొందడానికి అర్హులవుతారు.

నేడు పాకిస్తాన్ జాతీయ శాసనసభలో అధ్యక్ష ఎన్నికలబిల్లు ద్వితీయ పఠనం ముగిసింది. ఈ బిల్లుకు పై విధంగా సవరణను చేర్చారు.

ఇతర ప్రతి పక్షాలతో చేతులు కలపటానికి ఎస్. ఎస్. పి. నిరాకరణ:

అధిక ధరల వ్యతిరేకాందోళన విషయమై

న్యూఢిల్లీ ఆగస్టు 18

అధిక ధరలకు వ్యతిరేకంగా ఇతర ప్రతిపక్షాలతో కలిసి ఆందోళన చేయటానికి సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ అడ్‌హాక్ కమిటీ నిరాకరించింది

సంయుక్త సంఘటన ప్రతిపాదనపై దాదాపు 19 గంటలసేపు తీవ్రంగా చర్చజరిపి సమావేశాన్ని మరో రెండు రోజులు పొడిగించినప్పటికి ప్రతిపాదనను ప్రస్తావిస్తూ నేటి ఉదయం ఎట్టి తీర్మానం చేయలేదు

అడహక్ కమిటీలో రెండు గ్రూపులు విరుద్ధ వైఖరి తీసుకున్నాయని సంయుక్త సంఘటన సమస్యకు సంబంధించిన ప్రస్తావనను తొలగించటానికి అంగీకరించారని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అధికధరల వ్యతిరేక ఆందోళనను సంయుక్త సోషలిస్టుపార్టీ ఒంటరిగానే నడపగలదనే భాగం తీర్మానంలో ఉండాలని అడ్‌హక్‌కమిటీ సభ్యులు చెప్పినట్టు ఈ ప్రతినిధి తెలియజేశారు

గతరాత్రి చర్చలు ప్రతిష్టంభనలో పడడం వల్ల సభ్యుల అభిప్రాయం తెలుసుకునే నిమిత్తం ముగ్గురితోకూడిన ఒక కమిటిని నియమించారు ఆ కమిటీ తయారుచేసిన ముసాయిదా తీర్మానాన్ని కొద్ది మార్పులతో నేడు జరిగిన సమావేశంలో అంగీకరించారు

శ్రీ లోహియా విజ్ఞప్తి

అలహాబాద్ ఆగస్టు 17

ఆహార ధరలను తగ్గించడానికి దేశ వ్యాపితంగా ప్రతిపక్షాలు ఆందోళనచేయాలని డాక్టర్ రామమనోహర్ లోహియా నేడు ఒక విజ్ఞప్తి చేశారు ప్రతిపక్షాలన్నీ ఈ సమస్యపై ఐక్యాందోళనను తాను అభిలషించుతున్నానని కనీసం స్థానిక స్థాయిలోనైనా ఆ విధంగా ఐక్యం కావాలని స్థానిక కమిటీలను ఏర్పరచాలనీ అన్నారు

గోధుమలు శేరు 8 అణాలకు అమ్మించే వరకు ఈ ఆందోళన మానకూడదని అన్నారు ఇంకా ముతకధాన్యాలు శేరు అరఅణాలకుఅమ్మేట్టు చేయాలన్నారు.

వచ్చే ఉపఎన్నికలలో కాంగ్రెస్ సభ్యులకు వ్యతిరేకంగా ప్రతి పక్షాలనుండి ఒకే ఒక సభ్యుడు పోటీ చేసేటట్లు చూడాలని అన్నారు. ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోతే వచ్చే జనరల్ ఎన్నికలలో కూడా ఓడిపోతుందని అన్నారు

దేశవ్యాప్త సత్యాగ్రహ సన్నాహాలు

రాజమండ్రిలో 300 మంది సత్యాగ్రహుల సమీకరణకు నిర్ణయం

రాజమండ్రి ఆగస్టు 16

ఆగస్టు 24 నుండి ప్రారంభమయ్యే సత్యాగ్రహోద్యమానికి రాజమండ్రిలో మూడు వందలమందికి తక్కువకాకుండా సత్యాగ్రహులను రంగంలోకి తీసుకురావాలనీ ఈ నెల 20 పట్టణ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీని సమావేశపరచాలనీ ఈ లోగానే సత్యాగ్రహులను సమీకరించడం పూర్తిచేసి ఇతర పార్టీ నాయకులతో సంప్రదించి విశాలప్రాతిపదికపై సత్యాగ్రహం నిర్వహించాలని రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టుపార్టీకమిటీ తీర్మానించిది

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం మొన్నరాత్రి శ్రీ లోలుగు లక్ష్మణరావు అధ్యక్షతను శ్రీ పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో జరిగింది

ఆగస్టు24వతేదీనుండి దేశ వ్యాపితంగాజరిగే సత్యాగ్రహ మహోద్యమంలో రాజమండ్రిలో జరుపవలసిన కార్యక్రమాన్ని గురించి సమావేశంలో విపులంగా చర్చించారు

చర్చకు ముందు కార్యదర్శి శ్రీ ఎ. వి రమణయ్యకార్యక్రమంగురించి నివేదించారు

బ్రిటిష్ గయానా ప్రతిపక్షనాయకుడు బర్నామ్ అరెస్టు

జార్జిటవున్ ఆగస్టు 18

బ్రిటిష్ గయానాలో ప్రధాన ప్రతి పక్షమయిన ఎపుల్సు నేషనల్ కాంగ్రెస్ నాయకుడు బర్నామ్‌ను నిన్న ఇక్కడ అరెస్టు చేసారు ఆతరువాత ఆయనను బెయిలుపై విడుదల చేసారు

మందుగుండు సామగ్రిని ప్రభుత్వానికి అప్పచెప్పనందున పార్టీ కార్యాలయంలో ఆయన ఉండగా పోలీసులు అరెస్టు చేసారు

బర్నామ్ గృహంపై పోలీసులునేటిఉదయం దాడిచేసి 7 మందుతూటాలను పట్టుకున్నారు చట్ట విరుద్ధంగా మందుగుండు సామగ్రిని తన స్వాధీనంలో ఉంచుకున్నందుకు బర్నామ్‌పై విచారణ జరుగుతుందని పోలీసులు తెలియ చేసారు

నెహ్రూ ట్రస్ట్ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ ఆగస్టు 17

జవహర్లాల్ నెహ్రూ స్మారకనిధి జాతీయ కమిటీ రాష్ట్రపతి రాధాకృష్ణ అధ్యక్షతన నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమై నెహ్రూ ట్రస్టును ఏర్పాటు చేసింది

ఈట్రస్టును ఏర్పాటుచేయాలన్నతీర్మానాన్ని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ప్రతిపాదించారు

ఈ ట్రస్టీ కమిటీలో ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హోం మంత్రి నందా శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీ కామరాజ్ నాడార్ శ్రీ హారేన్ ముఖర్జీ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో సహా భాబా బిర్లా మొదలైన 81 మంది సభ్యులుగా వున్నారు జవహర్లాల్ నెహ్రూ స్మారక నిధికి

కాంగోకు అదనంగా అమెరికా విమానాలు

జాతీయ విముక్తి దళాలపై దాడిలో షోంబే వర్గానికి మద్దతు

వాషింగ్టన్ ఆగస్టు 17

కాంగో ఆంతరంగిక భద్రత సాకుతో జాతీయవిముక్తి దళాలపై దెబ్బతీయడానికి మరికొన్ని సైనిక విమానాలను అమెరికా షోంబే ప్రభుత్వానికి అందజేస్తున్నది

బి 26 రకం అమెరికా విమానాలను స్వల్పసంఖ్యలో కాంగో ప్రభుత్వానికిఅమెరికా సప్లయి చేస్తున్నదని అమెరికా రక్షణశాఖ నేడు ప్రకటించింది

'కాంగో ఆంతరంగిక భద్రతను సంరక్షించేందుకు తోడ్పడడానికి ఈ విమానాలు ఉపయోగిస్తారనికూడ అమెరికా రక్షణశాఖ పేర్కొన్నది

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో వినియోగించిన బి 26 రకం విమానాలు - ఆధునికంగా అభివృద్ధిచేసి రూపొందించిన మూడు విమానాలను అమెరికా కాంగోకు పంపనున్నదని అమెరికా అధికార్లు చెప్పారు.

ప్రస్తుతం కాంగో ప్రభుత్వంతో అమెరికాకు ఉన్న ఒప్పందాలకు అనుగుణ్యంగాను కాంగో ప్రభుత్వ కోర్కెను పురస్కరించుకొని ఈ విమానాలను సప్లయిచేయడం జరుగుతూవున్నదని వారు అన్నారు

గస్తీ చర్యలకు ఉపయోగించే విమానాలను తమకు సప్లయి చేయవలసిందిగా షోంబే అమెరికాను కోరినట్లు ఒక ప్రతినిధి చెప్పారు.

ఈ విమానాలను నడపడానికి వీటినుండి గూఢచారి చర్యలు సైనిక కార్యకలాపాలు సాగించడానికి అమెరికా సైనికులనే కాంగో ప్రభుత్వం వినియోగించుకోనున్నట్లు అమెరికా రక్షణశాఖ చేసిన ప్రకటనవల్ల స్పష్టమైంది

సైనిక సహాయానికై ఆఫ్రికా దేశాలకు షోంబే విజ్ఞప్తి

లియోపాల్డ్‌విల్లీ ఆగస్టు 18

కాంగో జాతీయ విముక్తి దళాలను అణచడానికి తమకు సైనిక సహాయం అందజేయవలసినదిగా షోంబే ప్రభుత్వం నైగీరియా, ఇథియోపియా సెనిగాల్ లైబీరియా మడగాస్కర్ దేశాలను కోరింది.

ఈ అయిదూ ఆఫ్రికా రాజ్యాలు

అయితే ఏ దేశంనుండి ఎన్ని సైనిక పటాలాలను అడిగారో మాత్రం తెలియలేదు ఈ విధమైన సహాయం చేయడానికి ఎన్ని దేశాలు అంగీకరిస్తాయనే విషయంపై ఇది ఆధారపడి వుంటుందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

అమెరికా విమానాల సప్లయి గురించి, లియోపాల్డ్‌విల్లీలోనూ వాషింగ్ టన్ లోనూ సంయుక్త ప్రకటనలు వెలువడిన వెంటనే ఆఫ్రికాదేశాల సహాయానికై షోంబే చేసిన విజ్ఞప్తి వార్త తెలియ వచ్చింది.

జాతీయ విముక్తి సేనల ఆధీనంలో ఉన్న అమెరికా రాయబార కార్యాలయాధికారి మైఖేల్ హోయిట్ మరో అయిదుగురు తాము సురక్షితంగా ఉన్నామని నేడు లియోపాల్డ్‌విల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి వార్తను అందజేశారు

స్టాన్లీవిల్లీ జాతీయ విముక్తి సేనల వశం అయిన తరువాత అక్కడి అమెరికా దౌత్య కార్యాలయం పంపిన తొలివార్త ఇదే

సైప్రస్‌లో కాల్పుల విరమణపై యూథాంట్ ప్రకటన

సైప్రస్‌లో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ కాల్పుల విరమణ అమలు జరుపబడుతున్నదని భద్రతా సమితిలో యూథాంట్ ప్రకటన చేశారు

యుద్ధ విరమణకు వ్యతిరేకంగా కొన్ని సంఘటనలు జరిగాయని సైప్రస్‌లోని ఐరాస సర్వసేనాని జనరల్ తిమ్మయ్యనుండి వర్తమానం అందిందని ఆ సంఘటనలను గురించి అందుకు సంబంధించిన అధికారులకు తెలియచేయబడిందని యూథాంట్ అన్నారు

ఆగస్టు 12 13 తేదీలలో సైప్రస్‌కు వాయవ్య దిశగానున్న 'కొక్కినాకు' టర్కీ గస్తీ నౌకలురావటం సైప్రస్‌లో గ్రీకులు టర్కీ జాతీయులు జరిపినకాల్పులు ఇలాంటిఘటనలలో కొన్నిగా యూథాంట్ పేర్కొన్నారు

'నాటో' కూటమినుండి తన సైన్యాలను టర్కీప్రభుత్వం ఆగస్టు 8న ఉపసంహరించుకొన్నదని గ్రీక్ విదేశాంగ మంత్రి స్టావ్‌రోస్‌కోస్టోపౌలస్ నేటి రాత్రి ప్రకటించారు. అట్లాంటిక్ సంధి షరతుల ననుసరించి టర్కీ సేనలను తిరిగి పంపవలసినదిగా డిమాండు చేయవలసినదని గ్రీక్ ప్రభుత్వం జనరల్ లెమ్నిట్జర్‌ను కోరిందని ప్రకటనలో పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు గ్రీక్ ప్రభుత్వ అభ్యర్థనకు ఎట్టి సమాధానం ఇవ్వబడలేదు అని ప్రకటనలో పేర్కొనబడింది.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్ నేడు ఇక్కడ రు 71400ల చెక్కును శ్రీమతి ఇందిరాగాంధీకి సమర్పించారు

విశాలాంధ్ర

గుత్తవర్గాలకు లొంగుబాటు: ప్రతిపక్షాలపై బెదరింపులు

మహబూబ్‌నగర్ జిల్లా షంషాబాద్ గ్రామంలో ఈ నెల 16 వ తేదీన గిద్దెడు బియ్యం కూడా దొరక్క 6వేల మంది ప్రజలు నానా అగచాట్లు పడ్డారని స్థానిక కాంగ్రెసు నాయకులే ప్రకటన చేశారు పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఏర్పడ్డదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఇదే ప్రకటనను ఏ ప్రతిపక్షాలవారో చేస్తే రాజకీయ ప్రయోజనాలసాధనకు ప్రయత్నిస్తున్నారని హోం మంత్రి నందా మొదలు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు తిమ్మారెడ్డి వరకూ అభాండాల వర్షం కురిపించేవారు షంషాబాద్ గ్రామంలో ప్రకటన చేసింది కాంగ్రెసు వాదులే కదా? మరి కాంగ్రెసు మంత్రులు ఏమంటారో?

ఏమనగలరు? ఈ రెండు నెలలు ఎలాగో గడుపుకోండి ఆ తర్వాత పరిస్థితి ఎలాగూ చక్కబడుతుంది అనే ఒకే ఒక పల్లవి అందరు మంత్రుల నోటినుండి వినిపిస్తున్నది

ప్రభుత్వం నిర్వహించవలసిన బాధ్యతలన్నింటినీ విస్మరించి చేసిన వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు జరుపుతుంటే ఎన్ని హితబోధలు చేసినా అదొకరకం

కాని అందుకు విరుద్ధంగా జరుగుతున్నది

ఆంధ్రనుండి ఇప్పటికే 11 లక్షల టన్నులకు పైబడి బియ్యం దక్షిణాది రాష్ట్రాలకు ఎగుమతి అయింది ఆంధ్ర తరుగు రాష్ట్రమైంది కనుక ఆంధ్రనుండి బియ్యం ఎగుమతులను వెంటనే నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు

మా ఉద్దేశమూ అదే అయినా కేంద్రం వినటం లేదు ఏమి చేయగలము అని రాష్ట్ర మంత్రులు సమాధానం ఇస్తున్నారు

కాని ఈ సమాధానమూ చిత్తశుద్ధితో ఇచ్చే సమాధానం కాదు

కేరళ మైసూరులనుండి వర్తక వర్గాలు నేడు ఆంధ్రమార్కెట్లో ప్రవేశించి పెద్ద ఎత్తున ధాన్యం కొలుగోలు చేస్తున్నారు

మార్కెట్లో ఉన్న హెచ్చు ధరలనే ప్రభుత్వం స్థిరపరిచింది అయినా ఆ ధరలూ చాలవని ఆంధ్ర మిల్లర్లు బియ్యాన్ని విక్రయించటానికి నిరాకరిస్తున్నారు ఏదోవిధంగా మిల్లర్లను ఒప్పించి కేరళకు బియ్యంయధేచ్ఛగా రవాణా అయ్యే బాధ్యత తాము తీసుకోగలమని ఆంధ్ర ప్రభుత్వం హామీఇచ్చినట్లు తెలుస్తున్నది

ఆంధ్ర పట్టణాలలో గ్రామ సీమలలో గిద్దెడు బియ్యంకూడా దొరక్క ప్రజలుపస్తులుంటుంటే వారికి ధాన్యం సప్లయిచేసే విషయమై ప్రభుత్వం ఎట్టి హామీ ఇవ్వటంలేదు

ఇంకా హెచ్చు ధరలు కావాలని మిల్లరు గుణుస్తుంటే వారిని బుజ్జగించి దక్షిణాదికి రవాణా చేయవలసిందిగా మాత్రం ప్రోత్సహిస్తున్నది

ఇదేనా ప్రభుత్వం చేయవలసిన పని?

ఆంధ్ర నుండి దిగుమతి అయ్యే బియ్యానికి లోగడ నిర్ణయించిన ధరలను మద్రాసు ప్రభుత్వం కొద్దిగా పెంచింది

వీటన్నిటి పర్యవసానం ఒక్కటే ఆంధ్ర నుండి మరింత హెచ్చుగా మద్రాసు కేరళ మైసూరులకు బియ్యం ప్రవహిస్తుంది మన రాష్ట్రంలో పరిస్థితి విషమిస్తుంది

మహబూబ్‌నగర్ జిల్లా గ్రామాల ప్రజలు నేడు పడుతున్న అవస్థలు, ఇతర జిల్లాలవారూ అనుభవించవలసి వుంటుంది

ఏ రోజుకా రోజు పూట గడవక పేద ప్రజ అనుభవిస్తున్నక్షోభ రాష్ట్ర మంత్రులకు చెవికెక్కటంలేదు

కేంద్ర ప్రభుత్వ వైఖరి అలాగే ఉంది

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ ప్రధాని శాస్త్రి ఇలా అన్నారు:

"ప్రభుత్వం ఇది వరకే కొన్ని చర్యలను తీసుకున్నది తిండిగింజలను దిగుమతి చేసుకున్నది మిగులు రాష్ట్రాల నుండి తిండి గింజలను తరుగు రాష్ట్రాలకు తరలించింది సంక్షోభం పరిష్కారం అయిందని నేను అనను కాని గత నెలరోజులలో పరిస్థితి మెరుగైంది ఒకటి లేక రెండు నెలలు మన కృషి సాగిస్తూనే ఉండాలి

ఏమిటీకృషి?

దిగుమతులపై మరింతగా ఆధారపడటం

దొంగ నిల్వదారులు సంఘ వ్యతిరేకులని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి రాధాకృష్ణ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అన్నారు వ్యాపార వర్గాలు గౌరవంతోనూ చిత్తశుద్ధితోనూ వ్యవహరించాలని హోం మంత్రి నందా మరొకసారి విజ్ఞప్తి చేశారు

సందేశాలు హెచ్చరికలు విజ్ఞప్తులు వ్యాపార వర్గాలకు చేస్తూ ప్రజలపైన ప్రతిపక్షాలపైన మాత్రం హోంమంత్రి నందా బెదిరింపులు కురిపిస్తున్నారు

ప్రతిపక్షాలు సాగించే ఆందోళన శాంతియుతంగా జరిగినంతవరకూ ప్రభుత్వం ఏమీ చేయదని కాని దౌర్జన్య చర్యలు జరిగితే మాత్రం సహించదని నందా అంటున్నారు

గుజరాత్‌బంద్ శాంతియుతంగానే జరిగింది ఈ ఉద్యమాన్ని స్థానిక కాంగ్రెసు నాయకులు ఐ యన్ టి యు సి నాయకులు వ్యతిరేకించారు ప్రజలను రెచ్చగొట్టారు దౌర్జన్యాలు జరిగాయి

కాని ఆ దౌర్జన్యాలు నందాగారికి కనపడవు శాంతియుతంగా సాగే ప్రజా ఉద్యమాలలోకి సంఘ వ్యతిరేక శక్తులను ప్రవేశపెట్టి దౌర్జన్య చర్యలనురెచ్చగొట్టి ఆపాపాన్నంతా ప్రజాఉద్యమ నాయకులపై మోపటం ఆ పేరుతో ప్రజా ఉద్యమాన్ని అణచటానికి ప్రయత్నించటం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నేర్పిన విద్య

ఆ విద్యనే కేంద్రప్రభుత్వం నేడు అక్షరాలా అమలు జరుపుతున్నది

కమ్యూనిస్టులలో ఒక వర్గంవారు ఒక విధంగా మరోవర్గంవారు మరో విధంగా చేయబోతున్నారంటూ కాకమ్మ కబుర్లు అల్లి గుత్తవర్గాలూ వారి పత్రికలు ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలపైఉసిగొల్పాలనిచూస్తున్నారు

ప్రజలపై ఇంతగా బెదిరింపులు సాగించే ప్రభుత్వం ధాన్యం నిల్వదార్ల విషయంలో ఎలిబి కూచుంటున్నది ఢిల్లీ ధాన్యం గోదాములను సోదా చేస్తున్నామని మొదట ఆర్భాటం చేశారు తీరాచూస్తే సోదాకాదు సరుకు లెక్కతీయటం మాత్రమే అన్నారు ఢిల్లీగోదాములలో అక్రమ నిల్వలే ప్రభుత్వానికి కనపడ లేదట

నిల్వ దారుల వద్దనున్న అదనపు సరుకును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం న్యాయశాస్త్రరీత్యా సరియైన చర్య అవుతుందాకాదా అని ఆహార సమస్యపై కేంద్రమంత్రివర్గం ఏర్పరచిన ఉపసంఘం తర్జన భర్జన చేస్తున్నది

ఈ ఆలోచనలు చర్చలు సంప్రతింపులు నెలల తరబడి జరుగుతూనే ఉన్నాయి ఇకముందూ ఇలా జరుగుతూనే ఉంటాయి

అమెరికా నుండి ఎ యల్ 480 ఒప్పందంకింద మరో 30 లక్షల టన్నుల గోధుమ దిగుమతికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అమెరికా నుండి స్వదేశానికి వస్తూ రైల్వే మంత్రి పాటిల్ లండన్‌లో ప్రకటించారు

మేము ఎంత ధాన్యం పంపించినా మీ రవాణా సౌకర్యాలు సరిగా లేనందున ప్రయోజనం కనబడటం లేదని కనుక ముందు మీ రైల్వే నౌకా రవాణాను ఆధునీకరణ చేసుకొండి అందుకవసరమైన సామాగ్రిని మేము ఇస్తాము అని అమెరికావారు బేరం పెడుతున్నారు

ఇలా ప్రకటనలతో బెదిరింపులతో దిగుమతులతో బేర సారాలతోకాలం గడపాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది

ఈ తతంగాన్ని ఏండ్ల తరబడి ప్రజలుచవిచూచారు అనుభవించారు విసిగిపోయారు

దేశంలో కావలసినంత ధాన్యం ఉంది. నిల్వదారులనుండి ఆ ధాన్యాన్ని పైకితీసి చౌకగా ప్రజలకు అమ్మించడం, వచ్చేపంట తరుణానికి ధాన్యవ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించేందుకు వీలుగా ధాన్యవ్యాపారాన్ని కార్పొరేషన్‌ను ఏర్పరచటం దొంగనిల్వలకుప్రాణాధారమైన ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేయటం - ఇవి తక్షణ సమస్యలు

తక్షణ సమస్యలను ప్రజల దృష్టి నుంచి మరుగుపర్చటానికి ప్రభుత్వం ఎంత చేయాలనో అంతాచేస్తున్నది

దొంగ నిల్వదార్లకు వ్యతిరేకంగా చిన్నమెత్తు చర్యను తీసుకోటానికి సైతం కాంగ్రెసు ప్రభుత్వం వెనకాడుతున్నది

మిల్లర్లు భూస్వాములు దొంగ నిల్వదారులు-వీరు కాంగ్రెసు పార్టీకి పెద్దఅండ వీరిసాయంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిధి సమకూరుతు వున్నది వీరిపై చర్య తీసుకుంటే తమ పార్టీ భవిష్యత్తు ఏమవుతుందోనని కాంగ్రెసు నాయకులు తటపటాయిస్తున్నట్లు ఢిల్లీ వర్గాల వార్త

ప్రజలకు చౌకగా తిండి పెట్టేందుకు అవసరమైన చర్యలకంటె తమ పార్టీ విజయావకాశాలు ఏమౌతాయో అనే సంకుచితస్వార్థ దృష్టి కాంగ్రెసు నాయకత్వాన్ని ఆవహించింది

ప్రభుత్వ అసమర్థతకు తటపటాయింపుకు ఇదే కారణం

ఈ తటపటాయింపును ఓడించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను మార్పించేందుకు ఐక్య ప్రజా కార్యాచరణ ఏకైక మార్గం

అందుకే దేశ వ్యాపితంగా కార్మికవర్గం పేద మధ్య తరగతి ప్రజానీకం సమ్మెలు హర్తాళ్ళు సత్యాగ్రహాలు జరుపుతున్నది

ఆంధ్రలో ఆగస్టు 8-16 తేదీల మధ్య పెద్దసభలు, ప్రదర్శనలురాష్ట్ర వ్యాపితంగా జరిగాయి

గుజరాత్ మహారాష్ట్రలలో రాష్ట్ర వ్యాపిత హర్తాళ్ళు ఇదివరకే జరిగాయి కోయంబత్తూరు జౌళి కార్మికులు ఒకరోజు నిరసన సమ్మె జరిపారు

ఉ ప్రదేశ్ అంతటా సర్వవ్యాపిత సమ్మె జరిగింది

ఆగస్టు 24 25 26 తేదీలలో బ్యాంకులు గోదాములు స్టాక్ ఎక్ఛేంజీలు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున సత్యాగ్రహం చేయాలని కమ్యూనిస్టుపార్టీ పిలుపిచ్చింది ఇందుకు దేశమంతటా సన్నాహాలు జరుగుతున్నాయి

ఈ మహోద్యమాన్ని జయప్రదం చేయటంద్వారానే ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించడం సాధ్యం ఇందుకు ప్రజానీకం పూనుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

ఆసియా-ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభకు రష్యా హాజరు కావాలని శ్రీ దినేష్ సింగ్

మాస్కో, ఆగస్టు 17

ఆసియాలో సోవియట్ భాగంకనుక ఆఫ్రికా ఆసియా దేశాల ద్వితీయ మహాసభకు రష్యా హాజరు కావలసిన అవసరం ఉందని భారత విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' నేడిక్కడ ప్రకటించింది.

మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ దినేష్ ఈ ప్రకటన చేశారు సోవియట్ విదేశాంగ మంత్రిత్వశాఖకు అతిథులుగా దినేష్‌సింగ్ ఆయన సతీమణి సోవియట్‌లో 10 రోజుల పర్యటన చేస్తున్నారు. ఈ పర్యటనలో శ్రీ దినేష్ మాస్కో లెనిన్‌గ్రాడ్ ట్బిలిసి బాకు సోచిలను దర్శించారు

"మేము వివిధ రకాల ప్రజలను కలుసుకున్నాం అయితే వివిధ ప్రాంతాలలోని సోవియట్ ప్రజలందరూ భారత ప్రజలపట్ల ప్రదర్శిస్తున్న సుహృద్భావానికి స్నేహానికి ముగ్ధుల మయ్యాం" అని ఉపమంత్రి ప్రకటించారు

ఏదేశం నుండి ఏవిధమైన సహాయాన్ని పొందాలో ప్రతిదేశం తనకు తాను నిర్ణయించుకోవాలి భారత-సోవియట్ల మధ్య సహకార సంబంధాలు ఏర్పడినందుకు సంతోషిస్తున్నాం ఈ సహకారం ఈ రెండుదేశాల మధ్య యింకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారాయన

భారతనేత నెహ్రూపట్ల సోవియట్ ప్రజలకుగల గాఢాభిమానాలకు లాంఛనంగా ఇందిరాగాంధీకి అందజేయవలసినదిగాకోరుతూ మాస్కో చిత్రకారుడు నెహ్రూ బొమ్మను చిత్రించి శ్రీ దినేష్‌కు అందజేశారు.

సోవియట్ విదేశాంగమంత్రి ఆంద్రీ గ్రోమికో శ్రీ దినేష్ సింగ్‌తో మాస్కోలో విందారగించారని 'టాస్ ప్రకటించింది.

టర్కీ జాతీయులపై ఆర్థిక ఆంక్షల రద్దుకు నిర్ణయం

నికోసియా ఆగస్టు 17

సైప్రస్‌లోని టర్కీ జాతీయులపై ఆర్థిక ఆంక్షలు విధిస్తూ తీసుకున్నచర్యలను కొంత వరకు రద్దుచేయుటానికి సైప్రస్ ప్రభుత్వం నిర్ణయించింది

జపాన్ సింహళదేశాల మధ్య ప్రత్యక్ష 'టెలెక్స్' సంబంధాలు ప్రారంభమయాయి.

"దురాచారు"ల "సదాచారం!"

ఇద్దరు ఆంధ్ర కాంగ్రెసు ప్రముఖుల "నిష్కళంక చరిత్రలు"!

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా కొన్ని నెలల క్రిందట "సదాచార" ఉద్యమాన్ని ప్రారంభించారు కాని, గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలను ఏరివేయ ప్రయత్నించటం ఎంత అవివేకం గాంధీజీ శిష్యులమని చెప్పుకొనే కాంగ్రెస్ ప్రముఖులే స్వార్థపరులై ఏ విధంగా అవినీతి చర్యలకు వెనుదీయడం లేదో ఈ క్రింద రెండు ఉదంతాలను బట్టి పాఠకులు గ్రహించవచ్చు

కాంగ్రెసు ప్రముఖులొకరు ఈ మధ్యనే రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులుగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఇలాంటి బాధ్యతాయుత స్థానాన్ని అలంకరించే వ్యక్తి నిప్పువంటి నిజాయితీపరుడై వుంటాడని ఆశించడం సహజం ఆయన నిన్న మొన్నటివరకూ రాష్ట్ర ఖాదీ బోర్డు అధ్యక్షులుగా వున్నారు ఆయన హయాంలో ఖాదీబోర్డువ్యవహారాలు ఎలా కొనసాగాయో పరిశీలించడం అవసరం

రాష్ట్ర ఖాదీబోర్డు ఆధ్వర్యంలో ధర్మవరం సిల్కు కేంద్రంలో చేనేత సిల్కు వస్త్రాలు ఉత్పత్తి చేయబడుతున్నాయి. ఈ కేంద్రానికి అవసరమైన సిల్కు నూలు ఏ వెలు ఖాదీ కమిషన్ ధృవపర్చిన కనకపూర్ వాందూపూర్‌వంటి కేంద్రాలనుంచి ప్రభుత్వాధ్వర్యంలోని సంస్థలనుంచి ఖరీదు చేయబడుతున్నాయి

ఈ క్రమపద్ధతికి రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షులు స్వస్తిచెప్పారు

చిత్తూరు జిల్లాలోని పలమనేరులో వివేకానంద ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ అనే పేరుతో ఒకటి వుంది. ఆ సంస్థ ఖాదీబోర్డు అధ్యక్షుల సంబంధీకులది. ఆ సంస్థను ఖాదీ కమిషన్ గుర్తించలేదు. అయినప్పటికీ అధ్యక్షులు ఆ సంస్థద్వారా సిల్కునూలు ఖరీదు చేయబడాలని ఉత్తర్వు జారీ చేశారు అందుకు అడ్వాన్సుగా ఆసంస్థకు రు25 000లు 1963 మే 10 వ తేదీన ఖాదీబోర్డు చేత యిప్పించారు

ఖాదీకమిషన్ ధృవపర్చిన సిల్కునూలు ఉత్పత్తి కేంద్రాలనుంచిగాని ప్రభుత్వాధ్వర్యంలోని సంస్థలనుంచిగాని ఆ సంస్థ సిల్కు నూలును ఖరీదు చేయలేదు.

పలమనేరు సంస్థ విషయంలో ఖాదీబోర్డు ప్రత్యేకమైన పద్ధతిని అనుసరించింది ఆ సంస్థ ప్రతినిధి ఒకరు, ఖాదీబోర్డు కేంద్రం కార్యాలయ ప్రతినిధి ఒకరు, ధర్మవరం కేంద్ర ప్రతినిధి ఒకరు బెంగుళూరువెళ్ళి అక్కడ ఖరీదుచేసిన సిల్కు నూలుకు అక్కడికక్కడే ఖాదీబోర్డు తరపున డబ్బు చెల్లించారు

ఈ విధంగా 1963 64 సంవత్సరంలో ఖరీదుచేసిన రు 4 లక్షల సిల్కు నూలుకు 2 శాతం చొప్పున కమిషన్‌క్రింద పలమనేరు సంస్థకు 8 వేల రూపాయలు ముట్టజెప్పారు. పైగా ఆసంస్థ ఖరీదు చేసిన సిల్కు నూలు చేతితో చుట్టిన పిండెలుకాదు యంత్ర సహాయంతో చుట్టిన పిండెలు అవి.

ఆ సంస్థకు చెల్లించిన రు 25 000 లు అడ్వాన్సు యిప్పటికీ ఆ సంస్థ ఆధీనంలోనే వుండడం మరొక విశేషం

ఈ కొనుగోలు పద్ధతిని ఖాదీబోర్డు ఆమోదించలేదు చివరకు ఖాదీబోర్డు సభ్యులకు సైతం ఈ విషయం తెలియబడలేదు.

ఇలాంటి నిర్ణయాలు చేసే అధికారంగాని అమలుజరిపే అధికారంగాని ఖాదీబోర్డు అధ్యక్షులకు లేదు ఈ పద్ధతికి ఖాదీ కమిషన్ తీవ్రమైన అభ్యంతరం తెలిపింది ఈ అక్రమపద్ధతికి వెంటనే స్వస్తి చెప్పాలని గడచిన మూడు నెలలుగా ఖాదీ కమిషన్ వత్తిడిచేస్తోంది

ప్రత్తి కొనుగోలు

ప్రత్తి కొనుగోలు విషయంలో కూడా ఖాదీ బోర్డు అధ్యక్షులు ఈ విధమైన అక్రమ పద్ధతినే అనుసరించారు ఖాదీబోర్డు సభ్యులకు తెలియకుండానే బోర్డు అధ్యక్షులు ఖాదీబోర్డు క్రింద పనిచేస్తున్న ఖాదీ కేంద్రాలకు అవసరమైన ప్రత్తిని తన యిష్ట మొచ్చిన రీతిలో కొనుగోలు చేయించారు.

రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షుల బంధువులు యిష్టులు బినామీలైన ఈ క్రింది వారికి ఒక శాతం కమీషన్‌పై ప్రత్తి కొనుగోలు బాధ్యతను అప్పగించి వారికి ముందుగానే అడ్వాన్సులు చెల్లించారు. వీరిలో ఎవరికీ ప్రత్తికొనుగోలు విషయంలోపూర్వానుభవంలేదు ఖాదీబోర్డు నుంచి అడ్వాన్సులుగా పుచ్చుకొన్న పెద్ద పెద్ద మొత్తాలను వీరు మరొకదానికి వాడుకొంటున్న ఉదంతాలుకూడా కొన్ని వున్నాయి

ప్రత్తి కొనుగోలు తతంగం ముగియగానే లెక్కలు తేల్చటం పరిపాటి కాని వీరి విషయంలో ఇంతవరకు ఆ పని జరగలేదు

ఖాదీబోర్డు తరపున ప్రత్తి ఖరీదు చేయడానికి నియుక్తమైన ఏజెంటు వారికి యిచ్చిన అడ్వాన్సులు ఇప్పటికీ వారివద్దనున్న ఖాదీబోర్డు డబ్బు వివరాలను ఈ క్రింది పట్టికనుబట్టి గ్రహించవచ్చు

ప్రింటింగ్ పనులు

ఖాదీబోర్డు ప్రింటింగ్ వర్క్సుకు సంబంధించినంతవరకు టెండర్లు పిలవటం పరిపాటిగా వస్తున్నది కాని వీటి విషయంలో కూడా ఖాదీ బోర్డు అధ్యక్షులు క్రమవిరుద్ధంగానే వ్యవహరించారు అత్యవసర పరిస్థితి పేరుతో బోర్డు అధ్యక్షులు హైదరాబాదులోని 'ప్రజాప్రతి ప్రెస్'తో కాంట్రాక్టును ఖాయపర్చారు ఇందుకు కొన్ని దొంగటెండర్లు సృష్టించారు టెండర్లు పిలుస్తూ బహిరంగ ప్రకటన ఏదీ చేయలేదు పేజీకి ఆరు రూపాయలచొప్పున ప్రజాప్రతి ప్రెస్సుకు కాంట్రాక్టు యిచ్చారు. ఈ రేటు చాలా అసాధారణమైనది. మామూలు రేటుకంటె రెట్టింపుహెచ్చు దొంగ టెండర్ల పరిశీలన కాంట్రాక్టు ఖాయపర్చడం. ఒకరోజునే జరిగి పోయాయి

ఆ మరునటిరోజునే ఆ ప్రెస్సుకు క్రితంరోజున అప్పగించిన పనికి సంబంధించిన దొంగబిల్లు చెల్లింపు పేరుతో రు 35 000 లు యివ్వటం జరిగింది.

ఈ విధంగా ఖాదీబోర్డు అధ్యక్షులు జరిపిన అక్రమచర్యలను ఎన్నింటినైనా పేర్కొనవచ్చు

ఖాదీబోర్డు అధ్యక్షులపై ఖాదీబోర్డు సభ్యులు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి అప్పటి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అనేక ఫిర్యాదులు చేశారు. ఖాదీబోర్డు అధ్యక్షులు వారి అక్రమ చర్యలకు ప్రభుత్వం కూడా తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

ఖాదీబోర్డు అధ్యక్షులు ఉపఎన్నికలో పోటీ చేసిన సందర్భంలో ఖాదీబోర్డు దాని అనుబంధ సంస్థలకు చెందిన అంగబలాన్ని అర్థబలాన్ని తదితరాలను పెద్ద ఎత్తున వినియోగించారన్న ఆరోపణ ఒకటివుంది

ఈ అక్రమ చర్యలు బయటపడకుండా కప్పిపెట్టి ఎలాగైనా ఖాదీబోర్డుచేత వాటికి వరుసగా ఆమోద ముద్రవేయించడానికి ప్రస్తుతం పెద్ద ఎత్తునప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తున్నది

డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు మరొక కాంగ్రెస్‌ప్రముఖులు మంత్రి పుంగవులు ఈయన సదాచార వర్తన ఎలాంటిదో చూడండి!

ఈ మంత్రివర్యులు హైదరాబాద్‌లోని తమ సొంత భవనంలోనే వుంటున్నారు మంత్రిగారి భవనం మరమ్మతుల క్రింద ఈయన ప్రభుత్వంచేత రు 39 000 లు ఖర్చు పెట్టించారు. ఈ విషయంలో ఈయనకు ఈయనే సాటి

శ్రీ చెన్నారెడ్డిగారి నిష్కళంక చరిత్ర అంతటితోనే ముగియలేదు విజయ ఇండస్ట్రీస్ విజయ సీడ్స్ అనే సంస్థలు రెండూ అకస్మాత్తుగా వెలిశాయి ఈసంస్థలలో భాగస్వాములు ఎవరో తెలుసా? శ్రీ చెన్నారెడ్డి గారి సతీమణి ఆయన గారి సుపుత్రుడు ఈ సంస్థలకు లఘుపరిశ్రమల కార్పొరేషన్ పెద్ద మొత్తాలను అప్పులుగా యిచ్చింది. అంతేకాదు శ్రీ మర్రి చెన్నారెడ్డిగారి సుపుత్రుడు మంత్రి చెన్నారెడ్డిగారి పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రభుత్వం వద్దనుంచి నెలకు రు. 300 లు పుచ్చుకొంటున్నాడు

విజయసీడ్స్ కంపెనీ శ్రీ చెన్నారెడ్డికిచెందిన స్థలాన్నే విపరీతమైన రేటుకు ఖరీదు చేసి అందుకు అవసరమైన మొత్తాన్ని లఘుపరిశ్రమల కార్పొరేషన్ నుంచి రాబట్టారు ఇతర లఘు పరిశ్రమల కార్పొరేషన్ అప్పులు మంజూరు చేయాలంటే నెలలూ సంవత్సరాలు పట్టితే విజయసీడ్స్‌కంపెనీకి కొన్నివారాలలోనే అప్పు మంజూరు అయిపోయింది

ఈ విషయాలన్నీ ఈమధ్య రాష్ట్ర శాసన మండలి చర్చ సందర్భంలో బయటపడినవే

మరుగునపడి యింకా వెలుగులోనికి రాని కాంగ్రెసు ప్రముఖుల దురాచారాలు యింకా ఎన్ని వున్నాయో ఎవరికి తెలుసు?

ఏజెంట్ పేరు	చెల్లించిన అడ్వాన్సు	[illegible]	ఏజెంటువద్ద మిగిలిపోయిన మొత్తం
హెచ్ సి వీరారెడ్డి (ఆదోని కర్నూలుజిల్లా)	4 85 000 (25 5-1963 నుంచి 27-12-1963 వరకు)	1 70 810	3 14 190
శ్రీ సుబ్బారాయుడు (కడప)	3 43 241 (11-3 1963 నుంచి 25-9-1963 వరకు)	1 98 360	1 44 881
ఎమ్ చెంగయ్య (నెల్లూరు)	1 28 864 (11 3 1963 నుంచి 21-8-1963 వరకు)	1 08 037	20 827 [స్పిన్నింగ్ ప్లాంట్ నిర్మాణానికి ఈయనకు రు. 15 000 అడ్వాన్సుగా యిచ్చారు ఆ ప్లాంట్‌ను ఇంత వరకు స్థాపించనేలేదు.]
హెచ్ వెంకటరెడ్డి (ఆదోని కర్నూలు)	1 19 288 (8 11-1962 నుంచి 6-12-1962 వరకు)	1 13 802	5 486
కె సి తిమ్మారెడ్డి (ఆదోని కర్నూలు)	59 684 (1962 డిసెంబరు)	53 047	6 637
గంగాధర బలరామ్ (భైంసా)	3 06 857 (2 1-1963 నుంచి 14-3 1963 వరకు)	2 70 589	8 286

మలేషియా సమస్యపై బ్రిటన్‌కు సోకర్నో హెచ్చరిక

అమెరికానుండి బియ్యం దిగుమతికి స్వస్తి

జకార్తా ఆగస్టు 17

మలేషియా సమస్యను పరిష్కరించటం గాని లేదా ఇండొనేషియా ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న బ్రిటిష్‌వారి ఆస్తులకు నష్టపరిహారం చెల్లించాలనే కోర్కెలనైనా ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు సోకర్నో నేడు బ్రిటన్‌ను డిమాండ్ చేశారు

ఇండొనేషియాలోని బ్రిటిష్ పరిశ్రమలను నష్టపరిహారంచెల్లించకుండానేసోకర్నోప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

మలేషియా పట్ల బ్రిటన్ అవలంబించే వైఖరిపై ఈ జాతీయకరణ సమస్య ఆధారపడి ఉంటుందని సోకర్నో హెచ్చరించారు.

అంతకు ముందు ఇండొనేషియా 19 వ వార్షికోత్సవ సందర్భంలో అధ్యక్షుడు సోకర్నో ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

మలేషియాను అణచివేసే ఉద్యమాన్ని ఇండొనేషియా కొనసాగిస్తుంది

మనచుట్టూ సామ్రాజ్యవాదులు పొంచి కుర్చున్నారు అనిసోకర్నో ఫ్రీడంస్క్వేర్‌లో వేలాది ప్రజల హాజరయిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఫ్రెంచి ప్రభుత్వం యొక్క కొన్ని అభిప్రాయాలతో తాను ఏకీభవించలేదని అయితే వాస్తవికతతోకూడిన విధానాన్ని డిగోల్ అవలంబిస్తున్నాడనే విషయాన్ని మనం అంగీకరించాలని సోకర్నో అన్నారు.

దక్షిణ వియత్నాం తటస్థీకరణ చేయాలనే ప్రతిపాదన చైనాతో దౌత్య సంబంధాలను నెలకొల్పుకోటం విజ్ఞతతోకూడినదని డిగోల్‌ను సోకర్నో ప్రస్తుతించారు

ఉత్తర వియత్నాంపై అమెరికా దురాక్రమణ కావించినందుకు సోకర్నో నిశితంగా విమర్శించారు. కట్టకడపటి వ్యక్తివరకు అమెరికాను ఉత్తర వియత్నాం ప్రజలు ప్రతిఘటించి తీరుతారని ఆయన అన్నారు

ప్రపంచ వైరుధ్యాలన్నిటికీ ఆగ్నేయాసియాయే నేడు ప్రధాన కేంద్రమని అన్నారు.

ఆసియా సమస్యలను ఆసియా వాసులే పరిష్కరించుకోవాలి ఆగ్నేయాసియానుండి విదేశ శక్తులు వెంటనే వైదొలగాలి, అని ఆయన అన్నారు

అమెరికానుండి బియ్యాన్ని దిగుమతి చేసుకోవటానికి ఇండొనేషియా నేటినుండి స్వస్తి చెప్పుతుందని, అయన ప్రకటించారు బియ్యం దిగుమతికై సాలుసరి 13 కోట్లు అమెరికా డాలర్లను ఇండొనేషియా ఖర్చుపెట్టుతుందని ఇకనుండి ఆ మొత్తాన్ని ఇండొనేషియాలో ప్రాజెక్టుల నిర్మాణానికై వినియోగిస్తుందని సోకర్నో అన్నారు

ఇండొనేషియా ఆర్థికవిధానం ఏదో కొన్ని దేశాలు ఆరోపిస్తున్నట్లుగా కూలిపోవటంలేదని ఆయన అన్నారు.

లావోస్‌పై జెనీవా ఒప్పందాలను సామ్రాజ్యవాదులు కాలరాశారని సోకర్నో విమర్శించారు ఆ ప్రాంతాల నుండి సామ్రాజ్యవాద సైనికులు తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆహార కొరత: ఆందోళనోద్యమం

పశ్చిమ బెంగాల్‌లో ఆహార సంక్షోభం రోజు రోజుకీ తీవ్రతరమవుతున్నది నిత్యజీవితావసర వస్తువుల ధరలు అంతూ పంతూ లేకుండా పెరిగిపోతున్నాయి దీనితో ప్రజలలో అసంతృప్తి ఆనాటి కానాడు అధికమవుతున్నది సభలు ప్రదర్శనలు ప్రభుత్వాధికారుల వద్దకు రాయబారాలు సదస్సులు చౌకడిపోల ఎదుట క్యూలలో కీచులాటలు నిత్యం పరిపాటి అయిపోతున్నవి ఆహార ధరలపెరుగుదల సమస్యలపై ఆందోళనోద్యమం అనుదినం వృద్ధిచెందుతున్నది

ఈ ఆందోళనోద్యమం కేవలం కలకత్తా పారిశ్రామిక ప్రాంతానికి మాత్రమే పరిమితం కావటంలేదు ఇది రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్నది.

పశ్చిమ దినాజ్‌పూర్‌జిల్లాలో జూలై నెల మధ్యనుంచి ప్రదర్శనలు వివిధ స్థాయిలలో ప్రభుత్వాధికారుల వద్దకు రాయబారాలు ప్రారంభమయ్యాయి బ్యాంకులను జాతీయం చేయాలని ఆహార ధాన్యాల టోకువ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ధాన్యపు నిల్వలను బయటకు లాగాలని దున్నేవానికే భూమి యివ్వాలని ఆప్రదర్శనలలో నినాదాలు చేయబడినవి

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జరిగిన ఈ ఉద్యమం చివరకు జిల్లా సదస్సు జరపడంతో పర్యవసానించింది చిరస్మరణీయమైన తేభాగాఉద్యమానికి కేంద్రమైన గంగారాంపూర్‌లో జిల్లా ఆహారసదస్సు జరిగింది

ఈ సదస్సులో 125 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు

ఆహార ఆందోళనోద్యమాన్ని క్రమానుగతంగా పెంపొందించడానికి ఆ సదస్సులో పథకం రూపొందించారు అందుకు ఒక కమిటీని ఎన్నుకొన్నారు

ఆ సదస్సు ముగింపు సమయంలో జరిగిన బహిరంగ సభలో పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి రేణు చక్రవర్తి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ హృషీకేశ్ భట్టాచార్య, ఆహార సంఘం సమావేశ కర్త శ్రీ మొలాయ్ బాగ్చీలు ప్రసంగించారు

రైల్వే కార్మిక కేంద్రమైన ఖరగ్‌పూర్‌లో 25 వ తేదీన బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. ఆ సభలో శ్రీ ఎమ్ ఏ రహమాన్ శాసనసభ్యులు శ్రీ నారాయణ చౌబీగార్లు ప్రసంగించారు

కాల్‌ఘాట్‌లో పెద్ద ప్రజాసమూహం ఊరేగింపుగా వెళ్లి బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరుకు వినతిపత్రం సమర్పించారు

హిమాలయ పర్వతశ్రేణి క్రింది భాగంలోగల జల్పాయిగురిలో 19ప్రజా సంఘాల తరపున పెద్ద ప్రదర్శన జరుపబడింది ఆ పట్టణంలో అదే రోజున పెద్ద బహిరంగసభ జరిగింది ఆ పట్టణంలో ధరలు విపరీతంగా పెరగటం మాత్రమే కాక బియ్యం పప్పులు నూనె చేపలు అసలు మార్కెట్టులో దొరకడమేలేదు

ఊరేగింపు

కృష్ణనగర్‌లో స్థానిక విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన 2500 మంది విద్యార్థులతో పెద్ద ప్రదర్శన జరిగింది ఆ ప్రదర్శనకు పశ్చిమ బెంగాల్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి నాయకత్వం వహించారు. అంతకుముందు జూలై 27 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ నాయకులు మునిసిపల్ అధ్యక్షుడు ఉపాధ్యాయులు న్యాయవాదులతో కూడిన ప్రతినిధివర్గం ఒకటి జిల్లా మేజిస్ట్రేట్‌ను కలుసుకొని మెమోరాండం సమర్పించింది.

అశోకనగర్ (హాబ్రా) బాఘాజతీనగర్ (జాదవపూర్) దహారా (24 పరగణాలు)లో ఆహార సదస్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి

ఉత్తర కలకత్తాలో స్థానిక కమ్యూనిస్టులు సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు. ఇప్పటికే 5 వేల సంతకాలు సేకరించారు ఆగస్టు 22 నాటికి 20 వేలకుపైగా సంతకాలు సేకరించి ఆ వినతి పత్రాలను ముఖ్యమంత్రికి సమర్పించగలమని స్థానిక కమ్యూనిస్టులు చెబుతున్నారు

అఖిల భారత సత్యాగ్రహోద్యమానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి రాష్ట్రమంతటా ముఖ్యంగా కలకత్తాలో సత్యాగ్రహాన్ని పెద్దఎత్తున సాగించడానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం కార్యక్రమం ముసాయిదాను రూపొందించింది ఈ ముసాయిదాను ఆగస్టు 17 న జరుగుతున్న రాష్ట్ర సమితి విస్తృత సమావేశంలో ధ్రువీకరిస్తారు

ఆగస్టు 9 వ తేదీన యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ హాలులో జరిగిన కలకత్తా 24 పరగణాలు హౌరా కమ్యూనిస్టు సమితుల సర్వసభ్య సమావేశంలో రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ భవానీసేన్ ప్రసంగించారు.

దేశలో ఈనాడేర్పడిన పరిస్థితుల దృష్ట్యా రానున్న సత్యాగ్రహోద్యమ ప్రాధాన్యాన్ని శ్రీ భవానీసేన్ వివరించారు.

ఈ విషయంలో పార్టీ కేంద్రం తీసుకొన్న చొరవకు సమావేశం హర్షామోదాలు తెలుపుతూ తీర్మానించింది సత్యాగ్రహానికి సంబంధించిన కార్యక్రమం వివరాలను కలకత్తా కమ్యూనిస్టు సమితికార్యదర్శి అజయ్‌దాస్‌గుప్తా వివరించారు.

ఇది ఇలా వుండగా పశ్చిమ బెంగాల్‌లోని అతివాద పక్షాలు కలిసి ఏర్పాటుచేసిన అతివాద సంఘటనలోకి కమ్యూనిస్టు పార్టీని చేర్చుకోవడానికి ఆ సంఘటన నాయకులు ఇంతవరకు సుముఖభావం వ్యక్తం చేయడం లేదు ఆ సంఘటనలో వున్న పోటీ కమ్యూనిస్టు పార్టీ వారు తెలుపుతున్న అభ్యంతరమే ఇందుకు కారణమని తెలుస్తున్నది

అయినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరులు అతివాద సంఘటన ఏర్పాటుచేసే ప్రదర్శనలలో పాల్గొనవలసిందిగా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేసింది

ఆగస్టు 10 వ తేదీన అతివాద సంఘటన ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శనలో మూడువేల మంది పాల్గొన్నారు ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి వచ్చిన కమ్యూనిస్టునాయకులను ప్రదర్శన నుంచి బహిరంగసభ నుంచి త్రోసి పారవేయడానికి తెనాలి గ్రూపు యువక కమ్యూనిస్టులు కొందరు వ్యర్థ ప్రయత్నం చేశారు కమ్యూనిస్టు నాయకులపై వారు దుర్భాషలాడారు

ఆహార నిల్వదారుల విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మెతకతనంతో ప్రవర్తిస్తున్నది ఇంతవరకు 44 మంది ఆహార వ్యాపారులను అరెస్టుచేశారు. వారిలో దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు అయినవారు అపురూపం మాత్రమే వారికి విధిస్తున్నశిక్షలు ఎలాంటివో తెలుసునా? మూడునెల ఖైదు రు 700 లు జరిమానా! ఎంత కఠినమైన చర్యలు!! ఈ చర్యలనే రాష్ట్రప్రభుత్వం చాలా గొప్పగా చాటుకొంటూ పత్రికలలోప్రకటనలు చేస్తున్నది

(న్యూఏజ్ నుండి)

వియత్నాం ప్రజలకు ఆగ్నేయ ఆసియా, చైనాల అండ

పూర్తిగా ఉన్నదని చెన్‌యీ ప్రకటన

పారిస్ ఆగస్టు 17

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా ఉత్తరవియత్నాం సాగిస్తున్న పోరాటాన్ని ఆగ్నేయాసియా ప్రజానీకంతోపాటు చైనా ప్రజానీకం కొనకంటా బలపరుస్తుందని చైనా ఉప ప్రధాన మంత్రి విదేశాంగమంత్రి అయిన చెన్‌యీ నొక్కిచెప్పారు

ఉత్తర వియత్నాంపై ఈనెల 5 వ తేదీన అమెరికా సాగించిన విమాన దురాక్రమణదారులు కల్పించిన సమస్య ఇంకా ముగియలేదని, దురాక్రమణదారుని శిక్షించాలని ఉత్తర వియత్నాంలో చిందించిన రక్తానికి బదులు తీర్చుకోవలసిఉందని కూడా ఆయన అన్నారు

పెకింగ్‌లోని ఇండొనేషియా రాయబారి చేసిన విందుసందర్భంలో చెన్‌యీ చేసిన ఉపన్యాసాన్ని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

తన ఉపన్యాసంలో చెన్‌యీ ఇలా అన్నారు:

దురాక్రమణకు వ్యతిరేకంగా వియత్నాం ప్రజానీకం సాగిస్తున్న పోరాటాన్ని బలపర్చడంలో తమ న్యాయ సమ్మతమైన పోరాటాన్ని కొనకంటా సాగించడానికి ఆగ్నేయాసియా ప్రజానీక తోపాటు చైనా ప్రజానీకం కృతనిశ్చయులై వున్నారు

ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే అమెరికా ఉత్తరవియత్నాంపై దాడిచేసింది ఇప్పుడు ఈ విషయం ముగిసి పోయిందని అంటున్నది ఇది పచ్చిమోసం ఈ విషయం ఇంకా ముగియలేదని మనం వారికి స్పష్టంగా చెప్పాలి దురాక్రమణ దారుని శిక్షించాలి చిందించిన రక్తానికి బదులు తీర్చుకోవాలి అమెరికా సాయుధ దురాక్రమణ సాగించినప్పుడే దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడే హక్కును వియత్నాం ప్రజానీకం పొందారు దురాక్రమణకు వ్యతిరేకంగా వియత్నాం ప్రజానీకం సాగించే పోరాటంలో సహాయపడే హక్కును సర్వశాంతికాముకదేశాలుపొందాయి చొరవ తీసుకునేశక్తి పూర్తిగా మన చేతుల్లో వుంది."

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ విధానాలు కాలం తీరిన మాజీ అమెరికా రక్షణమంత్రి జాన్‌ఫాస్టర్ డల్లెస్ విధానాలకంటె నికృష్టంగా వున్నాయని చెబుతూ డల్లెస్ కేవలం యుద్ధోన్మాద విధానాన్ని అనుసరించగా ఇండో చైనాలో యుద్ధాన్ని విస్తరింపజేయడం ద్వారా జాన్సన్ యుద్ధకూపంలోకి వెళ్లారు అని అన్నారు

చెన్‌యీ ఇంకా ఇలా అన్నారు: కయ్యానికి కాలు దువ్వడంలో గోల్డు వాటర్ (అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్‌పార్టీఅభ్యర్థి)తో జాన్సన్ పోటీపడుతున్నాడు జాన్సన్ గోల్డు వాటర్- ఇద్దరూ తోడుదొంగలే

టోంకిన్ సింధు శాఖలో ఈ మధ్య సంభవించిన ఘటనలు అమెరికా సామ్రాజ్యవాదుల వారి గులాముల నిజస్వరూపాన్ని బట్టబయలు చేశాయి ఇది ప్రపంచంలోని విప్లవ ప్రజానీకానికి ఒక గొప్ప గుణపాఠం"

ధరల పెరుగుదలకు నిరసనగా నెల్లూరులో ప్రదర్శనలు

పోటీపార్టీవారి నాయకత్వాన

నెల్లూరు, ఆగస్టు 18

నెల్లూరుజిల్లా పోటీ కమ్యూనిస్టు సమితి నాయకత్వాన వేయిమంది ప్రజానీకం ఆహార ధాన్యాల ధరల పెరుగుదలకు నిరసనగా నెల్లూరు పట్టణ ముఖ్యవీధుల్లో ప్రదర్శనలు జరిపారు

బియ్యం తదితర ఆహారధాన్యాల ధరలు తగ్గించమనీ ప్రస్తుత ఆహార సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అన్నిగ్రామాల్లోనూచౌకడిపోలు నెలకొల్పవలసినదిగా డిమాండ్‌చేస్తూ జిల్లాకలెక్టరుకు మెమోరాండం సమర్పించారు గణనీయమైన సంఖ్యలో స్త్రీలుకూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

అనంతరం మహబూబ్‌ఖాన్‌పార్కు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ దివాళాకోరు విధానాలను విమర్శిస్తూ డా॥ వి వి రామచంద్రారెడ్డి ప్రసంగించారు. (వి. వి.)

“అభివృద్ధి పొందే దేశాల్లో ధరల పెరుగుదల అనివార్యం కాదు”

ప్రభుత్వ నాయకుల అపసవ్య వాదనలపై ఎన్. జి. వో. సంఘాధ్యక్షుని నిశిత ఖండన

రాజమండ్రి ఆగస్టు 18

అభివృద్ధి పొందే దేశాలలో ధరల పెరుగుదల తప్పదన్న ప్రభుత్వ వాదనలను ప్రదేశ్ ఎన్ జి వో సంఘాధ్యక్షులు శ్రీ ఎ శ్రీరాములు గారు సోదాహరణంగా ఖండించారు పది సంవత్సరాలుగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కులో ధరలు పెరగలేదని ఆయన ఉదహరించారు గత పది సంవత్సరాలుగా 57 శాతం అభివృద్ధిని సాధించిన జపాన్‌లో 8 శాతం ధరలు కూడ పెరగలేదనీ గత పదిహేడు సంవత్సరాలుగా 10 శాతం అభివృద్ధి కూడా సాధించని మన దేశంలోమాత్రం ధరలు 43శాతంపెరిగాయనీ రూపాయి విలువ కేవలం 17 నయాపైసలకు పడిపోయిందనీ ఆయనవివరించారు సమాజాన్ని దోస్తున్న సంఘవ్యతిరేకులకు ధరలు పెంచేవారికి రుణాల ద్వారా సాయపడే ప్రభుత్వపై ఖరిని ఆయన నిశితంగా ఖండించారు

శ్రీ శ్రీరాములుగారు మొన్న సాయంకాలం స్థానిక ఎన్ జి ఓల హోంలో పట్టా ఎన్ జి ఓ ల సంఘాధ్యక్షులు శ్రీ తంగిరాల జగన్నాధం అధ్యక్షత వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు

ఆయన ఇలా అన్నారు:

గత రెండు సంవత్సరాలనుండి ప్రభుత్వం ముందు మనం వుంచిన కోర్కెలను ఏమైనా పరిష్కరిస్తారేమోనని గంపెడాశతో ఎదురు చూశాంకాని పరిష్కారంమాత్రం కాలేదు మన కనీస కోర్కెల పరిశీలనకు ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌లో నుండి ఒకరిని అర్థిక శాఖలో నుండి ఒకరిని తీసి ఇదరితో కూడిన సంఘాన్ని వేశారు వారు సమర్పించిన నివేదికను కూడా ఇంతవరకూ ప్రభుత్వం ప్రకటించలేదు సరికదా సర్వీసు కండిషన్ రూల్సును ఇంకా పటుతరంచేసి రాను రాను ప్రభుత్వోద్యోగి నోరు మెదప వీలులేని పరిస్థితిని కల్పిస్తున్నారు

1963 నవంబరు నుండి నేటి వరకూ మన కనీస కోర్కెలను సాధించడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి మనకు కరువు భత్యం పెంచనక్కర లేదు కావాలిస్తే ఇపుడిచ్చే అయిదు రూపాయలను తిరిగి ఇచ్చేస్తాం 1961 నాటి ఆహార ధాన్యాల ధరలను స్థిరీకరించమని మనం కోరాము లేదా బియ్యం నూనె పప్పులు వస్త్రాలు సబ్సిడీ ధరలకు సప్లయి చేయండమనికోరాం ప్రభుత్వం ఏమీ చేయలేదు పైగా నోరు మెదపవద్దంటున్నారు

దేశంలో నిజానికి ఉత్పత్తి బాగా పెరిగింది పెరిగినా ఆ వుత్పత్తి మార్కెట్టులోకి రాని కారణంగాను బ్యాంకులు ధాన్యంపై అప్పు లిస్తున్న కారణంగాను సరసమైన ధరలకు ఆహార ధాన్యాలను ప్రజల కివ్వడానికి వర్తకులకు బుద్ధి పుట్టటం లేదు వ్యాపారస్తులు తమ నిల్వలను విడుదల చేయకపోతే “జాగ్రత్త” అని ప్రభుత్వం హెచ్చరిస్తోంటే మా వ్యాపారంలో కలుగజేసుకొంటే జాగ్రత్త అని తిరిగి వ్యాపారులు హెచ్చరిస్తున్నారు వ్యాపారులతో క్రిందనుండి పైదాకా మైత్రీభావం నెరిపే ప్రభుత్వం వర్తకులు హెచ్చరిస్తే ‘మనవారే కదా’ అని ఊరుకుంటున్నారు

తిండి దొంగలకు సాయంగా ప్రజల కష్టార్జితం

ప్రజల కష్టార్జితం 1230 కోట్ల రూపాయలు బ్యాంకులలో డిపాజిట్లు చేసుకుంటే ఆ ధనంతో అక్రమ వ్యాపారం చేసుకోండని వ్యాపారులకు అప్పులిస్తున్నారు సుమారు మూడు వేల కోట్ల రూపాయలు జమా ఖర్చులు లేకుండావున్న డబ్బులో బ్యాంకుల సహకారంతో ప్రభుత్వ ప్రాపకంతో అక్రమ వ్యాపారం చేస్తున్న దగారీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు

ఈ దగాకి ఆహారధాన్యాలను పండించా పండించడు వాడు తినా తినడు కాని ప్రజల్ని తినసీయకుండా చేస్తున్నాడు ఈ దగారీ అటు ఆహారధాన్యాలను పండించేవారినీ వాటిని తినేవారిని దగా చేస్తున్నారు అన్నీ తెలిసి కూడా ప్రభుత్వం మిన్నకుండా వూరుకున్నందున దగారీలకు ప్రభుత్వ ప్రాపకం ఆమోదం వుందా అన్న అనుమానం ఏ మాత్రం జ్ఞానం వున్నవానికైనా కలుగుతోంది

అధికార పార్టీకి చెందిన నాయకశిఖామణులు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ధరల పెరుగుదల వస్తూల పెరుగుదల తప్పదని ఈ పెరుగుదల దేశాభివృద్ధికి చిహ్నమని అంటున్నారు. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ గత పది సంవత్సరాలనుండి సాధిస్తున్న ప్రగతిని సాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచమంతా ఎరుగును కాని గత ఎనిమిది సంవత్సరాలలోను యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్‌లో ఏ ఒక్క నయాపైసా ధర పెరగలేదు గతపది సంవత్సరాలలోను 57 శాతం అభివృద్ధిని సాధించిన జపాన్‌లో 8 శాతంకూడా పెరగలేదు కాని అభివృద్ధిని 10 శాతంకూడా గత పదిహేడు సంవత్సరాలలోనూ సాధించని భారతదేశంలో ధరలు 43 శాతం పెరిగాయి రూపాయి విలువ 83 శాతంతగ్గి 17 పైసలవిలువలో వుంది ఇది ప్రభుత్వమంటే కిట్టక చెప్పే మాటలుకావు ఇవి కేంద్ర ప్రభుత్వం వారి ప్రణాళికా సంఘం పదేపదే అర్థిక శాస్త్రవేత్తలూ చెపుతున్న విషయమే

ఏమీ అభివృద్ధి చెందటంలేదనికాదు దేశంలో కోటీశ్వరుల కుటుంబాలు 22 గత ఎనిమిదేళ్ళలోనూ 62 శాతం ఆదాయం పొందగలిగారు.

1939 లో 30 రూపాయలున్న జీతాన్ని ఇప్పుడు 90 రూపాయలు చేశామని గొప్పలు చెప్పుతున్నారు. ధరలు అయిదురెట్లు పెరగడాన్ని రూపాయి విలువ పడిపోవడాన్ని సమన్వయం చేసిచూస్తే ముప్పై రూపాయలనుండి కాణీకూడా పెరగలేదు సరిగదా30రూపాయల జీతం 18 రూపాయలకు పడిపోయింది.

ఈ అభివృద్ధికే పౌర ప్రభుత్వోద్యోగులు మధ్య తరగతి ప్రజలు, కష్టజీవులు త్యాగం చేయాల్సి వస్తోంది. దీనివల్ల ఇతరులు విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి భోగభాగ్యాలను అనుభవించడానికి సహాయపడుతోంది

రూపాయికిరూపాయి విలువవున్న 1939వ సంవత్సరంలో వున్న ధరలను స్థిరీకరించి అమలు చెయ్యగలిగితే జీతం పెంచాలని కాని కరువుభత్యం పెంచాలనిగాని ఎవరూ కోరరు. దేశాభివృద్ధికి త్యాగం చేయవలసిందేకాని ఈ త్యాగాలు ధనికులింకా ధనికులవడానికి పేదలింకా పేదలవడానికి వినియోగిస్తూంటే చేతులు ముడుచుకొని చూస్తూ వూరుకోవడం దేశహితం కాదు

వేతనాలుకూడా కనిష్టానికి గరిష్టానికి మధ్య తేడాకూడా విపరీతంగా వుంది కనీసపు ఆదాయం కలవాని నెల జీతంతో దాని పదమూడున్నర సంవత్సరాల జీతమంత మొత్తం ఈ దేశంలో అతి పెద్ద జీతగానికి వస్తూంది అమెరికాలో చిన్న జీతగాని జీతం కంటే పెద్ద జీతగానికి 12 నెలల జీతం అధికంగా వస్తుంది బ్రిటన్ లో తక్కువ జీతం కంటే పెద్ద జీతగాని జీతం అయిరెట్లు వుంటుంది

ఈ దేశంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ చెప్పినట్లు కొద్దిమందికి అన్నిసుఖాలు వున్నాయి మనం అందరికీ కొద్ది సుఖాలైనా వుండాలంటున్నాం

క్రింది వుద్యోగులు రాత్రింబవళ్ళు సరిగా నిద్రాహారాలులేక తయారుచేసిన కాగితాలపై గోళ్ళు గిల్లుకుంటూ సంతకంచేయడం తప్ప పనిపాటలులేని పెద్ద వుద్యోగస్తులు క్రింది వుద్యోగులపై చాలా అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు క్రింది వుద్యోగులు క్రిందివారైనా పై వారైనా ప్రభుత్వోద్యోగులేనని ప్రజాసేవకులేనన్న సామాన్య పరిజ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారు

మా మీద దుష్ప్రచారంచేసే ఉన్నతోద్యోగులూ అధికారంలో వున్నవారూ అదిమానుకోకపోతే వారి అసమర్థత అక్రమాలు తెలుసున్న మేమూ వారిని గురించి మాకు తెలుసున్న యదార్థ విషయాలను బైటపెట్టామంటే వాలు ప్రజల దృష్టిలో వారి వునికి ఎలావుంటుందో?

ప్రభుత్వం ధరలు తగ్గిస్తుందనే విశ్వాసం పోతున్నది

ఈ ప్రభుత్వం ధరలు తగ్గించగలదనే విశ్వాసం మాకుకాదు ఎవరికీ లేదు ధరల పెరుగుదలలోపాటు కరువుభత్యాన్ని కూడా పెంచాలనే విషయాన్ని ఢిల్లీలో అంగీకరించి వచ్చిన ఆంధ్ర ముఖ్యమంత్రి ఇక్కడ దానిని అమలు జరగనివ్వలేదు

మనం హైకోర్టు జడ్జితో ఒక హైపవర్ కమీషన్‌ను వేసి ప్రభుత్వానికి ప్రభుత్వోద్యోగులకు మధ్యగల భేదాభిప్రాయాన్ని తొలగించాల కోరుతున్నాం ఇలా ఎందుకు కోరుతున్నామంటే ప్రభుత్వం నియమించిన ద్విసభ్యసంఘం ఎవరో చెప్పినట్లు వ్రాసిందేగాని స్వంత బుద్ధితో వాస్తవంగా పరిశీలన చేసి వ్రాయలేదు ఇదినిజమో అబద్ధమో కాని అలాంటి పుకార్లు హైదరాబాదులో వున్నాయి ఈ హైపవర్ కమిషన్ పేస్కేళ్ళను గురించి ప్రభుత్వోద్యోగుల వుద్యోగ నిబంధనలనుగురించి క్షుణ్ణంగా పరిశీలించి ఒక నివేదికను తయారుచేసి ఆ నివేదికను ప్రజా ప్రతినిధులముందు శాసనసభలో చర్చకు పెట్టాలి ఈ హైపవర్ కమిషన్ వేసే విషయంలోనూ మనకనీస కోర్కెలను తీర్చేవిషయంలోనూ ముఖ్యమంత్రికి ఆయన కోర్కెపై ఆగస్టు 20 వరకూ వ్యవధి ఇచ్చాం ఆ 20 వ తేదీని హైదరాబాదులో మనతో సాకల్యంగా చర్చించి తమ ఉద్దేశం మనతోచెపుతామని తొందర పడవద్దని చెప్పారు. మనం అంగీకరించాం అయితే ఈ 20 వ తేదీని మనతో మాట్లాడాలనేది మరచిపోయి ఆయన మద్రాసు తిరుపతి మధుర ప్రయాణాలు పెట్టుకున్నారు. 26 వ తేదీకిగాని హైదరాబాదు రారు.

సెప్టెంబర్ ఉద్యమం

సెప్టెంబరులో ఇంతవరకు మనం కాని ప్రభుత్వంకాని కనీవినీ ఎరుగని కార్యక్రమం తలపెట్టాం ఈ వుద్యమం మహాశక్తిలా రాష్ట్రమంతా ఆవరిస్తుంది ఇందులో అన్ని పక్షాలూ పాల్గొంటాయి ఏపక్షం ఆరంభిస్తుంది? ఎవరు పాల్గొంటారు అన్నది సమస్య కాదు. ఉద్యమం ఎవరు ప్రారంభించినా ప్రజలంతా ప్రభుత్వోద్యోగులంతా పాల్గొంటారు ఈ ఉద్యమం ఒకమహోద్యమంగా పరిణమిస్తుంది దాన్ని అదుపులో పెట్టేశక్తి అటు ప్రభుత్వానికి గాని ఏ ఒక్కనాయకునికిగాని వుండదు దానికి మీరంతా సిద్ధంగావుండాలని ఎటువంటి త్యాగానికైనా వెనుదీయరాదని మీకు చెప్ప దానికే వచ్చాను సెప్టెంబరుఉద్యమంతో గనక మన కష్టాలను తీర్చుకోలేకపోతే మన కష్టాలు తీర్చుకొనే సావకాశం మరోసారి లభించదని విశ్వసించండి

పట్టణ సంఘ కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

స్థానిక ఎన్ జి వోల సంఘం తరఫున శ్రీ శ్రీరాములుగారికి సంఘ కార్యకలాపాల నిమిత్తం 203 రూపాయలు బహూకరించారు.

(వి. వి)

వంట చెరకుగా ఉపయోగపడే త్వరత్వరగా ఎదిగే వృక్షజాతులను పెంపొందించడానికి ప్రణాళిక సంఘం ఒక సాంకేతిక సంఘాన్ని నియమించింది

జమ్మలమడుగులో 1500 మంది ప్రదర్శన

శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ కుండా రామయ్యగార్ల నాయకత్వాన 1700సంతకాలతోవిజ్ఞప్తి సమర్పణ

జమ్మలమడుగు, ఆగస్టు 16

అధిక ధరలకు నిరసనగా కడపజిల్లా జమ్మలమడుగుతాలూకా ప్రజలు పదునైదు వందల మంది శ్రీయుతులు వై ఈశ్వరరెడ్డి (యం పి) కుండా రామయ్య ఎం ఎల్ సి గార్ల నాయకత్వాన డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ఎదుట 10 వ తేదీన ప్రదర్శన చేశారు

ప్రదర్శనానికి ముందు గ్రామమంతా అధిక ధరలు తగ్గాలి ప్రతి వార్డుకు, ప్రతి గ్రామానికి ఒక చౌకడిపో పెట్టాలి పరిబియ్యం ముప్పావలాకు అమ్మాలి ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలి ‘అక్రమ నిల్వలను బయటికి లాగాలి’ అనే నినాదాలతో ఊరేగింపు చేశారు, రాయదార వరానికి నాయకత్వం వహించిన శ్రీ ఈశ్వర రెడ్డి శ్రీ రామయ్య శ్రీ తిరుమల కొండయ్య శ్రీ ఎస్ కొండయ్య గార్లు 1700 మంది సంతకాలు చేసిన విజ్ఞప్తిని డిప్యూటీ కలెక్టర్‌కు అందజేసి దానిలోని విషయాలను వివరించారు.

డిప్యూటీ కలెక్టరు నాయకులతో మాట్లాడిన తర్వాత ప్రజలముందుకు కూడా వచ్చి మీరు అందజేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రికి పంపిస్తానని మీరు అనుభవిస్తున్న కష్టాలను ప్రభుత్వానికి తెలియజేసి మరికొన్ని ఎక్కువ చౌక డిపోలకు సిఫారసు చేస్తానని చెప్పారు.

తర్వాత ప్రజల నుద్దేశించి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు జరిగిన ఆహార యాత్ర నాందీ మాత్రమేననీ ఇక జరగనున్న సత్యాగ్రహోద్యమములో పాల్గొనడానికి తయారు కావాలని పురోద్బోధం చేశారు.

విజయనగరంలో సైకిల్ ఊరేగింపు

విజయనగరంలో ఆహార పదార్థాల అధిక ధరలకు వ్యతిరేకంగా ఆగస్టు 12 వ కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యాన బహిరంగసభ జరిగింది

సభకు ముందు నగర వీధులలో సైకిల్ ఊరేగింపు జరిగింది. ఆహార ధాన్యాల ధరలు తగ్గించాలని చౌక డిపోలు తెరవాలని బ్యాంకు పరిశ్రమను స్వాధీనం చేసుకోవాలని నినాదాలు యిచ్చారు.

బహిరంగసభకు పార్టీ కార్యదర్శి శ్రీ డి మృత్యుంజయరావుగారు అధ్యక్షత వహించారు సభలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జె వి కె వల్లభరావుగారుప్రసంగించారు ప్రస్తుతం దేశంలో ఆహార పరిస్థితిని వివరించి గత 15 సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ చెపుతున్నవే నేటి దేశ ఆహార పరిస్థితికి పరిష్కారమార్గంగా వుంటాయన్నారు

1952లో పంటలు పోయినాయనీ ఆ ప్రణాళిక అంతానికి పరిస్థితి చక్కబడుతుందని అప్పట్లోఅన్నారనీ అదేవిధంగా ప్రతిప్రణాళికలోను చెపుతూనేవున్నారని ఈ సంవత్సరం అధికపంటలు పండినాయని మంత్రులే అంగీకరిస్తూవున్నా దేశంలో మాత్రం కరువుఎందుకు ఎందుకు వచ్చినట్లు? అని ప్రశ్నించారు స్వాతంత్ర్యం వచ్చినది మొదలు నేటివరకు ఆహారమంత్రులుగా వున్న కీ॥శే॥ రాజేంద్రప్రసాద్ మొదలు శ్రీ యస్ కె పాటిల్ వరకు యీ విషయంలో ఏ విధంగా విఫలం చెందుతున్నదీ ఆయన సకారణం తెలిపారు

ఆగస్టు 24 25 26 తేదీల్లో దేశవ్యాప్తంగా జరిగే సత్యాగ్రహ ఉద్యమానికి అన్ని ప్రజా సంస్థలు యితరులు అన్నివిధాలుగా సానుభూతి సహకారాల నందజేసి జయప్రదం చేయాలని కోరారు (వి వి)

గోదావరి ఖనిలో బొగ్గు కార్మికులసభ

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నిర్ణయానుసారం 9 వ తేదీన గోదావరిఖనిలో దాదాపు 1000 మంది స్త్రీ పురుష కార్మికులు ఊరేగింపు జరిపారు చౌక ధాన్యం డిపోలు తెరవాలని కొత్తపద్ధతి అమలు జరపాలని వారు నినాదాలిచ్చారు సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ ఆఫీసునుండి ఏజంటు ఆఫీసుకు ఈ ఊరేగింపు వెళ్ళింది. 20 000 జనాభాగల ఈ పట్టణంలో నేటివరకు చౌక డిపోలు తెరవక పోవటం కార్మికుల పట్ల అశ్రద్ధ చూపటమేననీ సత్వరం ఇతర కాలరీలలో వలె ఇక్కడకూడ చౌక డిపోలు తెరవాలనికోరే ఒక మెమొరాండాన్ని యూనియన్ తరఫున శ్రీయుతులు పర్వతానయ్య మాదిరెడ్డి భాస్కరరావు అమిరిసేని బసవయ్య కే సామ్యూల్‌గార్లు ఏజెంటు శ్రీ సుబ్బయ్యగారికి సమర్పించారు. శ్రీ సుబ్బయ్యగారు పై అధికారులతో సంప్రదించి 16 వ తేదీనాటికి తమ సమాధానం తెలుపుతామన్నారు.

తర్వాత జరిగిన బహిరంగసభలో యూనియన్ కార్యదర్శి శ్రీ మాదిరెడ్డి భాస్కరరావు మాట్లాడారు.

తదుపరి 3.5 గని కార్మికులకుఇన్‌సెంటివ్ బోనసు ఇవ్వాలనీ వెంటనే అంబులెన్సును ఏర్పాటు చేయాలనీ కార్మికులపట్ల నిర్దయగా ప్రవర్తిస్తున్న డాక్టరును వెంటనే బదిలీ చేయాలనీ తీర్మానాలను ఆమోదించారు.

శ్రీ వేంకటేశ్వర నాట్య కళాపరిషత్తు (తిరుపతి) పోటీలలో పాల్గొని చారిత్రాత్మక నాటకం తుమ్మెద మొల్ల కు ప్రథమ బహుమతి పొందిన ఉమాశంకర్ కళామందిర్ (తిరుపతి)వారు

జాతీయ మహాసభ వారిపై ఫ్రంటు అనుచరుల దాడి

స్వతంత్ర దినోత్సవ సందర్భంలో

జమ్మూ ఆగస్టు 17

ఆగస్టు 15 వ తేదీన కాశ్మీర జాతీయ మహాసభ అనుయాయులు జరుపుకుంటున్న ఒక ఉత్సవంపై ప్లెబిసిట్ ఫ్రంటు ముఠాకు చెందిన కొందరు దాడిచేసినట్లు నిన్న యిక్కడకు సమాచారం అందినది

జమ్మూ పట్టణానికి 150 మైళ్ళ దూరంలో వున్న కిస్త్వార్ అనే చోట యిది జరిగింది

జాతీయ మహాసభ కార్యకర్తలు పతాకావిష్కరణ జరుపుకుంటూ వుండగా ఫ్రంట్ అనుచరులు వారిపైబడి దాడి చేశారు పరిస్థితిని అదుపులోకి తేవడానికి ప్రయత్నించిన కొందరు పోలీసులకు కూడా రాళ్ళ దెబ్బలు తగిలాయి

తిరిగి మధ్యాహ్నం జరిగిన మరో వూరేగింపు పైన గూడా వీరు యిదే విధంగా రాళ్ళు రువ్వారు

ఈ దుశ్చర్యలో షేక్ అబ్దుల్లా అనుచరులే ప్రధాన పాత్ర వహించినట్లు చెప్పుకుంటున్నారు

పోలీసులు నిన్నటి వరకు 12 మందిని అరెస్టు చేశారు కిస్త్వార్ ప్రాంత మంతటా పోలీసులు బందోబస్తు యేర్పాటు చేశారు.

బీహార్‌లోని ఖగారియా ప్రాంతంలో వరదబాధితులు

పాట్నా ఆగస్టు 17

బీహార్‌లోని ఖగారియా సబ్ డివిజన్‌లో వరదలవల్ల 4 లక్షలమంది ప్రజలు ఇబ్బందులపాలయ్యారనీ, వేలాది ఎకరాలలోని పంట నీట మునిగిపోయిందనీ ముంగేర్‌జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఠాకూర్ ప్రకటించారు.

జిల్లాలోని అనేక రవాణా మార్గాలు ఇంకా నీట మునిగే వున్నాయనీ పలుచోట్ల వంతెనలు కూలిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

ఖగారియా సబ్-డివిజన్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని 5 వేల మంది పురుషులు స్త్రీలు మొన్న సబ్ డివిజనల్ ఆఫీసరు కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు

కె.యల్. రావు పయనం

న్యూఢిల్లీ ఆగస్టు 17

బీహార్ అస్సాం రాష్ట్రాలలో వరదలకు గురయిన ప్రాంతాలను సందర్శించేందుకు కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె యల్ రావు 21 వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరి వెళుతున్నారు

22 వ తేదీన కోసీ ప్రాజెక్టును చూస్తారు

ఆగస్టు 24 న జలకి ప్రాజెక్టును సందర్శించి అమరునాడు ప్రాజెక్టుబోర్డు సమావేశానికి హాజరవుతారు.

ఆగస్టు 26 న గౌహతివచ్చి ఆ మరునాడు వరద ప్రాంతాలను చూస్తారు

బ్యాంకు ప్రభువులకు హితోపదేశం

త్రిచూర్‌లో ఎ ఎమ్ థామస్ ప్రసంగం

త్రిచూర్ ఆగస్టు 18

దేశంలోని బ్యాంకింగ్ పరిశ్రమ జాతీయ లక్ష్యాన్ని ప్రజాశ్రేయస్సునూ దృష్టిలో పెట్టుకొని పనిచేయ నారంభిస్తే ఆ పరిశ్రమను జాతీయం చేయాలనే డిమాండ్‌కు తావేలేకుండా పోతుందని కేంద్ర రక్షణ ఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ ఎ. ఎమ్ థామస్ నిన్న ఇక్కడ అభిభాషించారు

రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ దామోదర మీనన్‌కూడా యీ సభలో ప్రసంగించారు బ్యాంకులు ప్రజలకు పొదుపు చేయడం అలవర్చాలని దేశాభ్యుదయ కార్యక్రమాలకు ఆర్థిక వనరులను యుక్తోచితంగా సమీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఉమ్మడి మార్కెట్ తో అరబ్బుదేశాల ఆర్థిక సంబంధాలు

ఇరాక్ సూచనకు ఆమోదం

కైరో ఆగస్టు 15

అరబ్బు రాజ్యాలకూ పశ్చిమ యూరప్ ఉమ్మడి మార్కెటు దేశాలకూ మధ్య ఆర్థిక సంబంధాలను దృఢపరిచేదుకు పని చేయడానికి అరబ్ టెక్నికల్ ట్రేడ్ బ్యూరో ను నెలకొల్పాలని ఇరాక్ చేసిన ప్రతిపాదనను అరబ్ లీగ్ ఆర్థిక కౌన్సిలు ఆమోదించింది

ఈ విషయాన్ని లీగ్ ఆర్థిక వ్యవహారాల సహాయ కార్యదర్శి శ్రీ ఆరెఫ్ జహీర్ నేడిక్కడ ప్రకటించారు ఈ బ్యూరోను బ్రెస్సెల్స్‌లో ఏర్పాటు చేయడానికి కూడా అంగీకరించింది ఉమ్మడి మార్కెటు దేశాల ఆర్థికస్థితిని ఈ బ్యూరో జాగ్రత్తగా అధ్యయనం చేస్తుందన్నారు

లెబనాన్ ట్యునీషియా మొరాకో అల్జీరియా సిరియాల ప్రతినిధులు పరిశీలకులుగా జాగ్రత్తగా ఆలోచించి బ్యూరోను నెలకొల్పడానికి కావలసిన సమాచారం సేకరిస్తారన్నారు

అరబ్ ఆర్థిక ఐక్యతా ఒప్పందాన్ని అరబ్బు రాజ్యాలన్నీ త్వరలో ఆమోదించాలనీ ఆ విధంగా వచ్చే సంవత్సరం జనవరి నుంచి అరబ్బు కామన్ మార్కెటు ఏర్పాటుకు సన్నాహాలు చేయాలనీ అరబ్బులీగు కోరింది

దక్షిణ ఆరేబియాలో విముక్తి దళాల పురోగమనం

కైరో ఆగస్టు 16

రాడ్‌ఫాన్ ప్రాంతంలో దక్షిణ అరేబియా విముక్తి సేనలకు బ్రిటిష్ సైనికులకు మధ్య భీకరపోరాటం జరిగిందని అందులో శత్రు సైనికులు 7 మంది చనిపోయారని 13మందికి గాయాలు తగిలినట్లూ జాతీయ విమోచన సంఘటన కార్యాలయం నేడొక ప్రకటన చేసింది

ఈకాల్పుల్లో విమోచన సంఘటనకుచెందిన ఒకసైనికుడు మరణించాడని కూడ ఆ ప్రకటనలో వుంది

ఈ భీకర పోరాటానంతరం బ్రిటిష్ సైనికులు ఉపసంహరించుకున్నారని కొంత సైనిక సామగ్రి విమోచన సైనికులవశం అయిందని ఆ ప్రకటనలో ఉంది

విజయవాడ వర్తక గుమాస్తాల సంఘ అత్యవసర కార్యవర్గ సమావేశం శ్రీ కొల్లి వరప్రసాద్‌గారి అధ్యక్షతన 9 వ సమావేశమైంది నిత్యావసర వస్తువుల ధరలు అధికముగా పెరిగినందున మధ్యతరగతి గుమాస్తాల కొనుగోలుశక్తి పడిపోయినందున వర్తక గుమాస్తాల సంఘ ఆధ్వర్యమున చౌక డిపోను నడుపుకొనుటకు అనుమతిని యిప్పించ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

అమెరికాపై కాంబోడియావిమర్శ

విషపదార్థాలను ప్రయోగించడంపై

నోంపెన్ ఆగస్టు 16

కాంబోడియాభూభాగంపై దక్షిణవియత్‌నాం విమానాలు విష పదార్థాలను వెదజల్లిందని కాంబోడియా చేసిన ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ” జరపాలని ఐరాసలో అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ చేసిన ప్రతిపాదన కొత్త ధిక్కారమని కాంబోడియా నేడువిమర్శించింది

కాంబోడియా దక్షిణవియత్‌నాం సరిహద్దులోని రత్నకిరి రాష్ట్రంపై విష పదార్థాలను వెదజల్లటం వలన దుర్భర బాధను అనుభవించలేక 107 గురు కాంబోడియా రైతులు మరణించారని కాంబోడియా సమాచారశాఖ విడుదల చేసిన ప్రకటన తెలుపుతూంది

మానవజాతికి వ్యతిరేకంగా అమెరికా దక్షిణ వియత్నాంలు తలపెట్టిన ఘోరకృత్యమే ఇదని ఆ ప్రకటన నిశితంగా విమర్శించింది.

పంజాబ్‌లో నీటి మురుగు సమస్య

పరిష్కారానికై కేంద్రం నుండి రు 83 కోట్లు

చండీఘర్ ఆగస్టు 16

పంజాబులో నీటిమురుగు సమస్యనుపరిష్కరించేందుకు కేంద్రప్రభుత్వం 83 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టటానికి సిద్ధపడిందని నీటి మురుగు పథకాలను తనిఖీచేసే నిమిత్తం సాంకేతిక నిపుణుల బృందమొకటి పంజాబ్‌కు రానున్నదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ చెప్పారు.

ఆహార సమస్య పార్టీ రాజకీయాలకు అతీతంగావుండాలని ఆయన అన్నారు

అధికఆహారోత్పత్తిని సాధించేందుకు వ్యవసాయ దారులకు ఇతోధిక సౌకర్యాలు కలుగచేయాలన్నారు మంచి విత్తనాలు సరఫరా చేయటం చౌకధరలకు ఎరువులు అందివ్వటం వ్యవసాయంలో అభివృద్ధిచెందిన పద్ధతులు ప్రవేశపెట్టటం నీటి పారుదల సౌకర్యాలు కలుగచెయ్యటం వెంటనే జరగాలన్నారు తక్కావీ అప్పులను తిరిగి వసూలు చెయ్యటం ఒక ఏడాదిపాటు వాయిదా వేయాలన్నారు తక్కావీ అప్పులను ధన రూపంలోనే గాక వేరే విధంగా కూడా వసూలు చేయవచ్చునని ఆయన అన్నారు

ఇండోర్‌లో కాంగ్రెస్ యం. యల్. ఏ. కు “గాజులు”

ఇండోరు, ఆగస్టు 16

స్థానిక ప్రజల కష్టనిష్టూరాలపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నందుకు నిరసనగా జనసంఘ కార్యకర్తలు ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కాంగ్రెస్ యం యల్ ఏ అయిన శ్రీ అర్ పి శాల్ భవనంముందు అరగంటసేపు ప్రదర్శనజరిపి ‘బురఖా’ను శ్రీ శాల్‌కు అందజేశారు

ప్రజల కష్టాలపట్ల నిర్లక్ష్యం వహించి రాష్ట్ర శాసనసభలో తన నియోజకవర్గ ప్రజల బాధలను వ్యక్తం చేయటంలో అసమర్థతను కనపరచినందుకుగాను శ్రీ అర్ పి శాల్‌కు ‘బురఖా” బండీలు బహూకరించబడ్డాయని జనసంఘం నేడిక్కడ పత్రికా ప్రకటన కావించింది.

పంచదార సిమెంటు ఆహార ధాన్యాల పంపిణీలో అమలు జరుపబడుతున్న అవినీతి పద్ధతులకు అధిక ధరలకు వ్యతిరేకంగా ఈ ఘటనకు ముందుగ జనసంఘం ఊరేగింపు జరిపింది. తదుపరి మొహల్లాలో బహిరంగ సభ జరిగింది సభలో అర్ పి శాల్ రాజీనామా ఇవ్వాలని పట్టణ లో 1000 మంది జనాభాకొక చౌకడిపోను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేయబడ్డాయి

వేతనాలలో భాగంగా కంట్రోలు వస్తువుల సరఫరా

పరిశీలన నిమిత్తం త్రైపాక్షిక సభ జరపాలని కేంద్ర కార్మిక శాఖ యోచన

న్యూఢిల్లీ ఆగస్టు 17

పారిశ్రామిక కార్మికుల వేతనాలలో ఒక భాగంగా పప్పులు పంచదార వస్త్రాలను కంట్రోలు రేట్లకు సరఫరాచేసేవిషయాన్నిపరిశీలించే నిమిత్తం వచ్చే నెలలో త్రైపాక్షిక సమావేశం జరపాలని కేంద్ర కార్మికశాఖ ఆశిస్తూంది.

ఈ సమావేశం లోగడ ఆహార వాణిజ్య శాఖలతో కార్మికశాఖ ఈ విషయమై సంప్రదింపులు జరుపుతుంది ఈ చర్చలదృష్ట్యా ఒక పథకాన్ని తయారుచేసి త్రైపాక్షిక సమావేశానికి సమర్పించుతారు

భారత కార్మిక సభ బెంగుళూరులో ఇటీవల జరిగినప్పుడు ప్రస్తుత అధికధరలదృష్ట్యా జీవితావసర వస్తువులను కంట్రోలు ధరలకు — వేతనాలలో ఒక భాగంగా — సరఫరా చేయాలన్న సూత్రాన్ని అంగీకరించారు

ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి ఒక చట్టాన్ని సంసిద్ధం చేసేదీ లేనిదీ ఇంకా తెలియదు 300 కార్మికులున్న ప్రతి ఫ్యాక్టరీలోను వినిమయదార్ల సహకార సంఘాలను లేదా చౌక డిపోలనుసెలకొల్పాలనే విషయమై చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావించుతూంది ఏదిఏమైనా కంట్రోలు ధరలకు సామగ్రులను సరఫరాచేసే పథకం ఈ వస్తువులు తగినంత పుష్కలంగా లభ్యం కావడం మీదనే ఆధారపడి యుంటుందని అధికారులు భావించుతున్నారట.

రేవు కార్మికుల వేతనాలబోర్డు

త్వరలో నిర్ణయం జరగాలని కార్మిక సంఘాల డిమాండ్

బొంబాయి ఆగస్టు 18

సెప్టెంబరు 15 వరకు పని ప్రారంభించేందుకు వీలుగా వేతనాలబోర్డు నిర్మాణంగురించి చర్చించవలసిన విషయాలపై కేంద్ర ప్రభుత్వం తుదినిర్ణయం త్వరగా చేయాలని అఖిల భారత ట్రాన్సుపోర్టు అండ్ డాక్ వర్కర్సు యూనియన్ వార్షిక సమావేశంలో తీర్మానం చేసింది

యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీ యస్ అర్ కులకర్ణి మరల ఎన్నుకోబడ్డారు

వేతనాలబోర్డుకు తుదిరూపం ఇవ్వటంలో ఆలస్యం జరిగే ఎడల సమాఖ్యకు చెందిన అన్నిశాఖలు ప్రత్యక్ష చర్యకు సిద్ధపడాలని అఖిలభారత పోర్టు అండ్ డాక్ వర్కర్సు ఫెడరేషన్ పిలుపు ఇచ్చింది. సమాఖ్య వేతనాల బోర్డుపై చర్చలు జరిపేందుకు ఢిల్లీలో ఆగస్టు 17 18 తేదీలలో సమావేశం కాబోతూంది.

కుష్ఠువ్యాల
డాక్టరుగారిరాక!
మా డాక్టరుగారగు వైద్యశ్రీ
శ్రీ గ్రంధే రఘురామగుప్తగారు
ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటింతురు
హైద్రాబాద్, కర్నూల్ గుంతకల్లు అనంతపురం హిందూపురం
బళ్ళారి పట్టణములకు రాక

18 8 64 మంగళవారము పగలు 1 గం॥ నుండి 19-8 64 ఉ॥ 11 గం॥ వరకు రూం నెం 17 శంకర్‌షేర్‌హోటల్ అఫ్జల్‌గంజ్ గౌలిగూడాచమన్‌వద్ద హైద్రాబాద్ ఫోను నెం 41817

20-8-64 గురువారము ఉ॥ 9 గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు రవిప్రకాశ్ లాడ్జింగు రైల్వేస్టేషన్‌రోడ్ కర్నూలు

21-8-64 శుక్రవారము ఉ॥ 10 గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు రూం నెం 11 బృందావన్ లాడ్జి కిగర్ టాకీసువద్ద గుంతకల్

22-8-64 శనివారము పగలు 12 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు శాంతినివాస్ రిటైరింగ్ రూమ్సు అనంతపురం

23 8 64 ఆదివారము పగలు 12 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు రూం నెం 11 నంజుండేశ్వర బిల్డింగ్స్ హిందూపురం

30-8 64 ఆదివారము ఉదయం 9 గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు రూం నెం 14 గార్డెన్‌హోటల్ ఆదవాని బస్‌స్టాండ్‌వద్ద బళ్లారి ఫోన్ నెం 286

బొల్లి మేహమచ్చలు మేహపొడలు మేహగ్రంథులు సమస్తవాతములు బోధలు పిచ్చి మూర్ఛ ఉబ్బసము టి బి చక్కెరవ్యాధి (డయాబెటిస్) నరముల బలహీనత పరిణామశూలలు (కడుపు నొప్పులు) సన్నపాటివారు లావగుటకు లావుపాటివారు సన్నపడుటకు పయోరియా (పండ్లలో చీము రక్తము కారుట) సమస్త మొండివ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును

సూచన: డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే సప్లయిచేయబడదు ఔషధమునకై పూర్తిపైకము ముందుగా చెల్లించిన వారిపేరు రిజిష్టరు చేసుకొని వరుససంఖ్యలో ఔషధము పంపెదము

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు 5/ లు
పాత రోగులకు సలహా ఉచితము

గమనిక: ఔషధములు తీసుకొనగోరువారు డాక్టరుగారికి పూర్తిపైకంచెల్లించి తీసుకోవచ్చును ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు 20 లు అడ్వాన్సుగ చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి పి గా పంపబడును ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసుతీసుకోబడవు తీసికొన్న అడ్వాన్సులు వాపసు ఇవ్వబడవు

ఫోన్ నెం 22
టెలిగ్రామ్స్ “శెవిన్”
మార్కాపురం,
కర్నూలు జిల్లా (ఏ పి)

ఇట్లు,
మేనేజర్
అమరజ్యోతి ప్రొడక్ట్సు
పి బి నెం 28



Living Ideas of SOCIALISM

FUNDAMENTALS OF MARXISM LENINISM
An useful educational aid noted for its simplicity and scientific and methodological comprehension
Cloth bound pp 735 Rs. 2.45

HISTORY OF THE COMMUNIST PARTY OF THE SOVIET UNION
This new and enlarged edition gives a concise outline of the history of the Communist Party of the Soviet Union which has achieved epoch making victories in the construction of socialism
pp 763 Rs 3 19

MARXIST PHILOSOPHY —V Afanasyev
In addition to a discourse on the principal question of all philosophies, this study discusses in particular the problems of dialectical and historical materialism This popular outline is an indispensible aid to the study of philosophy
pp 393 Rs 1 75

FUNDAMENTALS OF POLITICAL ECONOMY —P Nikitin
This long awaited popular text book is a very useful aid to the study of political economy
pp 403 Rs 1 75

POSTAGE EXTRA
Order from your bookseller or from

Visalaandhra PublishingHouse MachavaramPost, Vijayawada 4
Visalaandhra Book House Sultan Bazar Hyderabad
New Century Book House (P) Ltd
6 Nallathambi chetty Street Mount Road Madras 2.
Show Room 6/30 Mount Road, Madras 2.
New Century Book House (P) Ltd
19/43 Big Bazar Street Coimbatore
New Century Book House, 10 West Tower Street Madurai
New Century Book House Singartope Tiruchirapalli 8

Admark-64

రేడియో

గురువారం, ఆగస్టు 20
శక 1886 శ్రావణ 29

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం. ప్రసార విశేషాలు: 6-40 ఆం. వా: 6-45 తరంగాలు: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 చతురంగం: 8-00 ఆం వా: 8-15 ప్రాంతీయ 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12 30 హై రిలే 1 00 క్లారినెట్ 1-30 లలిత సంగీతం: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గోన గన్నారెడ్డి బుర్రకథ: 7-00 తె వా 7-15 గ్రామస్థులకు: 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 రాగం తానం, పల్లవి - మ రిలే: 8-30 రేడియో న్యూస్‌రీల్ - ఢి రిలే: 8-40 లలిత సంగీతం 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం వా 9-15 ఆంగ్లమున: 9-20 విరామ సంగీతం: 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం-తెలుగు ము రిలే: 10 30 ఆం వా: 10 35 సమాప్తి
జన గణ మన

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా: 6-45 వి రిలే: 6-55 సూక్తిముక్తావళి: 7-0 తె వా: 7-15 సంకీర్తనం 7-30 వాద్య సంగీతం 7-45 సంగీత శిక్షణ: 8-00 ఆం. వా: 8-15 వి. వరి: 8-30 వి వరి: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: రంగస్థల కార్యక్రమం - కదంబ కార్యక్రమం: 1-00 ఫిలిం ఉర్దూ: 1-30 చిత్రసీమ: 1-40 హిం. వా: 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన మగమ్ సంగీత్: 2-10 ఉ వా 2-20 సప్త గంధర్వ 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హై వి. వరి: 7-45 రాగం తానం పల్లవి - మ రిలే 8-30 రేడియో న్యూస్‌రీల్ - ఢి రిలే 8-40 విరామసంగీతం 8-45 వి. ఎస్. పట్వర్ధన్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం వా 9 15 ఉ వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం- మ. రిలే: 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265 1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)
సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89 42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6 30 హై ఎ.వరి: 7 45 సమాప్తి
49 02 మీ (6120 కిలోసై)
6-00 హై ఎ. వరి: 9-00 సమాప్తి.
42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12 30 హై ఎ. వరి: 1-00 ఉ మీనాక్షి: 1-30 హై ఎ. వరి: 2-10 ఉ మీనాక్షి: 2 30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై ఎ. వరి: 7-30 వ్యవసాయోత్పత్తి - అభివృద్ధి ప్రత్తి పంట హెచ్చు చేయుట - ప్రసంగం: 7-45 హై ఎ. వరి: 8-30 వి అండయ్య: 8 55 హై ఎ వరి 9-15 చెప్పుకోతగ్గ వార్తలు: 9 30 హై ఎ. వరి: 10-35 సమాప్తి.
జన గణ మన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

6-40 ఆం. వా: 6-45 మంగళగానం: 7-00 తె వా 7-15 సంగీత మంజరి 7-30 వయొలిన్ 8 00 ఆం. వా: 8-15 సమాప్తి

211 3 మీ 1420 కిలోసై
41 90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం 12-00 కార్మికుల కార్యక్రమం: 12-30 మూడు పాఠశాలలకు: 1 00 ముదిగొండాన్ ఆర్ వి రాజేశ్వరి 1-30 ఆం వా 1-40 గీతమంజరి: 1-50 తె వా 2-00 మధుర గీతం: 2-10 ఉన్నత పాఠశాలలకు 2 40 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 ఆం. వా 6-05 మ ఎ. వరి: 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6 30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 వయొలిన్: 7-00 తె. వా 7-15 వీణ - క్లారినెట్: విలయ విద్వాంసులు 7-30 ముదిగొండాన్ ఆర్ వి రాజేశ్వరి 7-45 రాగం తానం, పల్లవి-ఢి రి 8-30 శ్రోతలు కోరిన పాటలు: 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా 9-15 ఆంగ్లమున 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం - తెలుగు: 10-30 సమాప్తి - జన గణ మన

నందిగామ తాలూకాలో కరువు పరిస్థితులు

ప్రభుత్వ ఋణాలవసూలును ఆపివేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కోదండరామయ్య విజ్ఞప్తి

నందిగామ ఆగస్టు 16

కృష్ణాజిల్లా నందిగామతాలూకాలో కరువు పరిస్థితులేర్పడియున్న దృష్ట్యా ప్రభుత్వ ఋణాల వసూళ్ళను వాయిదా వేయాలని కోరుతూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ పి కోదండ రామయ్యగారొక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

వారి ప్రకటనలో యిలా వుంది:

నందిగామ తాలూకా ప్రధానంగా మెట్ట ప్రాంతం ఇక్కడ ముఖ్యంగా వా పారవంట వర్జినియా పొగాకు గత సంవత్సరం పంట సరిగా లేకపోవడం ధర బాగా పడిపోవడం సరుకు బాగా విడుదల కాకపోవడం అమ్మిన సరుకుకు యిప్పటికీ పూర్తిగా రైతులకు డబ్బు ముట్టకపోవడం మూలంగా రైతుల ఆర్థిక పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయాయి

ఇదే సందర్భంలో యీ సంవత్సరం యిప్పటివరకుచెప్పుకోతగిన వర్షాలులేవు పునాస పంటలు పండలేదు వేసిన కొద్దిపాటి మెరుకనగ పెసర వర్షాభావంవలన నష్టపడి పోయింది

చెరువుల క్రింద సాగు అయ్యే వేల ఎకరాల మాగాణిలో యింతవరకు నాట్లు వేయలేదు వర్షాలు పడుతాయనే ఆశకూడ సన్నగిల్లి రైతులు విపరీత ఆందోళనకు గురి అవుతున్నారు

నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగి వ్యవసాయ కూలీలు పేదరైతాంగం విపరీతబాధలకు గురిఅవుతున్నారు. బస్తాధాన్యం అక్కడక్కడ రు 38 లు బస్తా జొన్నలు రు 55 లు అమ్ముతున్నాయి రైతాంగం చేతిలో పుష్కలంగా ధాన్యంలేదు పునాసగాని వచ్చేసంవత్సరం చెరువుల క్రింద మాగాణి భూముల్లో వరిపంట పండుతుందనేఆశ యిప్పటికి ఏమీ కన్పించడం లేదు అందుచేత రైతాంగం పనులు చేయించలేని పరిస్థితి ఏర్పడింది వ్యవసాయ కార్మికులకు పనులు లేవు కొద్దిపాటిగా దొరికిన ధర పడిపోయింది

ఈ పరిస్థితుల్లో చౌక డిపోలు స్థాపించి రైతాంగానికి అప్పులివ్వడం వ్యవసాయ కార్మికులకుపనులు కల్పించడం మొదలయినచర్యలు ప్రభుత్వం తీసుకొంటుందని ప్రజలు ఆశిస్తూవుంటే ప్రభుత్వం మాత్రం యీక్లిష్ట సమయంలో తన అధికార బృందాన్ని మొత్తాన్ని గ్రామాలకు పెళ్ళి 4 % లోను వసూలు చేయమని ఒత్తిడిచేస్తున్నది రివిన్యూ అధికారులు బి డి వోలు తదితరులు పెట్టుతున్న ఒత్తిడికి రైతాంగం విపరీతంగా ఆందోళన చెందుతున్నది

వాస్తవ పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే ప్రజలకు యితర సదుపాయాలు కల్పించక పోయినా సంతోషం కాని 4% లోను వసూళ్ళను తక్షణం ఆపు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను"

భువనగిరిలో నాసిరకం బియ్యం

సిండికేట్ చర్యకు తాశీల్దార్ కినుక

భువనగిరి ఆగస్టు 16

భువనగిరి తాశీల్దార్ ఈ నెల 12 వ తేదీన సిండికేట్ చిల్లర బియ్యం అమ్మకం దుకాణాలను పరిశీలించుటకొరకు విజిలెన్స్ కమిటీ సభ్యులతో వెళ్లి వాటిలో అమ్ముతున్న ముతక బియ్యాన్ని చూసి విస్తుపోయారు

ఈ బియ్యంలో నూకలు మెరికలు యర్ర వేడు కలిసి తినడానికి అనువుగా లేకపోయినందున తహసీల్దారు ఆగ్రహపడ్డారు ఈ బియ్యం అమ్మినట్టయితే మీ లైసెన్సులు రద్దుచేస్తానని హెచ్చరించారు. సిండికేట్‌వారు మీకు యీ విధమయిన బియ్యాన్ని యిచ్చినట్టయితే వెంటనే తనకు తెలుపవలసిందిగా వర్తకులను ఆదేశించారు

మంచి బియ్యాన్ని సిండికేట్‌వారు ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేస్తూ నూక మట్టి కలిపిన బియ్యాన్ని స్థానిక ప్రజలకు అమ్ముతున్నారు

జగ్గయ్యపేటలో ధరల పెరుగుదల

జగయ్యపేట ఆగస్టు 15

జగయ్యపేటలో ప్రభుత్వం నిర్ణయించిన విధముగా అక్కుళ్ళను రు 64 ల చొప్పున బిల్లు వ్రాస్తూ రు 70 ల చొప్పున డబ్బుతీసుకొంటున్నారు. హోల్‌సేల్ వర్తకులు రిటైల్ వర్తకులు కిలో 72 పైసల చొప్పున అమ్మాలంటే భయపడుచున్నారు ప్రభుత్వమే రు 56 ల ధరను రు 64 లకు పెంచింది ప్రజలకు చౌక ధరలకు బియ్యము లభ్యము కావందున చాల యిబ్బందిపడుచున్నారు తహశీల్దారుగారు 32 చౌక డిపోలు పెట్టవలెనని ప్రభుత్వానికి తెలిపినట్లు తెలియుచున్నది. (వి వి)

విజయనగరంలో బియ్యం నిల్వలు

విజయనగరం ఆగస్టు 15

విజయనగరంలో ఆగస్టు 1 వ తేదీనాటికి 11 వేల బస్తాలు బియ్యం నిలవవుండగా అవి 10వ తేదీనాటికి 5 వేల బస్తాలు మాత్రమే నిలవవున్నవని తెలిసింది. 11 వ తేదీన పోలీసు అధికారులు బియ్యం వర్తకులకు ప్రస్తుతం వున్న నిల్వల్లో 4 వ వంతు సరుకును వుంచివేసి మిగిలిన సరుకును అమ్ముకోవలసినదిగా ఆదేశించినట్లు ఆ నాల్గవవంతు సరుకును పోలీసు అధికారుల సమక్షంలో అమ్మకంచేయిస్తారని తెలుస్తున్నది (వి వి)

విజయనగరం ఆగస్టు 12

విజయనగరంలో వున్న సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సువారు అమోనియా సల్ఫేటు బస్తాలు కావలసిన ప్రతివారు ఎంతోకాలంగా అమ్మకుండా నిలవ వున్న బస్తాలను బలవంతంగా అమ్ముతున్నారు బస్తాలు తీసుకో నిరాకరించే వారికి అమోనియా లేదని అంటున్నారని గత్యంతరంలేక బస్తాలతో కలిసి ఎరువుకొంటున్నారని రూఢిగా తెలుస్తూ యున్నది (వి. వి.)

వియత్నాంలో అమెరికా జోక్యంపై ఖండన

30 మంది పంచాయతీల, సొసైటీల అధ్యక్షుల తంతులు

అనంతపురం ఆగస్టు 16

ఉత్తర వియత్నాంలో అమెరికా జోక్యాన్ని అరికట్టవలసినదిగా కోరుతూ దాదాపు 30 మంది పంచాయతీ ప్రెసిడెంట్లు కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్లు మొదలగువారు, భారత ప్రధానమంత్రికి సోవియట్ రాయబార కార్యాలయానికి అమెరికా రాయబార కార్యాలయానికి టెలిగ్రాము లిచ్చారు ఆంధ్రప్రదేశ్ శాంతిసంఘ అధ్యక్షుడు శ్రీ టి లక్ష్మీనారాయణరెడ్డిగారు యిందుకుకృషిచేశారు

టెలిగ్రాములు పంపినవారిపేర్లు: శ్రీయుతులు ని ముత్యాలప్ప టి మల్లిరెడ్డి వి ఓబిరెడ్డి టి బాలిరెడ్డి యల్ వెంకటస్వామి యం వెంకటసుబ్బయ్య పి రంగారెడ్డి యస్ నారాయణరెడ్డి కె ఆదినారాయణ, సి బయపరెడ్డి యస్ లక్ష్మన్న యస్ నారాయణరెడ్డి బి హొన్నూరప్ప యం వెంకటేశు ఎ నారాయణరెడ్డి డి వెంకటరెడ్డి కె సి నారాయణరెడ్డి ఎ నారాయణశెట్టి యస్ ప్రభాకరరెడ్డి గొంచి కొండప్ప యస్ నరసింహారెడ్డి కె వి చౌదరి యస్ లక్ష్మయ్య జె నారపరెడ్డి పి సత్యనారాయణగుప్త మొదలగువారు పంపించారు.

భీమవరం బస్టాండ్ మార్పు

భీమవరం ఆగస్టు 14

భీమవరంలో ప్రస్తుతమున్న చోటనుండి బస్టాండును మార్చి పట్టణానికి 2½ మైళ్ళ దూరంలో ప్రస్తుతం డిపో ఉన్న చోటికి మార్చుతారని అనుకుంటున్నారు దీనివల్ల పట్టణ ప్రజానీకానికి చాలా ఇబ్బంది కల్గటమే గాక చుట్టుపట్ల గ్రామాల ప్రజలకు కూడా చాలా నష్టం కల్గుతుంది వెంటనే ఆర్ టి ఎ అధికారులు కలజేసుకొని ప్రస్తుతమున్న చోటనుండి బస్‌స్టాండ్‌ను మార్చకుండా చూడవలసి వుందని యిక్కడ గట్టిగా అభిప్రాయపడుతున్నారు.

ఇటు ఐక్కరం అవ్వలపాలెం మొదలైన రైలుమార్గంలేని గ్రామాలకు ఇటుయండిగండి శేకవరం గరగపర్రు మొదలగు గ్రామాలవారికి అసలు ఏ విధమైన రవాణా సదుపాయాలు లేని కొమరాడ అణాకోడేరు గొల్లవానితిప్ప దిరుసుమర్రు నాగిడిపాలెం మొదలగు గ్రామాలవారికి ప్రస్తుత బస్టాండ్ చాలా అనుకూలంగా వున్నది ప్రస్తుతం ఉన్న చోటునుండి మార్చితే చిన్న చిన్న వ్యాపారస్తుల ముఖ్యంగా పల్లె గ్రామాల చేపల వ్యాపారం దెబ్బతింటుంది బస్‌స్టాండ్ మార్చినట్లయిన 2½ మైళ్ల సామాను బుట్టలు మొదలగు వాటితో వెళ్ళడం బస్‌లు లేకపోతే వారికి రైలుకూడా అందుబాటులో లేకపోవడం జరుగుతుంది

ఇక మున్సిపాలిటీ ప్రజలయొక్క అవసరాలపట్ల చాలా నిర్లక్ష్యం వహిస్తున్నది ప్రజలు అందరికి అందుబాటులోనున్న బస్‌స్టాండును మార్చుతుంటే తనకు ఏమీ పట్టనట్టుగా చూస్తూ ఊరుకున్నది కనీసం అభ్యంతరంకూడా చెపినట్టుగా లేదు

ఇప్పుడువున్న స్టాండుకు 100 150 గజాల దూరంలో బ్రహ్మాండమైన రైల్వే స్టేషన్ రు 3½ లక్షలతో కట్టినారు. ముందు ముందు నిడదవోలు విజయవాడ నర్సాపురం విజయవాడ మొదలగు లైనులకు ఈ స్టేషన్ కేంద్రం అవుతుంది ఏ విధ గా చూచినా ఇప్పుడుఉన్న స్టాండ్ మార్చుట తగదని అనుకుటున్నారు (వి వి)

ఈనెల 19 20 తేదీలలో జరుగనున్న గుంటూరుజిల్లా యువజన మహాసభకు కరాలపాడు గ్రామములనుండి పదిమంది ప్రతినిధులను పంపుటకు నిర్ణయించబడింది



పనివారలకు ప్రభుత్వ ఇన్సూరెన్సు వైద్యశాల (ఇ యస్ ఐ సి)లో ఇన్‌జక్షన్ ఇస్తున్న దృశ్యం

మంగళగిరి హోటల్ కార్మికుల కడగండ్లు

లేబర్ యిన్‌స్పెక్టర్ నిర్లక్ష్యం

మంగళగిరి ఆగస్టు 16

మంగళగిరి బజారులో గల శ్రీ రామాకేఫ్ యజమాని వచ్చేనెల 6 వ తేదీ నుండి తమ హోటల్ మూసివేస్తున్నట్లు యీ నెల 6 వ తేదీన నోటీసు యిచ్చారు హోటల్ పనివారి సంఖ్య మొత్తం 16 కాగా 5 గురికి మాత్రమే యీ నోటీసు యిచ్చారు. మిగతావారి పేర్లు మస్టర్లో లేవు ఈ పరిస్థితి స్థానిక లేబర్ యిన్‌స్పెక్టరు కృషికి వదిలే వుండే కాని వచ్చినా ఫలితం లేకపోయింది ఈ హోటల్‌లో పని చేస్తున్న యూనియన్ ఉపాధ్యక్షుడు సరుకు మాస్టరు అయిన శ్రీ వి కుప్పుస్వామి అయ్యర్‌ను జూన్‌లో అక్రమంగా తొలగించారు ఆయన నిరసన వ్రతం ప్రారంభించగా యూనియన్‌తో రాజీపడి ఆయనను పనిలోకి తీసుకున్నారు.

ఈ హోటల్‌లో రోజు రు 300 ల వరకు వ్యాపారం సాగుతున్నది అయినా హోటల్‌ను మూసివేసే కొత్తవారికో పనిచేయించాలనే దురుద్దేశంతోనే యజమాని యీ ఎత్తుగడ ఎన్నినటు కనిపిస్తున్నది కార్మికులకు చట్టం ప్రకారం ఆపదు జరగవలసిన రికార్డులను యిన్‌స్పెక్టరు కొత్తగా శ్రద్ధ తీసుకోవడంలేదు

రామా విలాస్‌లో సూర్యనారాయణ అనేవారి విషయంలోకూడా యించుమించుగా యీ తంతు జరిగింది.

భాగ్యలక్ష్మి కేఫ్ అనే మరో హోటల్‌లో కూడా రు 100 లు యివ్వవలసిన సరుకు మాస్టర్‌కు 75 రూపాయలే యిస్తున్నా.

ఇన్‌స్పెక్టర్ అందుబాటుకొని హోటల్ యజమానుల కార్మికులను బాధిస్తున్నారు

ఈ పరిస్థితిపట్ల కార్మికులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని పై అధికారు లీ విషయమై దర్యాప్తు జరిపించాలని హోటల్‌వర్కర్సు యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ చిట్టూరి బ్రహ్మానందం విజ్ఞప్తి చేస్తున్నారు. (వి వి.)

విజయవాడ

విజయవాడ ఎస్ కె పి వి వి హిందూ హైస్కూలు విద్యార్థి సంఘపు ఎన్నికలలో శ్రీ పి శ్రీనివాసరావు అధ్యక్షుడుగాను శ్రీ కె చంద్రశేఖరరావు కార్యదర్శిగాను శ్రీ పి అప్పారావు సాంస్కృతిక కార్యదర్శిగాను శ్రీ ఎస్ వి సాంబశివరావు ఉపన్యాసముల కార్యదర్శిగాను ఎన్నుకొనబడినారు.

లేబరుకోర్టు తీర్పుకు మైకా ఫ్యాక్టరీ తిరస్కారం

గూడూరు ఆగస్టు 12

నెల్లూరుజిల్లా గూడూరు సమీపములోగల గోగినేనిపురంలో పనిచేస్తూ వచ్చిన మీనాక్షి సుందరం మైకాగనులలో తక్కువ జీతాలు యిస్తూ ఎక్కువ వ్రాయించుకోవటం జరుగుతూ వచ్చింది అడిగినవారిని నిర్లక్ష్యంగా నిలిపివేయడం దౌర్జన్యంగా కొట్టడం కూడా వచ్చింది ఆంధ్రప్రదేశ్ మైకా వర్కర్సు యూనియన్ జోక్యం కలిగించుకోవడంతో జీతాలు సక్రమముగా యిస్తూవచ్చారు

1963 మేలో శ్రీమతి టక్కెటి యశోదమ్మ తనతో వ్రాయించుకొన్న ప్రకారం జీతం యివ్వమని అడిగినందుకు కొట్టి తరిమివేశారు గుంటూరు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కన్సిలేషన్ జరిపిన ఫలితంగా పనిలో చేర్చుకుంటామని అగ్రిమెంటు వ్రాసియిచ్చారు కాని మరల 4 రోజులు గడవక ముందే ఆమెను పనినుంచి తొలగించారు ఈ కేసు గుంటూరు లేబరు కోర్టులో విచారణ జరిగింది శ్రీమతి యశోదమ్మను తక్షణమే తిరిగి నియామకం జరిపి గడిచిన మాసాలకు జీతం చెల్లిస్తూ వెంటనే పనిలో చేర్చుకోమన్నారు ఆ మేరకు 1964 జూన్ 10 వ తేదీన పనిలో చేర్చుకున్నారు కాని ఆరోజు వరకు 10½ మాసాల జీతం రు 434-75 ను పై చెల్లించకుండ కాలయాపనచేస్తూవచ్చారు కనీసం పనిలో చేర్చుకున్న రోజులకు కూడా జూన్ జూలై మాసాల జీతంకూడా చెల్లించకుండా నిలిపి వేస్తున్నామని నోటీసు యిస్తూ ఆగస్టు 6 వ తారీఖున తిరిగి పనిలో నుండి నిలిపివేశారు (వి వి)

విజయవాడ

విజయవాడ రైల్వే పనివారి సంఘం జనరల్ బాడీ ఈ నెల 12 వ తేదీన శ్రీ పి. వి. దశరథరావుగారి అధ్యక్షతన జరిగింది రైల్వే పనివారికి బోనసు చౌక డిపోలు ప్రత్యేకమైన పేబోర్డు కోరుతూ తీర్మానాలు చేశారు విజయవాడను 'బి' తరగతి నగరంగా ప్రకటించాలని ఆఫీసు పనిగంటలలో మాదిరిగా 6 గంటలకు తగ్గించాలని శనివారం విధిని శనివారం సెలవుగా ఇవ్వాలనికోరారు

తర్వాత శ్రీ జి ఎల్ నరసింహం ఎమ్ ఎస్ దశరథరావుగారు అధ్యక్ష కార్యదర్శులుగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

లేఖలు

పాఠ్య పుస్తకాలు పాఠ్యాంశములు

ఆర్యా,

ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ప్రచురించడం ప్రారంభించిన తరువాత విద్యార్థులు ఎన్నో విధాలా నష్ట కష్టాంపాలగుచున్నారు ప్రయివేటు కంపెనీలవారు ఇస్తున్న ధరల కంటే నీటి ధరలు ఎక్కువ పుస్తకాలు ఆలస్యంగా లభిస్తున్నవి ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభించి రెండునెలలయినప్పటికి 6 వ తరగతి సోషల్ స్టడీ పుస్తకము యింతవరకు ప్రచురించలేదని అంటున్నారు అంతేకాదు వాటి విషయాలు ఉపాధ్యాయులకు కూడా తెలియదట! కొన్ని పుస్తకములు మాత్రము ప్రచురించబడి అమ్మకము కూడ జరుగుచున్నది. కాని అవికూడా చాలామందికి లభింపలేదు

6 వ తరగతి పాఠ్యపుస్తకములు చూచిన అవి 6 వ తరగతి పాఠ్య పుస్తకాలుగా లేవు వాటిని చూచినవారు మొదట ఇవి IV V లేక VI ఫారాల పాఠ్య పుస్తకములేమోనని అనుకొంటారు అవి చాలా హెచ్చుస్థాయిలో వున్నవి

అంతకఠినమైన పాఠ్యాంశములను 6 వ తరగతి విద్యార్థులకు బోధపరచుట అనేది విచారణీయమైన అంశం.

దీనితోపాటు వీటినిబోధించేఉపాధ్యాయుల పరిస్థితులు ఏమీ బాగుండడంలేదు చాలీచాలని వేళకురాని జీతాలతో ఇంత నీరసమైనపాఠ్యాంశములను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వారి పరిస్థితులలో ఎలాబోధించగలరు?

ప్రభుత్వం సకాలములో పుస్తకాలు దొరికేటట్లూ విలువైన తరగతు పాఠ్యాంశములు సరళంగా వుండేటట్లు ఉపాధ్యాయుల స్థితిగతులు మెరుగయ్యేటట్లు చూడవలసి వుంది

ఇట్లు
కుమారి వి కె నిర్మలాదేవి
భీమలవాగుపల్లె

ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమ సిబ్బంది జీతభత్యాలు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డువారి ఆధ్వర్యం క్రిందకు పరిపాలనా యంత్రాంగం వచ్చినప్పటి నుండి జీతములు సరిగా అందటంలేదు ఈ విషయమై ఉన్నతాధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసుకున్నప్పటికి చెవిటివాని ముందు శంఖం వూదినట్లు అయింది

గాంధీజీ ఆశయాసద్సాల సఫలతకై యీ సంస్థ నిర్మింపబడింది అటువంటి యీ సంస్థ కార్యకర్తల ఆకలిబాధలను విస్మరించడం శోచనీయంకాదా?

ఇట్లు
ఒక కార్యకర్త

విద్యుచ్ఛక్తి కొరకు తీసుకొన్న ఋణం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1963 సెప్టెంబరులో విద్యుచ్ఛక్తి నిమిత్తమై 8 కోట్ల రూపాయలు రైతుల నుండి ఋణం తీసింది

ఇంతకు పూర్వమే విద్యుచ్ఛక్తి లైను వేయబడి రైతులకు అవసరముగా బావులకు లైను విస్తరింపచేయవలసిన అగ్రామంనుండి 8 వేల రూపాయలు క్రొత్తగా అంతకు పూర్వం విద్యుచ్ఛక్తి లైను లేని గ్రామమై లైను వేయవలసివున్న గ్రామమైతే 6 వేల రూపాయలు ఋణం యిచ్చినట్లయితే రైతుల వ్యవసాయఅవసరములకుగాను 1964మార్చిలో విద్యుచ్ఛక్తి మంజూరు చేయించుతామని రైతులకు జిల్లా కలెక్టర్ హామీయిచ్చి, లోన్ సేకరించవలసి దిగా తహశీల్దారులకు లెటరు ద్వారా తెలియచేసినారు కలెక్టరు లేఖనాధారం చేసుకొని హుజూరు నగరు తహశీలుదారు గ్రామాలలో రైతులకు హామీ యిచ్చినందున గడువులోపల చిల్కూరునుండి దావులకు విద్యుచ్ఛక్తి అవసరమున్న రైతులు తలకు వంద రూపాయల చొప్పున 3 వేల ప్రభుత్వం ఖజానాలో కట్టినారు ఈ విధముగానే మఠంపల్లి మునగాల జగన్నాధపురం గ్రామాలనుండి కూడా జమచేసినారు మొత్తం తాలూకా కోటా 30 వేల రూపాయలు కట్టారు చిల్కూరు నుండి విద్యుచ్ఛక్తి నిమిత్తమై మొత్తం 47 దావులకు దరఖాస్తులు పెట్టుకొన్నారు డిపార్టు మెంటువారు సర్వేచేసి ఎస్టిమేట్లుకూడా వేశారు

కాని లోన్ తీసుకొని సంవత్సరం కావస్తున్నా యింతవరకు విద్యుచ్ఛక్తి మంజూర్ చేయబడలేదు చిల్కూరుకు విద్యుచ్ఛక్తి యివ్వాలని వెంటనే నల్లగొండ జిల్లా కలెక్టరు సిఫార్సు కూడా చేశారు ఎస్టిమేట్లు యస్ ఇ ఆఫీసుకు పోయినట్లుగా కూడా చాలాకాలం క్రిందటనే తెలిసింది అయినా ఎస్టిమేషన్ మంజూరు అయినట్లుగా యింతవరకు తెలియరావడం లేదు సామాన్య రైతాంగం ఆశతో అప్పులుతెచ్చి లోన్‌కట్టారు.

కావున ఈ సంవత్సరమైనా వెంటనే విద్యుచ్ఛక్తిని మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అలాగే వెంటనే స్కీమును పరిశీలనచేసి విద్యుచ్ఛక్తి బోర్డుపై రైతాంగానికి విశ్వాసం కలుగునట్లు చూడవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను ఇట్లు

డి నారాయణరావు

పెద్దాపురం తాలూకాలో స్వర్ణకారులకిచ్చిన సాయం

ఆర్యా,

7-8 64 తేదీ 'విశాలాంధ్ర'లో కాకాదిర్తుల గంగాధరరావుగారు తమ సంపాదక లేఖలో స్వర్ణశిల్ప పారిశ్రామిక సంఘం స్వర్ణకారులకు ప్రాతినిధ్యం వహించుటలేదనీ ఆ సంఘం స్వర్ణకారుల కానివారికి, స్వర్ణకారులు అని ప్రభుత్వముతో అప్పులుమంజూరు చేయిస్తున్నారు. అని ఆరోపించినారు

వీరికి పెద్దాపురం మెయిన్ రోడ్‌లో బంగారపు షాపువున్నది ఒక ఇల్లు వున్నది పూరిలో పెద్ద స్వర్ణకారుడుక్రింద లెక్క. వారి తమ్ముడికి జీతములేకుండా చేయించుకొన్నారు కాని జి ఓ వృత్తికోల్పోయిన స్వర్ణకారుల బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్యం కల్పించింది కాని ధనవంతుల బిడ్డలకుకాదు జి ఓ పాలుకు 1500 రూపాయలు ఆదాయం మించని స్వర్ణశిల్పుల బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్యం కల్పించింది.

స్వర్ణశిల్ప పారిశ్రామిక సంఘం 1962 అక్టోబరులో రిజిష్టరు పొంది అఖిల భారత స్థాయిలో యేర్పాటు చేయబడింది అప్పటినుండికూడా సంఘం స్వర్ణకారుల సమస్యల గురించి తెలుసుకుంటూనే యున్నది. 1963 జనవరిలో బంగారు కంట్రోలు నిబంధనలు వచ్చిన తరవాత వృత్తి కోల్పోయిన స్వర్ణకారులకు పునరావాస సౌకర్యములు ఏర్పాటు చేయుటకు ఈ సంఘం ప్రభుత్వం వారితో సంప్రదించి ఒక కార్యక్రమమును చేపట్టిది ప్రభుత్వంవారు వృత్తికోల్పోయిన వారికి స్త్రీలు అయితే కుటుంబమునకు ఒక కుట్టుమిషను ఇచ్చుటకు పురుషులయితే కుటుంబమునకు రు 500 నగదు రూపములో అప్పులు ఇచ్చుటకు ఏర్పాటుచేసినారు ఇందుకు అర్హులు ఎవరో తెలుసుకొనుటకు ప్రభుత్వం వారు జిల్లాస్థాయిలో పునరావాస కమిటీని ఏర్పాటుచేసినారు. ఈ కమిటీకి స్వర్ణశిల్ప పారిశ్రామిక సంఘం ద్వారా పెద్దాపురం పట్టణం మరియు తాలూకానుండి వృత్తి కోల్పోయినవారు సుమారు 150 కుటుంబాల వారు దరఖాస్తు పెట్టియున్నారు.

పునరావాస కమిటీ సిఫార్సు ననుసరించి రాష్ట్ర స్వర్ణశిల్పుల పునరావాస కమిటీసభ్యులు శ్రీ డి యస్ ప్రకాశరావు పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు 24-3-64 పెద్దాపురం వచ్చి దరఖాస్తుదారులను సమావేశపరచి ముందుగా 17 కుటుంబాలను ఎన్నిక చేసినారు అందులో 12 కుటుంబాలవారికి 10-4 64 న రు 500లు చొప్పున స్త్రీలు యాజమాన్యం వహిస్తున్న 5 కుటుంబాలకి ఒక్కొక్క కుట్టుమిషను మంజూరు చేశారు. 30-4-64 తేదీని అయిన మంజూరు రొఖ్ఖము 5-7-64 తేదీని కుట్టుమిషనులు జిల్లా పరిషత్ ఆఫీసులో ఇచ్చినారు

స్వర్ణ శిల్పులన్నా స్వర్ణకారులన్నా ఒకటే ఇందులో ప్రభుత్వాన్నిగాని స్వర్ణకారులనుగాని మోసగించడం జరుగలేదు ఇట్లు

కాకాదిర్తుల ఆంజనేయులు
పెద్దాపురం తాలూకా స్వర్ణ శిల్ప పారిశ్రామిక సంఘాధ్యక్షులు పెద్దాపురం

ఏలూరులో అనారోగ్యస్థితి

ఆర్యా,

పశ్చిమ గోదావరిజిల్లా ముఖ్య పట్టణం ఏలూరులో కొన్ని ప్రాంతాల ఆరోగ్య వాతావరణంవింతకలిగిస్తున్నది మురికిపేటలకాలువ తయారుచేస్తే మొదట వరదు పేట పేట వుంటుంది

దోమలు తదితర క్రిమి కీటకాదుల బాధ ఇంతంతని చెప్పటానికి వీలులేదు ముఖ్యంగా పాకీ పనివాండ్రు దొడ్లను శుభ్రము చేయరు చేసిన రోజున మలినములను ఇండ్ల ప్రక్క మురుగు కాలువలో కలుపుతారు

మురికిస్థలాలలోను కక్కసులందును క్రిములను నిర్మూలించేందుకు మందులు చల్లే ఏర్పాట్లు చేయుటలేదు త్రాగే మంచి నీటియందు కూడ మందులు చల్లి వాలని కోరుచున్నాము వర్షాకాలము వచ్చినప్పటికీ మంచినీటి యెద్దడి పోలేదు 12 వార్డులు 16 వార్డునుండి 28 వార్డులలో నీటిసప్లయి సరిగా వుండుటలేదు వేసవికాలములోనే అనుకుంటే యీ వర్షాకాలములో కూడా స్త్రీలు పంపులవద్ద పడుతున్న బాధలు మునిసిపాలిటీవారికి కనబడుటలేదు

ఇక రోడ్లస్థితి రోడ్లు మురికికాల్వలుకలిసిపోయివుంటవి సందులుకూడా విపరీతముగా వున్నవి వీటినన్నిటినీ దృష్టిలోపెట్టుకొని అవసరమైన చర్యలను గైకొంటారని ముఖ్యంగా మంచినీటి పారిశుద్ధ్యం విషయంలో పురపాలక సంఘం శ్రద్ధ వహించగలదని ఆశిస్తున్నాను. ఇట్లు

గుడుల చిననరసింహారావు
ఏలూరు.

పొదిలి ఆసుపత్రి పరిస్థితి

ఆర్యా,

నెల్లూరు జిల్లా పొదిలి తాలూకా దాదాపు ఒకలక్ష జనాభా కలిగియున్నది పూర్తిగా మెట్ట ప్రాంత మైనందున అతివృష్టికి అనావృష్టికి ఎప్పుడూ గురియగుచూ కరవుకు నిలయమైనది ప్రజలు రోగపీడితులై - నానా అవస్థలతో జీవించుచున్నారు. పొదిలి దాదాపు 12 వేల జనాభా కల్గియున్నది ఆరు ఏండ్ల క్రితం అప్పటి శాసన సభ్యులు శ్రీ పానికొమ్ము కాసిరెడ్డిగారు ప్రభుత్వముతో తీవ్రముగా కృషి జరిపినందున లోకల్‌ఫండు ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రిగా ప్రకటించి యున్నారు కాని అప్పటినుండి యిప్పటివరకు యీ ఆసుపత్రికి క్వాలిఫైడ్ యం బి బి యస్ డాక్టర్లను సక్రమముగా వేయరు పేదరికముతో బాధలుపడుతూ యున్న ప్రజలు వైద్యసౌకర్యములు మృగ్యమై 100 మైళ్ళ దూరమున వున్న నెల్లూరుజిల్లా ఆసుపత్రికి పోలేక ఒంగోలు, కనిగిరి మార్కాపురములలోవున్న ప్రయివేటు ఆసుపత్రులకు పోవుటకు డబ్బు లేక మృత్యువాతన పడుతున్నారు

ప్రస్తుత ఆసుపత్రిలో డాక్టరు వుంటే మందులు వుండవు, కట్టు దూది గాజు గుడ్డ కూడా వుండవు ఈ విషయము గురించి మంత్రులకూ అధికారులకు, ఎన్ని సార్లు ప్రజలు విన్నవించుకున్నా వారి దృష్టిలోనే లేకుండా పోయినది ప్రస్తుత యం యల్ ఎ శ్రీ కాటూరి నారాయణస్వామిగారు పట్టించుకొనడంలేదు.

ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల యిబ్బందులను గమనించి ఆసుపత్రి అభివృద్ధికి పూనుకోవాలని ఆశిస్తున్నాను ఇట్లు

పైగస్తి బాలాయిమాం
కార్యదర్శి
పట్టణ కమ్యూనిస్టుపార్టీ పొదిలి

వెజిటబుల్ ఆయిల్ డబ్బాల దుర్వినియోగం

ఆర్యా,

నెల్లిమర్ల బ్లాకుకు చెందిన కొండవెలగాడ గ్రామంలోయున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం నిమిత్తం అమెరికా 'కేర్'సంస్థవారిచే సమితి ద్వారా సప్లయిచేయబడుచున్న వెజిటబుల్ ఆయిలు డబ్బాలలో కొన్ని స్కూలు హెడ్మాష్టరువల్ల ఇతరులకు అమ్మబడుచున్న సంగతి కొండవెలగాడ గ్రామమున్సబుకు తెల్సింది

3-7-64 న స్కూలు హెడ్మాష్టరు బట్టు నారాయణ అనేవ్యక్తికి వెజిటబుల్ ఆయిల్ డబ్బా రు 4 50 లకు అమ్మివేయగా అదికనిపెట్టి గ్రామ మున్సబు ఆ డబ్బాను స్వాధీన పర్చుకొని వెంటనే యీ సంగతి నెల్లిమర్ల బి డి ఓకు రిపోర్టుచేసినారు అందుపైని ఆయన జూలై 10 వ పదరు గ్రామము వచ్చి విచారణచేసి స్టేట్‌మెంట్లు తీసుకొని డబ్బాను గ్రామ మున్సబువద్ద వుంచమని వెళ్లి పోయినారు కానిఎట్టి చర్యా తీసుకోలేదు

ఇట్లు
బట్టు అప్పన్నాయుడు

తెలుగు వాల్మీకి నన్నయ్య

రాజమండ్రి రోటరీక్లబ్‌లో శ్రీ రాఘవాచారి ప్రసంగం

రాజమండ్రి ఆగస్టు 17

రాజమండ్రి రోటరీక్లబ్బు అధ్యక్షులు శ్రీ వి ఎల్ ఎస్ వెంకట్రామయ్య అధ్యక్షతను ఆగస్టు 12 న మునిసిపల్ హాలులో జరిగిన సమావేశంలో నన్నయ - ఆయన కావ్యం అనే విషయంపై స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎంపస్ రాఘవాచారిగారు ప్రసంగిస్తూ తెలుగుభాషలో తొలికావ్యం వ్రాసిన నన్నయ్యను బహుధా ప్రశంసించారు

శ్రీ రాఘవాచారి యిలా అన్నారు

నన్నయ్యవిశ్వశ్రేయస్సుకోసంకావ్యరచన చేశారు. సంస్కృతంలో వాల్మీకి ఎంతటివాడో తెలుగులో నన్నయ్య అంతగొప్పవారు నన్నయ్యకుపూర్వం తెలుగు రచన లేదు నన్నయ ద్వారానే ఆంధ్ర భాష కావ్య యోగ్యత దాల్చింది భారతానువాదం ద్వారా ఆయన ఆంధ్రదశాన్ని విజ్ఞానవంతం చేశారు నన్నయ్య భారతం అనువాదమైనా అది స్వతంత్ర రచనగానే వుంది. సామాన్యుల కర్థమయేలా తెలుగు హృదయానికి దగ్గరగా వుండేటట్లు ఆయన తెలుగుకవనం చేశారు

ఇంగ్లండు రష్యాలలో మహా ప్రతిభగల కవుల పేరిట, ఉద్యానాలూ మ్యూజియంలూ స్థాపించి వారి పేరు ప్రజాహృదయాలలో శాశ్వతంగా ఉండేలా అక్కడి ప్రభుత్వాలు ప్రజలు, కృషిచేస్తున్నారు. ఎనిమిదివందలసంవత్సరాలక్రితంమనకు మహావిజ్ఞానభిక్ష పెట్టిన నన్నయ్య మరి ఇతరమహాకవులకు స్మృతిచిహ్నాలు లేకపోవడం విచారకరం రోటరీగాని ఇతర ప్రజాసంస్థలుగాని ఇలాటి స్మృతి చిహ్నాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరం (వి వి)

శ్రీ అబ్బాయి నాయుడు

చీపురుపల్లి ఆగస్టు 18

శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అబ్బాయి నాయుడుగారు ఇటీవల ఒకరాత్రి ఇంటివద్ద చదువుకుంటూ ఆపైన మంచంపై నిద్రపోయారు అనుమానంపైననేవున్న ఒకకట్లపాము కోకతో వారి కాళ్ళపై కొట్టింది అనుమానం రట్టి లైటువేసి చూడగా 2½ అడుగుల పొడవుతో కట్లపాము మంచంపై తిరుగుతున్నది అప్పుడాయన పాము కళ్ళలోకి లైటువేసి అది కదలలేకుండా వున్న స్థితిలో చంపారు ఒట్టుపట్లవారు అయినను పరామర్శించారు

శ్రీనివాస కళా సమితి

విజయవాడలోని పున్నమ్మతోటలో "శ్రీనివాస కళాసమితి" అనే సాంస్కృతిక సంస్థను ఈ నెల 14 వ తేదీన డాకర్ వి హెచ్ వెంకటేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేశారు దీనినిర్వాహకులు శ్రీ వి హెచ్ జనార్దనరావు.

ఈ సంస్థకు ఈ క్రిందివారు కార్యనిర్వాహకవర్గంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు డాక్టర్ వి హెచ్ వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షుడు దామోదరరావు కార్యదర్శి ఎస్ చంద్రశేఖరరావు సహాయ కార్యదర్శి మురళీధరరావు కోశాధికారి ఇ వి మధురెడ్డి సభ్యులు వి ఎం. ప్రసాద్ ఎస్ ప్రసాద్ కె రామకుమార్ కె. అప్పారావు. కె మోహన్ గణేశ్ ప్రభృతులు

మంగళగిరి

మంగళగిరికి మూడు మైళ్ళ దూరంలో వున్న ఇప్పటం గ్రామానికి నాలుగు ఫర్లాంగులు యివతలగా వున్న కల్లుపాకలో శేసాని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి 13 వ తేదీన ఉరి పోసుకొని చనిపోయి వున్నాడు ఆ శవానికి క్రింది భాగంలో నేలమీద ఉరిపోసుకొన్న వ్యక్తి వదిన తేనాని నాగేంద్రమ్మ దెబ్బలవల స్పృహలేని స్థితిలో పడివున్నది ఈయిద్దరు రేపల్లెతాలూకా రేటూరు గ్రామానికి చెందినవారని, చనిపోయిన వ్యక్తికి యిప్పటం గ్రామంలో అత్తవారున్నారని తెలుస్తున్నది స్పృహతప్పివున్న స్త్రీని గుంటూరు జనరల్ ఆస్పత్రికి పంపించారు

భువనగిరి

భువనగిరిలో చెత్త చెదారంకొరకే మోటారు లారీ సరిగా పనిచేయనందున క్రొత్తలారీని కొనుటకు మున్సిపాలిటీవారు తీర్మానించారు ఇది రిపేరులతో సహా 40 వేల రూపాయలకు పైన గిట్టింది. కాని ఈ లారీకూడ సరిగా ఒక మాసమైనా పనిచేయలేదు. ఇంజను మున్నగు పరికరములు సరిఅయిన స్థితిలో లేనందున తిరిగి రిపేరికి తీసుక వెళ్ళినారు కర్మాగారానికి పంపి దాదాపు రెండు మాసములైనను యీ తరహా మరమ్మతు పూర్తికాలేదు ప్రజల డబ్బు ఇలా నిరుపయోగమౌతున్నందుకు యిక్కడి అందరూ విమర్శిస్తున్నారు.

విలేకరులకు సూచనలు

"విశాలాంధ్ర కు వార్తలు పంపే విలేకరులూ కార్యకర్తలూ ఇతరులూ ఈ క్రింది సూచనలను గమనించ వలసి వుంది.

1 వార్తలను కాగితానికి ఒక ప్రక్కన మాత్రమే వ్రాయాలి
2 వ్రాత స్పష్టంగా వుండాలి గొలుసు కట్టుగా వుండరాదు
3 పెన్సిలుతో కాక సిరాతో వ్రాయాలి.
4 వార్తలు కాని మరే విషయం కాని సుబోధకంగా సుస్పష్టంగా వుండాలి
5 జిల్లా తాలూకాల పేర్లను తప్పకుండా ఉదహరించాలి
6 వార్తలను త్వర త్వరగా పంపాలి

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ ఆగస్టు 18

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగు డైరెక్టరు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి ది 7-8 64న కొనుగోలుచేయబడిన టోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు, లేక 220½ పౌనులు):

ధాన్యం

		75 కి.	100 కి.
నంబర్లు:	విజయవాడ	రు. 33 00	44 00
„	కాకినాడ	35 00	46 66
„	చిత్తూరు	42 00	56 00
అక్కుళ్లు:	విజయవాడ	30 00	40 00
„	తాడేపల్లిగూడెం	32 00	42 67
„	కాకినాడ	31 50	42 00
„	ఆముదాలవలస	32 25	43 33
సన్నకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	33 75	45 00
సన్నాలు:	ఆముదాలవలస	35 20	45 66
మొలకొలుకులు:	నెల్లూరు	—	—

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు. 69 00
„	కాకినాడ	69 00
అక్కుళ్లు:	విజయవాడ	64 00
„	తాడేపల్లిగూడెం	64 00
„	కాకినాడ	64 00
„	ఆముదాలవలస	64 00
సన్నకృష్ణ కాటుకలు:		
„	తాడేపల్లిగూడెం:	68 00
నంబర్లు:	చిత్తూరు	—
సన్నాలు:	ఆముదాలవలస	69 00
మొలకొలుకులు:	నెల్లూరు	—

వేరుశనగ

కాయలు	విజయవాడ	92 00
„	నంద్యాల	100 00
„	ఆదోని	—
„	విజయనగరం	—
పప్పు	విజయవాడ	125 00
„	నంద్యాల	137 75
„	ఆదోని	—
„	విజయనగరం	—
నూనె	విజయవాడ	257 00
„	నంద్యాల	263 70
„	ఆదోని	—
„	విజయనగరం	—

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 84 00
„	గుంటూరు	—
	ఆముదాలవలస	81 72
మినుములు:	విజయవాడ	70 00
„	గుంటూరు	—
„	ఆముదాలవలస	62 36
పెసలు:	విజయవాడ	85 00
„	గుంటూరు	—
„	ఆముదాలవలస	83 87
శనగలు:	విజయవాడ	76 00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	—
నంద్యాల:	పచ్చవి	55 00

బెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	87 50
„	మూడవరకం	77 50
చిత్తూరు	మొదటిరకం	78 87
„	మూడవరకం	59 33

జీడిపప్పు

వేటపాలెం:	అమెరికన్‌రకం	రు. 700 00
„	దేశవాళీ	658 00
„	బద్దలు	577 00
„	ముక్కలు	491 00

మిర్చి

నెం2 ఒకటవ రకం	గుంటూరు	170 00
నెం 2 రెండవ రకం	„	165 00
నెం2 దర్ల రకం	„	

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	805 00	815 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	170 00	225 00
రాజమండ్రి	155 00	205 00
పాలకొల్లు	155 00	205 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 137 50
„	కాన్పూరు	145 00
„	దుంపలు	118 00
కడపలో	కొమ్ములు	148 00
„	దుంపలు	—

జనపనార

విజయనగరం:	మొదటిరకం	66 93
	రెండవరకం	61 62
	మూడవరకం	56 28
ఆముదాలవలస	మొదటిరకం	60 00

ఉ. ప్ర. శాసనసభలో భాషాబిల్లుపై గలభా

28 మంది ప్రతిపక్ష సభ్యుల గెంటివేత

లక్నో ఆగస్టు 17

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో నేడు భాషా బిల్లుఆమోదం సందర్భంలో పెద్ద పెట్టున గలభా జరిగింది 28 మంది ప్రతిపక్ష సభ్యులను స్పీకరీ బహిష్కరించారు

శాసనసభ వ్యవహారాల్లో యింగ్లీషు భాషవాడుకను కొన్ని పరిమితుల్లో అనుమతించేటందుకు యీ బిల్లు ఉద్దేశించ బడింది 'హిందీభాష చిరస్థాయి అగుగాక' అంటూ నినాదాలుచేస్తూ కొందరు ప్రతిపక్ష సభ్యులు పెద్దగా నినాదాలు చేశారు

కమ్యూనిస్టు గ్రూపునాయకుడు డాక్టర్ జడ్ ఏ అహ్మద్ సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు రామ్‌సుందర్ పాండేతో సహా 28 మంది ప్రతిపక్ష సభ్యులను స్పీకర్ జబర్దస్తీగా సభనుండి పంపివేశారు ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ లఖ్‌పతిరామ్‌ను 15 రోజుల పాటూ మిగతా వారిని ఒక నెల పర్యంతమూ స్పీకర్ సస్పెండు చేశారు.

అగస్టు 7 వ తేదీన యీ బిల్లు శాసనసభలో ప్రవేశ పెట్టబడినప్పుడుగూడా పెద్ద గలాభా జరిగింది. స్పీకర్ సభను వాయిదా వేశారు

నేడు తిరిగి యీ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా వ్యతిరేకించారు

అసలీ బిల్లు ప్రవేశపెట్టవచ్చునో లేదో అడ్వకేట్ జనరల్ సలహా తీసుకోవాలని సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ ఉగ్రసేన్ డిమాండ్ చేశారు

స్పీకర్ ఆయన కోర్కెను తిరస్కరిస్తూ రూలింగ్ ఇవ్వడంతో సభలో పెద్ద పెట్టున ఉద్రిక్త వాతావరణం యేర్పడింది.

28 మంది సభ్యుల బహిష్కారం తదుపరి బిల్లు ఆమోదించబడింది

బొకారో మేనేజిమెంటు విషయమై కొన్నిపత్రికల అభూత కల్పనలు

ప్రభుత్వ ఖండన

న్యూఢిల్లీ ఆగస్టు 17

బొకారో ప్రాజెక్టు నిర్వహణాధికారం పూర్తిగా తమ చేతిలో వుండాలని రష్యాప్రభుత్వం సూచించిందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమయినవని భారత ప్రభుత్వం నేడొక ప్రకటనలో ఖండించింది

బొకారో పై అధికారం పూర్తిగా మన చేతులలోనే వుంటుంది అసలు ఆ అధికారం తమ చేతులలో వుండాలని సోవియట్ ప్రభుత్వం కోరలేదు అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.

బొకారో నిర్మాణంలో సాధ్యమయినంత ఎక్కువ మేరకు దేశీయ వనరులను వాడుకోవాలనికూడా అంగీకారం కుదిరింది "ఆధారాలు లేని అభూత కల్పనలను ప్రచారంచేసి గందరగోళాన్ని సృష్టించటం మంచిదికాదు" అని ఆ ప్రకటన పేర్కొన్నది

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణ విషయంలో ఇంకా పరిశీలన జరపడానికి సోవియట్ నిపుణుల బృందం ఒకటి ఢిల్లీ చేరుకొంటున్నది

ఈ బృందం భారతదేశంలో నాలుగు వారాల పాటు వుంటుంది

నాల్గవ ప్రణాళికలో గృహ నిర్మాణానికి 3 వేల కోట్లు ఖర్చు

న్యూఢిల్లీ ఆగస్టు 17

గృహనిర్మాణ పథకాలకు నాల్గవ ప్రణాళిక కాలంలో పబ్లిక్‌రంగం సుమారు వేయికోట్ల వరకు ఖర్చుపెట్టవలసి వుంటుందని ప్రణాళికా సంఘం ముందుకువచ్చిన ఒక ప్రతిపాదనలో పేర్కొనబడింది ప్రయివేటు రంగంలో మరో 2 వేల కోట్లు ఖర్చు పెట్టాలని సూచించింది

గృహ నిర్మాణశాఖ ద్వారా 700 కోట్లు రైల్వేలతోసహా ఇతర మంత్రిత్వశాఖల ద్వారా మరో 300 కోట్లు పబ్లిక్‌రంగంలో ఖర్చు అవుతుందని తాత్కాలికంగా వేసిన అంచనాలలో పేర్కొనబడింది

మూడవ ప్రణాళికా కాలంలో గృహ నిర్మాణ శాఖ 200 కోట్లు ఇతర శాఖలక్రింద 200 కోట్లు గృహ నిర్మాణ పథకాలకు ఖర్చు చేయబడింది

పబ్లిక్ ప్రైవేటురంగంలోకలిపి 3వేలకోట్లు ఖర్చు చేస్తేగాని నాల్గవ ప్రణాళికాంతానికి 70 లక్షల నూతన గృహాలు నిర్మించటం సాధ్యంకాదని భావించింది. మూడవ ప్రణాళికాంతానికి 15 లక్షల గృహాలు నిర్మాణం సాధ్యమని అంచనా వేస్తున్నారు.

నేటి ప్రణాళికా సంఘం సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కేంద్రమంత్రి మెహర్ చంద్ ఖన్నా కూడా పాల్గొన్నారు. గృహ నిర్మాణంలో పొదుపుపాటించవలసిన అవసరాన్నిగూర్చి ఆయన నొక్కి చెప్పారు. ఇంకా ఈ విషయమై సమగ్ర చర్చ జరగవలసి వుంది.

గోధుమ సరుకు విడుదల నిలిపివేత

మద్రాసుప్రభుత్వ ఉత్తర్వు

మద్రాసు. ఆగస్టు 17

రాష్ట్రమంతటా వున్న పిండి మిల్లులలోని గోధుమ సరుకునంతటినీ విడుదల కాకుండా మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసింది

భారతప్రభుత్వం యీ రాష్ట్రానికి గోధుమ సరఫరాను 50 శాతం తగ్గించివేసిన దృష్ట్యానే రాష్ట్రప్రభుత్వం యీ చర్య తీసుకున్నది

పిండిమరల్లో నిల్వ వున్న సరుకును ప్రభుత్వమే చిల్లర దుకాణాలద్వారా అమ్మిస్తుంది వివిధ జిల్లాల కలెక్టర్లు టోకు చిల్లర అమ్మకందార్లను నియమించాలనిగూడా ప్రభుత్వం ఆదేశించింది.

వై. బి. చావన్ మాస్కో పయనం

న్యూఢిల్లీ ఆగస్టు 17

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ సతీసమేతంగా ఆగస్టు 21వతేదీన మాస్కోకు బయలుదేరి వెళుతున్నారు.

ఆయనతో పాటు సర్వ సైన్యాధిపతి జనరల్ జె. యన్. చౌదరి అడ్మిరల్ యస్. యమ్. నందా డిప్యూటీ నౌకా దళాధిపతి వి కె డాంగ్ వుంటారు.

భారత రక్షణ పాటవం అభివృద్ధికి అవసరమయినవాటిని సోవియట్ రష్యానుండి కొనుగోలుచేసే విషయమై శ్రీ చావన్ తన 10-12 రోజుల పర్యటన కాలంలో పరిశీలించుతారు

మిగ్ విమానాల ప్రాజెక్టును నిర్మించే విషయమై ఆయన రష్యా అధికారులతో చర్చలు జరుపుతారు.

చావన్ రష్యా వెళ్ళడానికి ముందే 21 వ తేదీన రక్షణ శాఖ నిపుణులతో కూడిన ఒక ప్రతినిధివర్గం మాస్కోకు బయలుదేరి వెళుతుంది

6 గురు గీత కార్మికుల అరెస్టు

కేరళలో బోనస్ సమ్మె సందర్భంగా

అలెప్పీ ఆగస్టు 17

నిన్నటి నుండి కేరళ రాష్ట్రమంతటా ప్రారంభమైన గీత కార్మికుల సమ్మె సందర్భంగా పోలీసులు నేడిక్కడ 6 గురు సమ్మె దారులను అరెస్టు చేశారు

కార్మికులు నేడు రాష్ట్రమంతా 1½ లక్షల కొబ్బరిచెట్లెక్కి తాము గీసిన కల్లును పారబోశారు ఈ విధంగా చేయకపోతే ఆ చెట్లిక గీతకుపనికిరాకుండా పోతాయనే కారణంగా సమ్మె నిర్వాహకులు యిందుకు అనుమతించారు

1961 లో సమ్మె జరిగిన సందర్భంలోనూ యిదేవిధంగా జరిగింది.

నంబూద్రిపాద్ స్థానే అచ్యుతమీనన్ ఎన్నిక

కేరళ శాసనసభ కమ్యూనిస్టు పార్టీ నాయకుడుగా

త్రిచూర్ ఆగస్టు 17

కేరళ శాసనసభ కమ్యూనిస్టు పార్టీ నాయకుడుగా శ్రీ ఇ యమ్ యస్ నంబూద్రిపాద్ స్థానంలో శ్రీ సి అచ్యుతమీనన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ అచ్యుతమీనన్ కేరళ కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శిగా కూడా వున్నారు

శాసనసభా పార్టీ డిప్యూటీ నాయకుడుగా శ్రీ టి సి నారాయణన్ నంబియార్ ఎన్నికయ్యారు

శ్రీ పి రవీంద్రన్ శ్రీ ఆ పి గోపాలన్‌లు కార్యదర్శులుగా వుంటారు.

జాతీయ సమితిని బలపరుస్తున్న 18 మంది శాసన సభ్యులలో 17 గురు ఈ సమావేశానికి హాజరయ్యారు పోటీ పార్టీ వారెవరూ సమావేశానికి హాజరుకాలేదు

శాసనసభలో మొత్తం కమ్యూనిస్టుల బలం 29

నంబూద్రిపాద్‌ను జాతీయసమితి సస్పెండ్ చేసినందున నూతననాయకుని ఎన్నిక అవసరమయ్యింది

తనను తొలగించి నూతన నాయకుని ఎన్నుకుంటే తమ గ్రూపులోవున్న 10 మంది కలిసి వేరే బ్లాకుగా వ్యవహరిస్తామని నంబూద్రిపాద్ గత వారంలో అన్నారు.

కార్వార్‌లో విద్యార్థుల సమ్మె

కార్వార్ ఆగస్టు 17

స్థానిక కళాశాల విద్యార్థులు నేడు 700 మంది ఒక పెద ఊరేగింపు జరిపి రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ యస్ ఆర్ కంఠి దిష్టిబొమ్మను నగరంమధ్య వీధుల కూడలిలో తగులబెట్టారు.

పాలిటెక్నిక్, హైస్కూళ్ళ విద్యార్థులు కూడా పాఠశాలలకు హాజరుకాలేదు

కళాశాలల్లోఫీజులు తగ్గించాలనివారు ఆందోళన చేస్తున్నారు

విద్యార్థుల ఆందోళన సందర్భంగా నేడు దుకాణాలన్నీ కట్టివేశారు. పూర్తి హర్తాళ్ జరిగింది.

కలరా రోగులపట్ల భీమవరంలో అశ్రద్ధ

భీమవరం ఆగస్టు 16

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో కలరా తగిలిన రోగుల్ని సరిగా చూచుటలేదు నీరసంగా యిదిమాట్లాడలేని స్థితిలో ఉన్నాకూడ చీటీలుమాత్రము వ్రాసిఇచ్చి పొమ్మంటున్నారు కలరా తగిలిన రోగుల సంఖ్య ఇక్కడ చాలా హెచ్చుగా యున్నది మొన్న ఆదనంగా కలరావల్ల ముగ్గురు మరణించినట్లు తెలిసింది (వి వి)

'అక్సాయ్ చిన్‌ని భారత్ వదలుకోదు'

విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 17

అక్సాయ్ చిన్ ప్రాంతాన్నిగానీ మరో భారత భూభాగాన్నిగానీ యితరులకు కట్టబెట్టే సమస్యే లేద టూ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి చెప్పారు

భారత-చైనా సరిహద్దువివాదపరిష్కారానికి వీలుగా అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనాకు కౌలు కివ్వాలనే శ్రీ జయప్రకాశ్ సూచనపై వ్యాఖ్యానిస్తూ ఆయన యీ విషయం చెప్పారు

'ఇలాంటి ప్రతిపాదనల గురించి భారత ప్రభుత్వం వ్యాఖ్యానించవలసిందేమీ లేదు" అని ఆయన అన్నారు

అయితే యీ వివాద పరిష్కారానికి కొలంబో రాజ్యాలుగానీ చైనాగానీ చేసే యే ప్రతిపాదననైనా పరిశీలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగానే వుంటుందనీ మనం కొలంబో ప్రతిపాదనకే కట్టుబడివుంటామని ఆయన అన్నారు

ఇండియన్ ఆయిల్ కంపెనీ కార్యాలయంలో ఫైళ్ళు దగ్ధం

న్యూఢిల్లీ ఆగస్టు 17

పార్లమెంటు వీధిలోని ఇండియన్ ఆయిల్ కంపెనీ కార్యాలయంలో అగ్ని ప్రమాదంజరిగి అనేక ఫైళ్లు రికార్డులు తగలబడి పోయాయి.

ఢిల్లీ అగ్నిమాపక దళానికి చెందిన 15 దళాలు 3 గంటలసేపు హోరాహోరీగా పోరాడి మంటలను ఆర్పాయి

ఆయిల్ కంపెనీ కార్యాలయం ఉన్న భవనంలోనే ఇంకా అనేక ప్రముఖ సంస్థల కార్యాలయాలుగూడాఉన్నాయి వాటినన్నింటినీ మూసి కార్యాలయాలలో ఉన్నవారందరినీ పోలీసులు బయటికి పంపించి వేశారు ఆ భవనంచుట్టూ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

ప్రధాని శాస్త్రి తనకు వీలుగాఉన్నప్పుడు నేపాల్ రావలసిందిగా నేపాల్‌రాజు మహేంద్ర ఆహ్వానించారు.

గుంటూరు జిల్లా తృతీయ యువజన మహాసభలు

ఆగస్టు 19, 20 తేదీలలో

గుంటూరు ఆగస్టు 17

గుంటూరు జిల్లా తృతీయ యువజన మహాసభలు సత్తెనపల్లి లక్ష్మీ టాకీస్ లో ఈ నెల 19 వ తేదీ ఉదయం ప్రారంభ మవుతాయి ఇదేరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండీ ప్రతినిధుల సమావేశం ప్రారంభమవుతుంది

20 వ తేదీ సాయంత్రము ఊరేగింపు రాత్రికి బహిరంగసభ జరుగుతాయి

శాసనమండలి ప్రతిపక్ష నాయకులు శ్రీ మగ్దుంమొహాయుద్దీన్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విమలాదేవి శాసనసభ్యులు శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య ప్రదేశ్ యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీజి వి నారాయణరావు బహిరంగ సభలో ప్రసంగిస్తారు

సభానంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు ఉంటాయి

ప్రతినిధుల రుసుం ఒక రూపాయి భోజనం ఉచితంగా ఏర్పాటు చేయబడుతోంది.

నాగాప్రాంతంలో త్వరలో పోరాట విరమణ సంభవం

న్యూఢిల్లీ ఆగస్టు 17

నాగాప్రాంతంలో తిరుగుబాటు దారులకూ ప్రభుత్వానికీ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సెప్టెంబర్ 6 వ తేదీకంటే ముందుగానే కాల్పుల విరమణ జరుగవచ్చునని యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారు

నాగ విద్రోహుల నాయకులు పోరాట విరమణ జరిపేందుకు కనీసం పక్షం రోజులైనా వ్యవధి కావాలని కోరినందునే సెప్టెంబర్ 6 వ తేదీ నిర్ణయించడం జరిగింది.

ఆసియా-ఆఫ్రికా సభలో రష్యాకు ప్రాతినిధ్యం

భారత ప్రభుత్వ వైఖరిలో మార్పులేదని విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ అగస్టు 17

ఆసియా ఆఫ్రికా దేశాల సభలో సోవియట్ యూనియన్ పాల్గొనే విషయంపై భారత ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పులేదు

ఆసియా ఆఫ్రికా దేశాల ద్వితీయమహాసభలో తమ ప్రాతినిధ్యం గురించి పట్టుబట్టరాదని సోవియట్ యూనియన్ నిర్ణయించుకున్నా భారతప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవడానికి సిద్ధంగాలేనట్లు నేడిక్కడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ సమస్యపై సోవియట్‌ప్రభుత్వం తన వైఖరి వివరిస్తూ వ్రాసిన లేఖ భారత ప్రభుత్వానికి చేరింది.

సోవియట్ యూనియన్ యీ సభలో పాల్గొనటం ఆసియా ఆఫ్రికా దేశాలకు చాలా ప్రయోజనకరమనేదే ఈనాటికీ భారతప్రభుత్వ వైఖరి అని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారితో చెప్పారు

"సోవియట్ ప్రభుత్వం యీ లేఖ రాసినంతమాత్రాన వారు యీ మహాసభలో పాల్గొనేటందుకు తమకున్న హక్కును విసర్జించారని మన ప్రభుత్వం భావించటంలేదు పైగా వారూ యితర దేశాలూ యితవరకూ తీసుకుంటున్న వైఖరికి మరింతపుష్టి చేకూర్చే విధంగానే యీ లేఖాంశాలున్నవి అని ఆయన అన్నారు

ఈ మహాసభలో తమప్రాతినిధ్య సమస్య కారణంగా ఆసియా - ఆఫ్రికా సంఘీభావానికి విఘాతం కల్గరాదని మాత్రమే సోవియట్ యూనియన్ కోరుతూవుంది. చైనా వారు యీ సమస్యపైనే యీ సంఘీభావాన్నిభగ్నం చేయజూస్తున్నారు.

ఈ మహాసభలో సోవియట్ యూనియన్ పాల్గొనటం ప్రయోజనకరమనే దృఢమైన విశ్వాసంతోనే భారత ప్రతినిధివర్గం ఇటీవల జకార్తా సమావేశంలో ఈ సమస్యను లేవనెత్తింది అందుకు సోవియట్ ప్రభుత్వం ప్రోత్సహించిందనే సమస్యేలేదని ఆయన అన్నారు.

ప్రదేశ్ ఆర్.టి.సి. సూపర్‌వైజర్ల సంఘం ఎన్నికలు

విజయవాడ ఆగస్టు 17

ఆంధ్ర ప్రదేశ్ ఆర్ టి సి సూపర్‌వైజర్ల సంఘం 8 వ వార్షిక సమావేశం గాంధీనగరంలోని ఎస్ కె పి వి హైస్కూలులో జరిగింది శ్రీ ఖాజిమ్ హుసేన్ (సి టి ఎమ్) సమావేశంలో మాట్లాడుతూ సకాలంలో బస్‌లు నడిచేటట్లు చూడాలనీ ఆ విధంగా ప్రజల సానుభూతిని సంపాదించాలనీ అన్నారు. తరువాత దిగువ కార్య నిర్వాహకులను ఎన్నుకున్నారు

అధ్యక్షులు: శ్రీ పి. సోమేశ్వరరావు; ఉపాధ్యక్షులు, శ్రీ మహమ్మద్ అహమ్మద్ షరూఖీ ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎ. ఎస్ దేవరాజమ్ సహాయకార్యదర్శి: శ్రీ డి సుదర్శనరావు. పబ్లిసిటీ కార్యదర్శి: శ్రీ పి వి రాములు, కోశాధికారి: శ్రీ ఎస్ ఎస్ హుమ్నాబాద్కర్

కేంద్రకమిటీకిగాను ఒక మేనేజింగ్ కమిటీని ఆర్గురు సభ్యులతో ఎన్నుకున్నారు ఇది కాక ఒక ఉపాధ్యక్షుని ఒక కార్యదర్శిని డివిజన్కు ఒక మేనేజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

మధురైలో జీవిత భీమా ఉద్యోగుల ప్రదర్శన

మధురై ఆగస్టు 17

జీవితభీమా కార్పొరేషను మేనేజిమెంటు తలపెట్టిన పునర్వ్యవస్థీకరణ పథకానికి నిరసనగా మధురై డివిజన్‌లో 400 మంది భీమా కార్పొరేషన్ ఉద్యోగులు నేడు భీమా కార్పొరేషన్ కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు

దక్షిణ జోన్ ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపునందుకొని ఈ ప్రదర్శన జరిగింది

నాటో సేనలనుండి గ్రీస్ ఉపసంహరణ

ఏథెన్స్ ఆగస్టు 17

నాటో సైనిక బలగాలనుండి తమ పదాతి, నౌకలు విమానదళాలను ఉపసంహరించుకోవడానికి గ్రీస్ ప్రభుత్వం నిర్ణయించింది సైప్రస్ రక్షణ విషయంలో తనకున్న ప్రత్యేక బాధ్యతల దృష్ట్యానూ సైప్రస్‌పై టర్కీ దురాక్రమణ ప్రమాదం వున్నందునా ఈ నిర్ణయం గైకొన్నట్లు పారిస్‌లోని నాటో కూటమి కేంద్ర కార్యాలయానికి తెలియజేసింది

ద.ఆఫ్రికా కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదం

జాత్యహంకారవిధానాల కొత్త పథకం

జోహాన్స్‌బర్గ్ ఆగస్టు 17

ఇటీవల ప్రిటోరియాలో జరిగిన దక్షిణాఫ్రికా ప్రజాకాంగ్రెస్‌లో కమ్యూనిస్టు వ్యతిరేక సంస్థనొకదానిని ఏర్పాటు చేయ నిశ్చయించారు.

దక్షిణాఫ్రికా పాలకులు దేశంలోని మితవాద జాత్యహంకార వర్గాలన్నింటినీ సమీకరించి యీ బూటకపు కాంగ్రెస్ జరిపారు

కాంగ్రెస్ యేర్పాటు చేసిన కమ్యూనిజం నిరోధక సంస్థకు పూర్తి కాలాన్నిచ్చే ఒక డైరెక్టర్ వుంటాడు ఆయన క్రింద వివిధ రంగాలలో యీ ఘనకార్యాన్ని సాధించేటందుకు వివిధ ఉపసంఘాలుకూడా యేర్పాటు చేస్తారట!

దక్షిణాఫ్రికాలోని ఉదార వాద యింగ్లీషు పత్రికలను గట్టిగా అదుపులో పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ యీ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది

17 వ రాజ్యాంగ సవరణచట్టాన్ని సవాల్ చేస్తూ రిట్

న్యూఢిల్లీ ఆగస్టు 17

17 వ రాజ్యాంగ సవరణ చట్టం చెల్లనేరదని సవాలు చేస్తూ వచ్చిన రెండు రిట్ పిటిషన్లను సుప్రీంకోర్టు నేడు దాఖలుచేసుకున్నది.

శ్రీ ఆర్ కృష్ణస్వామి గౌండర్ శ్రీ యన్ రాజగోపాలన్‌లు ఈ పిటీషన్లను దాఖలుచేశారు

సుప్రీంకోర్టుతోసహా అన్ని కోర్టుల అధికారాలను 17 వ రాజ్యాంగ సవరణ చట్టం నాశనం చేస్తుందని తమ పిటిషన్‌లో వారు పేర్కొన్నారు. భూమి వ్యవసాయం అనే విషయాలపై రాష్ట్ర శాసనసభలు శాసనాలుచేసే హక్కునుకూడా ఈ చట్టం హరించి వేస్తుందని వాదించారు.

1964 జూన్ 5 న పార్లమెంటు ఆమోదించిన 17 వ రాజ్యాంగ సవరణ చట్టానికి జూన్ 20 న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

తెనాలిహైస్కూలు పంతుళ్ళ ఇక్కట్లు

మాసాల తరబడి జీతాలులేని దుస్థితి

తెనాలి ఆగస్టు 18

తెనాలి తాలూకా హైస్కూలు (నాజరుపేట) లోనూ మారిస్‌పేట బ్రాంచి స్కూలులోనూ దాదాపు వందమంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు తాలూకా హైస్కూలు ఉపాధ్యాయులకు 5 మాసాల నుండి బ్రాంచి స్కూలు ఉపాధ్యాయులకు 8 మాసాల నుండి జీతాలు అందడం లేదు

దీని విషయమై ఎన్నిరాయబారాలు వెళ్ళినా ఫలితం లేకపోయింది ఇన్ని మాసాలుగా జీతాలు అందకపోవడంవల్ల ఉపాధ్యాయులు నానా అగచాట్లు పడుతున్నారు.

స్కూలు ఆటస్థలం ఆర్ టి సి కి అమ్మినతాలూకు డబ్బు లక్ష ఇరవై వేల రూపాయలు స్కూలు కమిటీకి అందకపోవడం వల్ల జీతాలు ఇవ్వలేని స్థితిలోవున్నామని మేనేజిమెంటువారు చెబుతున్నారు

కారణం ఏమైనా ఉపాధ్యాయుల పరిస్థితి శోచనీయంగా వుంది.

బిరేన్ మిత్రా బూకరింపు

తన ఆస్తిపాస్తులన్నీ రూపాయికి అమ్ముతాడట

కటక్ ఆగస్టు 18

భారతదేశంలోని ఏ వ్యక్తికైనా కేవలం ఒక్కరూపాయి ధరకే తనకుగల ఆస్తిపాస్తులన్నిటినీ అమ్మడానికిగానీ లేదా ట్రాన్స్‌ఫర్ చేయడానికిగానీ తాను సిద్ధంగా ఉన్నానని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా నేడిక్కడ ప్రకటించారు

శ్రీ మిత్రా నేడొక పత్రికా ప్రకటనచేస్తూ ఇలా తెలియజేశారు

అవినీతి పద్ధతులద్వారా నేనూ నా భార్యా కోట్లరూపాయల కిమ్మత్తుచేసే ఆస్తి పాస్తులు సంపాదించామని దేశంలోని పత్రికలుచేస్తున్న ప్రచారం వింతగా వుంది. ఈ పత్రికలు ప్రస్తుతం నేను తెలియజేసే సంసిద్ధతనుకూడా అదే రీతిలో ప్రచారం చేస్తే నేను కృతజ్ఞుడిగా ఉంటాను

మాకున్న ఆస్తి పాస్తుల నన్నిటినీ ఏభారతీయునికైనాసరే కేవలంఒక్కరూపాయికి విక్రయించడానికిగానీ లేదా ట్రాన్స్‌ఫర్ చేయడానికిగానీ నేనూ నా భార్యా సంసిద్ధంగావున్నామని ఇందుమూలంగా తెలియజేస్తూవున్నాం మాకోర్కెను అంగీకరించి ఎవరైనా మమ్మల్ని ఈ లక్షలు కోట్లనుండి విముక్తులను చేస్తే వారికి మేం కృతజ్ఞులంగా వుంటాం

బ్యాంకు ఉద్యోగుల మౌన సత్యాగ్రహం

స్టేట్ బ్యాంక్ ప్రమోషన్ విధానానికి బొంబాయిలో 7 వేలమంది నిరసన

బొంబాయి ఆగస్టు 17

బొంబాయి స్టేట్ బ్యాంకు నిర్వాహకులు అవలంబిస్తున్న అక్రమ ప్రమోషన్‌ల విధానానికి నిరసనగా రాష్ట్రమంతటా ఈ బ్యాంకు క్రింద పని చేస్తున్న 7 వేల మంది ఉద్యోగులు నేటినుండి మౌన సత్యాగ్రహంప్రారంభించారు

వీరు తమ పనిసమయంలో పై అధికారులెవ్వరితోనూ మాట్లాడరు. వారి వద్దకు పోరు వారేమైనా పలకరించినా మౌనముద్ర వహిస్తారు

మధ్యాహ్నం విరామ సమయంలో అంతా ఒకేసారి భోజనానికి వెళ్ళి అంతా ఒకేసారి కార్యాలయాల్లోకి ప్రవేశిస్తారు తమ ఉద్యోగ నిబంధనల మేరకు మాత్రమే పని చేస్తారు ఓవర్ టైమ్ పని నిరాకరిస్తారు

కృష్ణా-గోదావరి జలాల సమస్యపై ముఖ్యమంత్రుల చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

కృష్ణా, గోదావరి నదీ జలాల విషయమై చర్చలు జరిపేందుకు బుధవారంనాటికి ఢిల్లీ రమ్మని కేంద్రఇరిగేషన్‌మంత్రి డాక్టర్ కె ఎల్ రావు ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు పంపారు

ముఖ్యమంత్రులతో పాటు మూడు రాష్ట్రాల చీఫ్ యింజనీర్లు కూడా ఈ సమావేశానికి హాజరవుతారు

ఇటలీ అధ్యక్షునికి ప్రమాద పరిస్థితి

రోమ్ ఆగస్టు 17

ఇటలీ అధ్యక్షుడు అంటోనీ సెగ్ని పరిస్థితి ప్రమాదకరంగానే ఉందని అధికార ప్రకటన ఒకటి నేడు వెలువడింది సెగ్నీకి 73 సంవత్సరాలు ఉంటాయి 10 రోజులక్రిందట ఈయన మెదడుకు పక్షవాతం వచ్చింది. అధ్యక్షుని పరిస్థితి ప్రమాదంగానేవుందని ఆయన స్థితి ఏమీ మెరుగు పడలేదని డాక్టర్ల ప్రకటనలో పేర్కొన్నారు.

ఇరాన్, దక్షిణ కొరియా వైమానిక దళాలకు అమెరికాలో సైనికశిక్షణ

వాషింగ్టన్ ఆగస్టు 17

ఇరాన్ వైమానిక దళంలోని చోదకులు యఫ్ 5 వ రకం ఫైటర్ విమానాలను నడపడంలో ఆరిజోనా (అమెరికా) లోని విలియమ్స్ వైమానిక స్థావరంలో శిక్షణ పొందుతున్నారని అమెరికా రక్షణశాఖ నేడు ప్రకటించింది. దక్షిణ కొరియా వైమానికులు కూడా ఇలాంటి శిక్షణ పొందటానికి వచ్చే మాసం యిక్కడికి వస్తారని తెలియ జేసింది

వచ్చే మాసాల్లో కొమింటాంగ్ ముఠాకూ దక్షిణ కొరియా నార్వే ఇరాక్ గ్రీసు దేశాలతో సహా అమెరికా సైనిక సహాయం పొందుతున్న దేశాలకు యఫ్ 5 రకం 250 యుద్ధ విమానాలను అమెరికా అందజేస్తున్నది

ఆహార సమస్యపై అస్సాంలో ఉద్యమం

గౌహతి, ఆగస్టు 17

ఆగస్టు 24 నుండి అధిక ధరలకు ఆహార కొరతకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించడానికి అస్సాం రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది

24 వ తేదీనుండి నెలాఖరువరకు రాష్ట్ర వ్యాపితంగా పట్టణాలలోను గ్రామసీమల్లోను బహిరంగసభలు ఊరేగింపులు జరపాలని నిర్ణయించింది.

ఆగస్టు 28 నుండి రాష్ట్ర సచివాలయం ముందు జిల్లా తాలూకా అధికార్ల కార్యాలయాలముందు సామూహిక సత్యాగ్రహం జరపడానికి కార్యక్రమం తీసుకొన్నది.

సైప్రస్‌లోని ఐరాస మధ్యవర్తి టోమియోజ విషమ పరిస్థితి

జెనీవా, ఆగస్టు 17

సైప్రస్‌పై ఐరాస మధ్యవర్తి సకారి టోమియోజపరిస్థితి క్రిందటిరాత్రినుండిప్రమాదకరంగా పరిణమించిందని అధికార ప్రకటన వెలువరించింది మెదడులో రక్తనాళాలు గడ్డకట్టుకొని పోయినందువల్ల ఈ ప్రమాదపరిస్థితి ఏర్పడింది గ్రీస్ టర్కీ సైప్రస్‌లలో పర్యటించడానికి టోమియోజ బయలుదేరే కొన్ని గంటలు ముందుగా నిన్న ఉదయం ఆసుపత్రిలో ఆయనచేర్చబడ్డాడు ఈయన వయసు 62 సంవత్సరాలు నిన్న ఆయనపరిస్థితిప్రమాదంగా ఎంచబడలేదు.

కాని నేటి ఉదయం ఆయన స్థితి ప్రమాదకరంగావుందని ఐరాస అధికార ప్రకటన చేసింది సైప్రస్‌పై ఐరాస నూతన మధ్యవర్తిని నియమించవలసివుంటుందని ఊహాగానాలు చేయబడుతున్నాయి

టోమియోజ పరిస్థితి మరీ ప్రమాదకరంగా పరిణమించిన తరువాత నేటి ఉదయం ఆయనకు ఆపరేషన్ చేశారు. మెదడులో రక్తనాళాలు గడకట్టుక పోయినందువలన ఊపిరి సల్పటం లేదని తెలుస్తున్నది. అందువల్ల మామూలుగా ఊపిరి పీల్చుకొనేందుకు ఆక్సిజన్ ఇవ్వటానికి వీలుగా గొంతువద్ద మైనర్ ఆపరేషన్ చేశారని తెలుస్తుంది.

టోమియోజ పరిస్థితి మరీ ప్రమాదకరంగా ఉందని, 2 3 రోజులలో ఈయన ఇంకా విషమస్థితిని ఎదుర్కొనవలసివుంటుందని తెలుస్తుంది. మెదడుకు ఆపరేషన్ చేసే ముందుగా శ్వాస క్రియ మామూలుగా జరిగేటట్లు చూడటానికి డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు

ఐరాస నూతనమధ్యవర్తి నియామకంపై ఊహలు

సైప్రస్‌పై ఐరాస తాత్కాలిక మధ్యవర్తిని నియమించే ముందుగా టోమియోజ పరిస్థితి ఏవిధంగా పరిణమిస్తుందోనని ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ వేచిఉన్నారని ప్రతినిధి నేడిక్కడ వెల్లడించారు. యూథాంట్ త్వరపడి ఎట్టి నిర్ణయం చేయదలచలేదని, టోమియోజ స్థానంలో మరో వ్యక్తిని నియమించాలనే వార్తలు పూర్తిగా ఊహాగానాలు మాత్రమేనని ఆ ప్రతినిధి చెప్పారు. టోమియోజ స్థానంలో ఈక్వెడార్ మాజీ అధ్యక్షులు డాక్టర్‌గాలోప్లాజాలాసోన్సోగాని అమెరికాకు చెందిన డీన్ అచెసన్‌గాని నియమించబడవచ్చునని తెలుస్తుంది.

అమెరికా సూచనపై టుమాజోకు అచెసన్ సహాయకారిగా ఉన్నారు. యూథాంట్‌కు వ్యక్తిగతప్రతినిధిగాడాక్టర్‌ప్లాజాసైప్రస్‌లోఉన్నారు.

యుద్ధం అవసరం లేకుండానే "శాంతి స్వాతంత్ర్యాల" విజయం సాధించాలనేదే అమెరికా కోరిక అని డీన్‌రస్క్ అన్నారు.

'డిటి-14బి ట్రాక్టరు కొన్నప్పటి నుంచి తక్కువ ఖర్చు, తక్కువ కాలము, తక్కువ శ్రమతో ఎక్కువ పంటలు పొందాను. కొద్దికాలములోనే - పొలములో అది నా సహచరుడయిపోయింది'
శ్రీ అమూల్యధన్ మిద్య 24 పరగణాలు, పశ్చిమ బెంగాల్.
'నా వ్యవసాయ జీవితానుభవంలో వ్యవసాయ పరికరములలో డిటి - 14బి చాల మంచిది, ఉపయోగకరమైనదని తెలుసుకొన్నాను.'
శ్రీ ఆర్ రామకృష్ణారెడ్డి ఆంధ్రప్రదేశ్
"డిటి-28 ట్రాక్టరు మంచిది, పొదుపైనది, నిర్వహణకు తేలికైనది, రైతుమిత్రుడు-రోడ్ ప్రయాణంనకు మంచిది
కె కె యస్ వరదరాజస్వామి అయ్యంగార్, ఆంధ్రప్రదేశ్.
"గత రెండేళ్ళలో డిటి - 28 నాకు దివ్యమైన సేవచేసింది నిర్వహించుటలో చాల పొదుపైనది"
మేనేజర్, వెహాలి టిఎస్టేట్ దర్రంగ్
'బైలారస్ అతి తక్కువ వ్యయముతో పని చేయును. మరియు పొందికతో అమర్చబడిన దీనియొక్క వివిధ పనిముట్లు క్రమబద్ధముగాపనిచేయుటవలన ఉపయోగించుట అతితేలిక"
పార్ట్నర్స్ బాగ్‌డోగ్రా టీ ఎస్టేట్స్ డార్జిలింగ్
నేను ఈ అతిస్వల్పమైన కాలములో బైలారస్ కొరకై పెట్టిన పెట్టుబడి కంటెకూడా ఎక్కువ లాభాన్ని పొందగలిగాను"
శ్రీ పొరుచిను వెంచయ్య ఆంధ్రప్రదేశ్

సోవియట్ రష్యా తయారు
తగిన పరికరములతో కూడిన
డీసెల్ ట్రాక్టర్లు
'యమ్ టి జడ్ - 50 48/50 హెచ్ పి
డిటి - 28 28 హెచ్ పి డిటి - 14బి 14 హెచ్ పి.
ఇతర వివరముల కొరకు వ్రాయండి:
తూర్పు ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు:
భారత్ ఇండస్ట్రీస్ & కమర్షియల్ కార్పొరేషన్
టవర్ హౌస్ చౌరంఘి స్క్వేర్. కలకత్తా - 1.
ఫోన్: 23 6571 (8 లైన్లు) గ్రామ్స్: BHARATSEED
వర్క్స్: 8, బి టి రోడ్ బెల్‌ఘారియా ఫోన్: 56-3092
బ్రాంచి ఫ్రేజర్ రోడ్, పాట్నా - 1(బీహార్) ఫోన్: 26072
ఆంధ్రప్రదేశ్‌లో డీలర్లు:
నవభారత్ అగ్రికల్చరల్ & కమర్షియల్ కార్పొరేషన్
ప్రకాశం రోడ్ - విజయవాడ - 2.

Account Test Andhrapradesh
Executive Officers Parts I II
P W D Zillaparishad & Head masters Postal Tution Offered
Apply for free prospectus
ACCOUNT TEST INSTITUTE,
P B No 760 MADRAS 8

టెండరు నోటీసు

తెనాలి తాలూకా అమృతలూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని రోడ్లు పనులు చేయుటకు ది 27-8-64 వ తేదీ సాయంత్రము 3 గంటలకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి నూటికి అయిదు రూపాయలు ధరావతు చెల్లించి టెండర్లు పెట్టుకొనవలయును మిగతా వివరములు పంచాయతీ ఆఫీసులో తెలిసికొనవచ్చును

(సం) సిహెచ్ వెంకటేశ్వర రావు
కార్యనిర్వహణాధికారి
అమృతలూరు పంచాయతీ 17-8-64

పాకిస్తాన్‌లో వరదనష్టాలు

ఢక్కా అగస్టు 17

గడచిన కొదిరోజులలో తూర్పుపాకిస్తాన్‌లో వచ్చిన వరదలకు మేఘనాద నది పొంగి చాంద్పూర్ సబ్‌డివిజన్‌లో ఒడ్డు వెంబడినేవున్న వేయి ఇళ్ళను కోసివేసింది

రక్షణకేంద్రాలలో నివసిస్తున్న కాందిశీక ప్రజ మరల తమస్వస్థానాలకు తిరిగిపోవాలంటే ఇంకాకొద్దిరోజులాడవలసియుందని చెప్పబడుతూంది

జమ్మూలో

పూంచ్ జిల్లాలోనదులూ కాలవలూ పొంగడంవలన 12మందిమరణించారని అధికారవార్త

జమ్మూకు నూరు మైళ్ళలోవున్న రాజౌరీలో కుంభవృష్టి పడి రావినది హఠాత్తుగా పొంగడంతో ఎనిమిదిమంది కొట్టుకుపోయారు నౌషేరా వద్ద నదిలో ముగ్గురు మునిగిపోయారు పూంచ్ సమీపంలోని షావేలీలో కాలవ పొంగి ఒకరు కొట్టుకుపోయారు

అధికార వార్తలలో చెప్పిన దానికన్న ఎక్కువ జనన ష్టమే కలిగిందని చెప్పబడుతూంది అనేకచోట్లపశువులుకొట్టుకుపోయాయి



అణుయుద్ధ నివారణకు సోవియట్ కృషి

మార్షల్ మాలినోవ్‌స్కీ ప్రసంగం

మాస్కో అగస్టు 17

అణు యుద్ధాన్ని నిరోధించేందుకు సోవియట్ ప్రభుత్వం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తదేకంగా కృషి చేస్తున్నాయని సోవియట్ వైమానికశాఖ వార్షికోత్సవ సందర్భంలో వైమానికులకు అభినందనలు తెలుపుతూ సోవియట్ రక్షణశాఖ మంత్రి మార్షల్ మాలినోవస్కీ నేడిక్కడ అన్నారు

అయితే సామ్రాజ్యవాద కూటమి నుండి యుద్ధం తలెత్తే ప్రమాదంవుంది కనుక సోవియట్ రక్షణ పాటవాన్ని పటుతరంచేసేందుకు సోవియట్ ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీ గట్టి జాగ్రత్త లుకూడా తీసుకుంటుందని ఆయన అన్నారు ఇతర సోషలిస్టు దేశాల సైన్యంతో కలసి సోషలిస్టుదేశాల భద్రతకు గ్యారంటీ కలుగచేసే శక్తి సోవియట్ సాయుధ సైనికులకు ఉందని మాలినోవస్కీ వక్కాణించారు

సోవియట్ వైమానిక శాఖలో ప్రధాన మార్షల్ అయిన వెర్షినిన్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"సోవియట్ యూనియన్ యుద్ధాన్నికోరదు యుద్ధాన్ని నిరోధించేందుకు సోవియట్ చేయగలిగినంతా చేస్తుంది అయితే సామ్రాజ్యవాదులు యుద్ధాన్నే ప్రారంభిస్తే తమ దేశభక్తియుత అంతర్జాతీయ కర్తవ్యాలను సోవియట్ ప్రజలు నెరవేర్చి తీరుతారు

ఏటువంటి దురాక్రమణకైనా బుద్ధి చెప్పగల సత్తా సోవియట్ పదాతి, నావికా వైమానిక దళాలకు ఉంది.

కడప కలెక్టరుకు ప్రొద్దుటూరు ఆహార కమిటీ మెమోరాండం

నాలుగువేల సంతకాలతో సమర్పణ

ప్రొద్దుటూరు అగస్టు 18

శ్రీ వై ఈశ్వరరెడ్డి ఎం పి. స్థానిక ఆహార కమిటీ సభ్యులు శ్రీయుతులు బి సుబ్బారెడ్డి వళ్ళ సుబ్బారాయుడు చౌదం బాలయ్యగారలు ఇక్కడ మకాం చేసిన కడప జిల్లా కలక్టరును ఈనెల 12 వ తేదీన కలుసుకొని ఆహార సంక్షోభం గురించి 4 వేలమంది పౌరుల సంతకాలతో మెమొరాండం సమర్పించారు

వారి రాయబారాన్ని కలక్టరు సావధానంగా విన్నారు జిల్లాలోవున్న 60 చౌక డిపోలకూ తిమ్మనదర్లలోని కేంద్ర గోదామునుంచి బియ్యం ఇంకా పంపలేదనీ దానికోసం రీజనల్ కమిషనరుకు వ్రాశామనీ చెప్పారు

తగినంతబియ్యం దొరుకుతుందనే హామీ లేకుండా చౌకడిపోలసంఖ్య నూరుకు పెంచడం సరికాదన్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు హెచ్చుగా వున్నాయన్న విషయానికి సమాధానమిస్తూ ఆ ధరలు కడపజిల్లాకు వర్తించవనీ బహుశా ఇక్కడ చౌకడిపోలలో ఏ ధరకు అమ్మాలో తర్వాత నిర్ణయం చేస్తారనీ అప్పుడు బహుశా తక్కువధరే పెట్టవచ్చునేమో చెప్పలేననీ ఆయన అన్నారు

పౌరుల సంతకాలతో కూడిన మెమొరాండాన్ని ముఖ్యమంత్రికి పంపుతామని చెప్పేరు.

ఆహారపరిస్థితిపై చర్చ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో

న్యూఢిల్లీ అగస్టు 17

రేపు ఇక్కడ సమావేశం కానున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ దేశంలోని ఇతర సమస్యలతోపాటు ఆహార పరిస్థితిపై కూడా చర్చలు జరుపుతుంది

నెహ్రూ స్మారక సమితి జాతీయ రక్షణ సమితిసమావేశాలలో పాల్గొనేందుకు ఇక్కడకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రులను వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరు కావలసినదిగా ఆహ్వానించారు

ఈ సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది ఈ సమావేశం ప్రధానంగా ఆవడి కార తీర్మానాలు చర్చించేందుకై ఏర్పాటుచేయబడింది తర్వాత ఈ తీర్మానాలపై నెలాఖరున ఎ ఐ సి సి సమాలోచనలు జరుపుతుంది ఇటీవల భోపాల్ సమావేశంలో నిర్ణయించిన కాంగ్రెస్ నూతన విధానావళిపై కూడా సమావేశంలో చర్చలు జరుగుతాయి రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా సమావేశానికి హాజరు కావటంవల్ల ఆహార పరిస్థితిపై కూడా చర్చలు జరుపుతారు

ఏతెండాలో ఆహార పరిస్థితి అశంగా చేర్చబడక పోయినప్పటికీ సమావేశం ఇలాంటి ముఖ్య సమస్యను నిర్లక్ష్యం చేయజాలదని కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రికా విలేకరులతో అన్నారు ఈ సమావేశంలో అవినీతి సమస్యను సదాచారసమితి ఏర్పాటును గురించి కూడా చర్చించబడవచ్చునని తెలుస్తోంది

ప్రధానితో వాసవదా భేటీ

కార్మికరంగ సమస్యలపై సమాలోచన

న్యూఢిల్లీ అగస్టు 17

ఐ యన్ టి యు సి కేంద్ర ప్రధాన కార్యదర్శి రైల్వే పనివారి జాతీయ సమాఖ్య అధ్యక్షుడూ అయిన శ్రీ యస్ ఆర్ వాసవదా నేడు ప్రధాని లాల్‌బహదూర్‌తో సంభాషించారు దేశంలోని కార్మికరంగ స్థితిగతులను శ్రీ వాసవదా ఈ సమావేశంలో ప్రధానికి వివరించినట్లు తెలుస్తున్నది.

ఐ ఎన్ టి యు సి ని అనుసరించే కార్మికులెవరూ జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమైన సమ్మెలలో పాల్గొనదలచడం లేదు ఇతరులకు సమ్మె చేయడానికి హక్కున్నట్లే సమ్మెలో పాల్గొనదలచని వారికి స్వేచ్ఛగా పనుల్లోకి వెళ్ళేటందుకు హక్కువుండాలి ప్రభుత్వం వారికి తగు రక్షణ కల్పించాలి అని అయన ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు ఐ ఎన్ టి యు సి కార్యాలయంనుండి ఒక ప్రకటన వెలువడింది

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం సమస్యను పరిశీలించేటందుకు ఏకసభ్య కమిషన్ ఏర్పాటును అయన సమర్థించారు

అయితే ఆ కమిషన్ మధ్యవర్తి తీర్పరిగా వ్యవహరిస్తే ఉద్యోగులకు న్యాయం కలుతుందని తమ భావన అని అయన చెప్పారట.

బోనస్‌కమిషన్ ఏకగ్రీవంగాచేసిన సిఫార్సులను మార్పు చేయరాదని అయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు పారిశ్రామిక రంగంలో శాంతి కొనసాగాలంటే ఆ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం యథాతథంగా అమోదించాలని అయన ప్రభుత్వాన్ని కోరారు

ఉ. కొరియా ప్రధాని కిమ్‌ఇల్‌సుంగ్‌కు అస్వస్థత

సియోల్ అగస్టు 17

ఉత్తర కొరియా ప్రధాని కిమ్‌ఇల్‌సుంగ్‌కు అస్వస్థతగా ఉన్నందున ఇండొనీషియా పర్యటనను రద్దుచేసుకున్నారని అధికార ప్రకటన వెలువడింది

విమాన కర్మాగారం అధికారి మృతి

మద్రాసు అగస్టు 17

భారత్ ఎర్త్ మువర్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరూ హిందూస్తాన్ విమాన పరికరాల కర్మాగారం (రైలు కోచ్ డివిజన్) డిప్యూటీ జనరల్ మేనేజరూ అయిన కె పి వి మీనన్ నేడు ఇక్కడ సదరన్ రైల్వే ఆస్పత్రిలో మరణించారు

కొన్ని వారాలుగా ఆయనకు జబ్బుగావుంది.

ఢిల్లీ నుండి 'చాకో' గ్రూపు పునరాగమనం

శ్రీ కప్పన్ వివరణ

ఎర్నాకుళం అగస్టు 18

ఢిల్లీలోని కేంద్ర కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ అధ్యక్షుని ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకొన్న తరువాత చాకో గ్రూపుకు చెందిన నలుగురితోకూడిన ప్రతినిధివర్గం నేడిక్కడకు తిరిగివచ్చింది ఈ ప్రతినిధివర్గానికి శ్రీ చెరియన్ కప్పన్ యం పి నాయకత్వం వహించిన సంగతి పాఠకులకు విదితమే

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్ శంకర్ అవినీతి బంధుప్రీతి ప్రదర్శించిన కొన్ని ఘటనలను పేర్కొన్న విజ్ఞప్తి పత్రాన్ని ప్రధానికి ప్రతినిధివర్గంసమర్పించిందని శ్రీ కప్పన్‌పత్రికా విలేఖరులతో చెప్పారు ఈ సందర్భంలో ఎట్టి విజ్ఞప్తి పత్రాన్ని కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పించబడలేదని ఆయన చెప్పారు వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే ఆవకాశా లున్నాయని ఐతే శ్రీ శంకర్ పదవిలో ఉండటం కొనసాగితే ఆ విజయావకాశాలు అంత స్ఫుటంగా కన్పడక పోవచ్చునని ప్రతినిధివర్గం ప్రధానికి తెలియజేసినట్లు శ్రీ కప్పన్ వెల్లడించారు

ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుపుతామని అవి వాస్తవమైనవని రుజువైనచో తగిన చర్యలు కైకొనగలమని కేంద్ర కాంగ్రెసు నాయకులు ప్రతినిధివర్గ సభ్యులకు హామీ యిచ్చారని ఆయన అన్నారు

కేంద్ర హోంమంత్రిని ఆర్థికశాఖమంత్రిని ఇందిరాగాంధిని ప్రతినిధివర్గం కలుసుకున్నదని శ్రీ కప్పన్ తెల్పారు.

పశ్చిమ బెంగాల్‌కు కాందిశీకులు

ఒక్క రోజునే 3000 మందిరాక

న్యూఢిల్లీ అగస్టు 17

పశ్చిమ బెంగాల్‌కు తూర్పు పాకిస్తాన్‌నుండి నిన్న 3000 మంది కాందిశీకులు వచ్చారని కలకత్తా నుండి టెలిఫోను ద్వారా తనకు వర్తమానం నేటి సాయంత్రం అందిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు

జూన్ మాసాంతం నుండి సగటున ప్రతిరోజూ 400 మంది కాందిశీకులు వలస వస్తున్నారని ఆయన అన్నారు

ఈ సంవత్సరం జనవరినుండి ఇప్పటి వరకు 5 లక్షల కాందిశీకులు వచ్చారు అందులో 2 లక్షలమంది ఇతర రాష్ట్రాలలో నివాస మేర్పరచుకున్నారని ఆయన చెప్పారు మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ప్రభుత్వాలు కాందిశీకులకు పునరావాసం కల్పించటంపట్ల శ్రీ పి సి సేన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

35 ప్రాజెక్టులకు విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ అగస్టు 18

గడచిన మాసంలో విదేశాలతో సంబంధాలు కల్గిన 35 ప్రాజెక్టులకు ప్రభుత్వానుమతి ఇవ్వబడినటు తెలుస్తూంది

24 ప్రాజెక్టులకు విదేశ ప్రయివేటు పెట్టుబడులు వస్తున్నాయి

ఈ 22 ప్రాజెక్టులలో 10క్రొత్తప్రాజెక్టులు 12 ఇదివరకే నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు మిగతా 13 ప్రాజెక్టులతో సాంకేతిక సంబంధాలు కలిగి ఉంటాయి

ఈ 22 ప్రాజెక్టులకు మొత్తం 11 కోట్ల 71 లక్షల రూపాయల పెట్టుబడి కావలసివుంటుంది ఇందులో విదేశాల నుండి 8 కోట్ల 53 లక్షల రూపాయలు పెట్టుబడి వస్తుంది అంటే దాదావు మొత్తం పెట్టుబడిలో విదేశాల పెట్టుబడి 80 శాత వరకు ఉంటుందన్నమాట.

10 క్రొత్త ప్రాజెక్టులకు 8 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరంఉంటుంది అందులో విదేశాలు 1 కోటి 73 లక్షల పెట్టుబడి పెడుతున్నాయి





సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షుడు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4.